సమావేశము - VIII
వాల్యూము - I
నెం. 4

వెల : రూ. 119.00
04 అక్టోబర్, 2021
సోమవారం,
(శక సం. 1943,
భాద్రపద బ. - 13)

తెలంగాణ శాసన సభ కార్యకలాపాలు

అధికార నివేదిక

విషయ సూచిక

			పేజీ. నెం.
1.	ప్రకటన	...	1
2.	సభా సమక్షంలో ఉంచే పత్రం	...	1
3.	ప్రశ్నోత్తరాలు	...	1
4.	జీరో అవర్	...	21
5.	వాయిదా ప్రతిపాదన	...	35
6.	"రాష్ట్రంలో అల్పసంఖ్యాక వర్గాల సంక్షేమం మరియు హైదరాబాదు పాతనగరంలో అభివృద్ధి కార్యకలాపాల" పై లఘు చర్చ	...	33
7.	ప్రభుత్వ బిల్లులు :	...	85
	(a) 2021, తెలంగాణ వస్తువుల మరియు సేవల పన్ను(సవరణ) బిల్లు (2021 సం.వు ఎల్.ఎ. బిల్లు నెం. 9)		
	(b) 2021, తెలంగాణ రాష్ట్ర పర్యాటకులపై మరియు ప్రయాణికులపై దళారీతనము మరియు దుష్ప్రవర్తనను నివారించు బిల్లు (2021 సం.వు ఎల్.ఎ.బిల్లు నెం. 10)		

తెలంగాణ శాసన సభ

ప్రధాన అధికారులు

సభాపతి	:	శ్రీ పోచారం శ్రీనివాస్ రెడ్డి
ఉప సభాపతి	:	శ్రీ టి. పద్మారావు
కార్యదర్శి	:	డా. వి. నరసింహా చార్యులు
సంయుక్త కార్యదర్శి	:	శ్రీ ఎస్. దుర్గా ప్రసాద్
ఉప కార్యదర్శులు	:	శ్రీ సిహెచ్. ఉపేందర్ రెడ్డి
		శ్రీమతి వి.ఎన్. ప్రసన్న కుమారి
		శ్రీ ఇ. సంజీవరావు
సహాయ కార్యదర్శులు	:	శ్రీమతి బి. ప్రమీల
		శ్రీమతి ఎస్. నాగమణి
		శ్రీ డి. శ్రీనివాసులు
		శ్రీ ఎమ్. రఘుమా రెడ్డి
		శ్రీ ఎ. సుధాకర్
		శ్రీ పి. శ్రీనివాస్
		శ్రీమతి ఎ. పద్మాసిని
చీఫ్ రిపోర్టర్	:	శ్రీ కె. భాస్కర శ్రీనివాస్

తెలంగాణ శాసన సభ కార్యకలాపాలు

అధికార నివేదిక

(2వ శాసన సభ)

(ఎనిమిదవ సమావేశము – నాలుగవ రోజు)

సోమవారము, అక్టోబర్ 04, 2021

(సభ ఉ.గం. 10.00 లకు ప్రారంభమైనది)

(గౌరవ సభాపతి అధ్యక్ష స్థానములో ఉన్నారు)

MR.SPEAKER:- Please resume your seats. కొవిడ్ నిబంధనలు పాటించవలసిందిగా గౌరవ సభ్యులకు విజ్ఞప్తి. There is an announcement.

ANNOUNCEMENT

I am to announce to the House that the following Bills will be taken up for consideration and passing by the Assembly today i.e., the 4th October, 2021 and the amendments to the Bills will be received up to 11.00 A.M., today:

(1) The Telangana Goods and Services Tax (Amendment) Bill, 2021(L.A. Bill No. 9 of 2021);

(2) The Telangana State Prevention of Touting and Malpractices against Tourists and Travellers Bill, 2021 (L.A. Bill No. 10 of 2021).

All the Papers are deemed to have been laid on the Table of the House.

PAPERS LAID:

1. A Copy of Amendment to the Telangana State Private Universities (Establishment and Regulation) Rules, 2019 issued vide G.O.Ms.No.26, Higher Education (UE.2) Department, dated 18.09.2020, as required under Clause 45(3) of the Telangana State Private Universities (Establishment and Regulation) Act, 2018 (Telangana Act No.11 of 2018).

MR. SPEAKER:- Now, I will take up the Question Hour. **Question No.738 is postponed at the request of the Hon'ble Member.**

ప్రశ్న నెం783(14)

సర్వశ్రీ మాధవరం కృష్ణారావు, తోల్‌కంటి ప్రకాశ్ గౌడ్, బేతి సుభాష్ రెడ్డి, ఎం.ఎల్.ఏ.లు :- గౌరవనీయులైన మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

(అ) హైదరాబాద్ నగరం చుట్టూరా ఉన్న చెరువులను పరిరక్షించడానికి తీసుకుంటున్న చర్యలు ఏమిటి;

ఆ)సుందరీకరణ ప్రాజెక్టు క్రింద గుర్తించిన చెరువుల సంఖ్య, పూర్తి అయిన పనుల వివరాలేమిటి;

(ఇ) ఇప్పటి వరకు మంజూరైన, ఖర్చు చేసిన నిధుల పరిమాణం ఎంత;

(ఈ) ఆ వివరాలేమిటి;

గౌరవనీయులైన మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి (శ్రీ కె. తారక రామారావు):- (అ) చెరువులను పరిరక్షించడానికి ఈ క్రింది పనులను చేపట్టడమవుతున్నది.

(1) చైన్ అనుసంధాన మెష్ ఫెన్సింగ్.

(2) చెరువు చుట్టూరా వాకింగ్ ట్రాక్.

(3) చెరువు సుందరీకరణ.

(4) మురుగు కాలువల మళ్లింపు.

(5) సమగ్ర చెరువుల అభివృద్ధి.

(ఆ) 185 చెరువులలో, 127చెరువులను అభివృద్ధి పరుచుటకు గుర్తించి, అందులో 48 చెరువులను అభివృద్ధి చేయడం జరిగింది.

(ఇ) రూ.407.30 కోట్ల మొత్తం పనులను మంజూరు చేయడమయింది. ఇందులో ఇప్పటి వరకు రూ. 218 కోట్లను ఖర్చు చేయడమయింది.

(ఈ) (1) రూ.94.17 కోట్ల అంచనా వ్యయంతో 63 చెరువులు సుందరీకరణను జిహెచ్ఎంసి చేపట్టి, 48 చెరువుల పనులను పూర్తి చేసింది. మిగిలిన 15 చెరువుల పనులు పురోగతిలో ఉన్నాయి.

(2) రూ.282.63 కోట్ల అంచనా వ్యయంతో మిషన్ కాకతీయ క్రింద 19 చెరువుల పునరుద్ధరణ కార్యక్రమాలను జిహెచ్ఎంసి చేపట్టింది. ఈ పనులు కొనసాగుతున్నాయి.

(3) రూ.30.50 కోట్ల అంచనా వ్యయంతో 45 చెరువుల అభివృద్ధి, వరద వల్ల దెబ్బతిన్న మరమ్మత్తు పనులను జిహెచ్ఎంసి చేపట్టింది. ఈ పనులు కొనసాగుతున్నాయి.

శ్రీ మాధవరం కృష్ణారావు:- ధన్యవాదాలు అధ్యక్షా. హైదరాబాద్ మహా నగరంలో మంచినీటి, మురుగునీటి సమస్య పరిష్కారం కొరకు గౌరవ ముఖ్యమంత్రి గారు రూ.5,000 కోట్లు మంజూరు చేయడం జరిగింది. అందుకు నగర శాసనసభ్యుల తరపున గౌరవ మంత్రివర్యులు శ్రీ కె.తారక రామారావు గారికి మరియు గౌరవ ముఖ్యమంత్రి గారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాం. గత ప్రభుత్వాలు హైదరాబాద్ నగరంలో ఉన్నటువంటి 160 చెరువులను, కుంటలను పట్టించుకోలేదు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం అనంతరం గౌరవ ముఖ్యమంత్రి కెసిఆర్ గారు, గౌరవ మంత్రివర్యులు శ్రీ కె.తారక రామారావు గారు చెరువులను, కుంటలను పర్యాటక కేంద్రాలుగా అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకోవడంలో భాగంగా ఇక్కడ భూగర్భ జలాలు పెరిగాయి.

హైదరాబాద్ నగరంలో గొలుసుకట్టు చెరువులు, నాలాలు చాలావరకు నేడు చిన్నపాటి వర్షానికే ముంపునకు గురవుతున్నాయి. అందుకు ప్రధాన కారణం చెరువులను నిర్వహించే లెక్క, పత్రాలు సరిగ్గా లేకపోవడం. ఏఏ చెరువులు ఎంతెంత పొడవు, వెడల్పులు వాటివల్ల ఉపయోగాలు తెలియకపోవడం. అలాగే వాటి పక్కా వివరాలు రెవెన్యూ అధికారుల వద్ద లేకపోవడం. దానివల్ల కబ్జాలు పెరిగిపోయాయి. బేగంపేట నాలా ప్రతి సంవత్సరం వర్షాకాలం పొంగిపొర్లుతోంది. దాంతో చుట్టూ ఉన్న ఇండ్లు ముంపునకు గురవుతున్నాయి. కాబట్టి, వాటి పక్కా లెక్కలు తేల్చి విస్తృతమైన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

కూకట్‌పల్లి నియోజకవర్గంలోని రఘునంద చెరువు ఐడిఎల్ చెరువు, నల్ల చెరువు, ఖాజాకుంట, కామన్ చెరువు, సున్నం చెరువు, మైసమ్మ చెరువు, ముల్లగత చెరువు, బోయిన్ చెరువు వంటివి ఎనిమిది చెరువులు ఉన్నాయి. అవి మురుగు నీటితో కలుషితం కాకుండా, వాటిలోని నీటిని శుద్ధి చేయడానికి ఎస్‌టిపి కేంద్రాల ఏర్పాటుకు గౌరవ మంత్రివర్యులు మొన్ననే రూ.317 కోట్లు మంజూరు చేయడం జరిగింది. వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

అయితే, ఎస్‌టిపి కేంద్రాలు చెరువు శిఖంలో ఏర్పాటు చేస్తారా? ఎఫ్‌టిఎల్ పరిధిలో ఏర్పాటు చేస్తారా? లేక బఫర్ జోన్‌లో ఏర్పాటు చేస్తారా అనేది తెలియజేయాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. చెరువుల పరిధిల్లో ప్రభుత్వ భూములతోపాటు ప్రైవేట్ పట్టా భూములు కూడా ఉన్నాయి. వాటిని ప్రభుత్వం స్వీకరించి నష్ట పరిహారము చెల్లించాలని కోరుతున్నాను. నష్టపరిహారం చెల్లించకపోతే నష్టపోయిన పట్టాదారులు కోర్టులను ఆశ్రయించి ప్రభుత్వ పనులను అడ్డుకొనే అవకాశం ఉంది. ఇప్పటికే కొందరు పట్టాదారులు కోర్టులో స్టే తీసుకువచ్చి నాలుగు సంవత్సరాలుగా కూకట్‌పల్లి నల్లచెరువు అభివృద్ధి పనులను అడ్డుకోవడం జరిగింది. చెరువులు, కుంటల్లో భూములు కోల్పోతున్న పట్టాదారులకు న్యాయం చేసేందుకు ప్రభుత్వం ఏమి చర్యలు

తీసుకుంటుందో తెలియజేయాలని కోరుతున్నాను. ఇప్పటి వరకు నగరంలో చెరువులు, కుంటలు పర్యాటక స్థలాలుగా చేసేందుకు ప్రభుత్వం ఎన్ని కోట్ల నిధులు కేటాయించారు, వాటిలో ఎన్ని నిధులు ఖర్చు చేశారో తెలియజేయాలని మీద్వారా మంత్రివర్యులను కోరుతున్నాను.

శ్రీ టి. ప్రకాశ్ గౌడ్:- అధ్యక్షా, మొత్తంగా నా నియోజకవర్గ పరిధిలో మొత్తం 196 చెరువులున్నాయి. అందులో ఉస్మాన్ సాగర్, హిమాయత్ సాగర్ పెద్దవి రెండున్నాయి. వాటి చుట్టుప్రక్కల దాదాపు రూ.28 కోట్లతో పిల్లలు ఆడుకునే విధంగా పార్కులు గానీ, ఇతరత్రా పనులు చేపట్టడం జరిగింది. అలాగే గౌరవ మంత్రివర్యులు ఈమధ్యనే నెక్నామ్‌పూర్ చెరువును సందర్శించినప్పుడు అక్కడ చెరువు నిండి దోమలతో చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం, దయచేసి దోమల సమస్యను పరిష్కరించాలని కోరగా వెంటనే వారు రూ.32 కోట్లు మంజూరు చేయడం జరిగింది. అందులో భాగంగా దాదాపు 80 శాతం పనులు కూడా పూర్తయ్యాయి. మా దగ్గర ఉన్నటువంటి ముఖ్యమైన చెరువుల్లో కామన్ చెరువు, పల్లె చెరువు, పత్తికుంట చెరువు, ఫిలిం చెరువు ఇవన్నీ కూడా పెద్ద, పెద్ద చెరువులే. ఇందులో పత్తికుంట చెరువు 48 ఎకరాల్లో ఉంటే అందులో అధిక భాగం ఆక్రమణకు గురై ఉంది. ప్రత్యేకంగా ఈ పత్తికుంట చెరువుపై ప్రత్యేకమైన దృష్టి సారించి చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

10.10 ఉ. పల్లెచెరువు అంతా పట్టా పొలం. మొన్న వచ్చిన వర్షాలకు ఆల్విన్ నగర్, మోహన్‌నగర్ భూమన నాగారం ఇవన్నీ కూడా మునిగిపోయాయి. పల్లెచెరువు ప్రైవేటు వారి అధీనంలో ఉంది కాబట్టి ఆ పట్టాదారులతోని మాట్లాడి చర్యలు తీసుకుంటే బాగుంటుంది. అలాగే విమానాశ్రయం దగ్గర ఉన్న చెరువు చుట్టుపక్కల రాకపోకలు ఎక్కువగా ఉంటాయి కాబట్టి చెరువు చుట్టుపక్కల పార్కులాగా చేసేందుకు చర్యలు తీసుకుంటే బాగుంటుంది. మిషన్ కాకతీయ ద్వారా చెరువుల అభివృద్ధి చూసి ప్రజలు చాలా సంతోషపడుతున్నారు. నేను సుమారు ఒక 20 చెరువులను చూశాను అధ్యక్షా. ఏ కుంట, ఏ చెరువు చూసినా కూడా నిండుకుండలా ఉన్నాయి. గత ప్రభుత్వాలు కుడా పనులు చేసినారు కానీ ఈ రకంగా ఆ పనులు లేవు. ఎప్పుడు వానలు వస్తాయో, ఏ తూములో నుంచి నీళ్ళు వస్తాయో అని ప్రజలు భయపడుతూ ఉండేవారు. మిషన్ కాకతీయ ద్వారా ఆ సమస్యలు అన్నీ పరిష్కరించబడడంతో ప్రజలందరూ సంతోషంగా ఉన్నారు. ముఖ్యమంత్రిగారు చేసిన అభివృద్ధి పనులను ప్రజలందరు గమనిస్తూనే ఉన్నారు. రైతులు కూడా చాలా ఆనందంగా ఉన్నారు. ధన్యవాదాలు అధ్యక్షా.

శ్రీ బేతి సుభాష్ రెడ్డి:- అధ్యక్షా, జి.హెచ్.ఎం.సి పరిధిలో మొత్తం 165 చెరువులు ఉన్నాయి. దానిలో తొమ్మిది చెరువులు చెరువులు కాప్రా, చెర్లపల్లి, పట్టెలగుంట, నాచారం, నల్లచెరువు, రామంతాపూర్ పెద్ద చిన్న చెరువులు మా ఉప్పల్ నియోజకవర్గంలో ఉన్నాయి. గత ప్రభుత్వాలు చేసిన తప్పిదాల వల్ల ఈ తొమ్మిది చెరువులకు ఎఫ్.టి.ఎల్ ఫిక్స్ చేయకుండానే పైపులైను వేశారు. రోడ్డుమీద నుంచి పైపులైను వేయడం వల్ల ఇప్పుడు ఆ కాలనీలన్నీ వర్షాలు పడినపుడు మునుగుతున్నాయి. గతంలో పడిన వర్షాలకు మొత్తం రామంతాపూర్ ప్రాంతం అంతా మునిగిపోయింది. గౌరవ మంత్రిగారు ఆ ప్రాంతాలని పరిశీలించి ఆ ప్రాంతాలని బాగుచేయడానికి, నాలాల ద్వారా నీరు పోవడానికి రూ.10 కోట్ల 32 లక్షలు మంజూరు చేసి ఆ సమస్యని పరిష్కరించారు. అలాగే ఆ చెరువులకు ఎఫ్.టి.ఎల్ ఫిక్స్ చేయడానికి చర్యలు తీసుకోవాలని మంత్రిగారిని కోరుతున్నాను. అదేవిధంగా బతుకమ్మ పండగలు ఆడుకోవడానికి వినాయకులను నిమజ్జనం చేయడానికి కానీ, 'ఛత్ పూజ' అని బీహారీలు, ఒరిస్సా వాళ్ళు చేసుకుంటారు. వీటన్నిటికి ఉపయోగపడే విధంగా రామంతాపూర్‌లో చిన్న చెరువుని ఏర్పాటు చేసినట్లయితే బాగుంటుంది. అదేవిధంగా నాచారంలో కూడా ఒక చెరువును ఏర్పాటు చేసినట్లయితే ఆప్రాంత వాసులందరికీ ఉపయోగకరంగా ఉంటుంది. కాప్రా, చెర్లపల్లి, ఉప్పల్ దగ్గర ఇప్పటికే చెరువును నిర్మించారు. ఉప్పల్ నల్లచెరువు హైదరాబాదు నగరానికి ఈశాన్యం మూల ఉంది.

దానిని అభివృద్ధికి సంబంధించి 70 శాతం పని పూర్తి అయింది. మిగిలిన 30 శాతం పనులను కూడా త్వరితగతిన పూర్తి చేయాలని కోరుతున్నాను. కాప్రా, చర్లపల్లి, నాచారం చెరువులకు సంబంధించి ప్రత్యేకించి పట్టెలగుంట చెరువులో ఎప్పుడు వర్షం వచ్చినా కూడా దగ్గరలో ఉన్న డైరీఫారం నుంచి కలుషిత నీరు ఆ చెరువులో చేరుతుంది. తక్కువ సామర్థ్యం ఉన్న సివరేజ్ ఉండటం వల్ల నీరు నిలువ ఉండి దోమల బెడద ఎక్కువగా అవుతోంది. నాచారం చెరువు ప్రక్షాళనతోపాటూ, ఈ సమస్యను కూడా పరిష్కరించాలని మంత్రిగారిని కోరుతున్నాను.

جناب اکبرالدین اویسی (JANAB AKBARUDDIN OWAISI): محترم اسپیکر صاحب! میں آپ کے ذریعہ منسٹر صاحب سے اس تعلق سے چند سوالات کرنا چاہتا ہوں۔ منسٹر صاحب نے اپنے جواب میں کہا کہ 185 میں سے 127 lakes کی ترقی کے لئے نشاندہی کی گئی ہے جن میں سے 48 lakes کا کام مکمل ہو چکا ہے۔ تو میں منسٹر صاحب سے یہ جاننا چاہوں گا کہ یہ جو 48 lakes مکمل ہوئے ہیں، ان میں پرانے شہر کے اطراف و اکناف کے کتنے lakes ہیں جو مکمل ہوئے ہیں۔ 185 میں سے 127 lakes کی ترقی کے لئے نشاندہی کی گئی ہے تو پرانے شہر کے اطراف و اکناف کے ایسے کتنے lakes ہیں جنکی ترقی کے لئے فہرست بنائی گئی ہے؟ تو وہ کونسے ہیں، ان کا نام دیں۔ اسپیکر صاحب! میں آپ کے ذریعہ منسٹر صاحب سے یہ بھی جاننا چاہوں گا کہ سب سے بڑا lake جو ہمارے پاس شہر میں ہے، جس کو نوجوان نسل ٹینک بنڈ کے نام سے جانتی ہے اور جس کو ہم حسین ساگر کہتے ہیں۔ تو میں آپ کے ذریعہ منسٹر صاحب سے یہ جاننا چاہوں گا کہ حسین ساگر کتنے ایکڑیا کتنے ہیکٹیرس پر تھا اور آج کتنے پر ہے۔ اس کا actual FTL اور actual buffer zone کیا تھا؟ میں منسٹر صاحب سے یہ بھی جاننا چاہوں گا کہ وہاں پر جو نیکلیس روڈ آئی ہے، کیا یہ اس lake میں ہے یا یہ FTL میں ہے یا یہ buffer zone میں ہے؟ میں یہ بھی جاننا چاہتا ہوں کہ آئی میکس، فوڈ کورٹس اور recreation کی دیگر جگہیں ہیں، کیا یہ lake میں ہیں یا یہ FTL میں ہیں یا buffer zone میں ہیں؟

The reason for me to ask this question is that we have said that 127 out of 185 lakes have been identified. Sir, what has happened has happened. I do not want to go into the past. But the thing is that -

اب وہ lake جتنا بھی بچا ہوا ہے، اس کو۔۔۔

if required and if needed, we need to fix up new boundaries like new FTL duly taking into account the rain water flow into those lakes.

اس کو لیتے ہوئے۔۔۔

a fresh Notification needs to be issued and once and for all we need to address this issue because what is happening is that because of not acting upon these issues many court cases are coming up in the Hon'ble Courts and Hon'ble Courts are passing orders and judgements. What is happening is that -

آبادیاں بس گئی ہیں۔ تو ہمیں یہ دیکھنا ہے کہ جہاں آبادیاں بس گئی ہیں، جہاں پر گھر آگئے ہیں اور جہاں پر کچھ تعمیر ہو چکی ہے وہاں پر اس کی وجہ سے اگر واقعی تالاب اور آبادیوں کو نقصان ہو رہا ہے تو ہمیں وہاں پر کچھ ایکشن لینا پڑے گا اور نئے boundaries کو fix کرتے ہوئے آبادی والوں کو نقصان نہ پہنچاتے ہوئے ہم کام کر سکتے ہیں۔ اس کے ساتھ ہی ساتھ میں آپ کے ذریعہ یہ کہنا چاہتا ہوں کہ۔۔۔

We know Chiran Palace, which is now known as Kasu Brahmanandan Reddy Park. There existed a very big lake in that park.

اس lake کو بھی چھوٹا کر دیا گیا۔

The reason why I am saying this is that -

جو پلی ہڑ کا علاقہ اوپر واقع ہے جبکہ حکیم پیٹ اور ٹولی چوکی کے علاقے نیچے واقع ہیں اور وہاں پر natural water flow ہے۔ چیران پیلیس میں پانی جمع ہوتا ہے۔

From Chiran Palace, the water comes to the Lotus Pond.

لوٹس پانڈ کو بھی چھوٹا کر دیا گیا۔

I do not want to go into that.

وہ پانی لوٹس پانڈ سے ہوتا ہوا حکیم پیٹ اور ٹولی چوکی میں آتا ہے اور جب بھی بارش ہوتی ہے، وہ دونوں علاقے پانی میں ڈوب جاتے ہیں۔ وہاں سے وہ پانی شاہ عالم تالاب میں جاتا ہے۔ اس مسئلہ کو حل کرنے کے لئے ہم گزارش کر رہے ہیں۔ اسی طرح پرانے شہر میں میر عالم تالاب ہے۔ اس کی ترقی کے لئے ہم نے تجویز دی تھی۔

When will the Mir Alam Tank works will be completed? Finally, coming to my constituency,

10.20 ఉ. **శ్రీ కె. తారక రామారావు:–** అధ్యక్షా, గౌరవ సభ్యులు శ్రీ ప్రకాష్ గౌడ్‌గారు, శ్రీ కృష్ణారావుగారు, శ్రీ అక్బర్‌గారు, శ్రీ సుభాష్‌రెడ్డిగారు చాలా వివరంగా అనేక విషయాలు చెప్పారు. మొదటిది జిహెచ్ఎంసి పరిధిలో, హైదరాబాద్ చుట్టుపక్కల మొత్తం 185 చెరువులు ఉన్నాయి. ఈ చెరువుల విషయంలో సభ్యులందరి గొంతుల్లో చెరువులు కబ్జాలకు గురవుతున్నాయని, వాటి పరిధి కుదించుకుపోయిందని, ఎఫ్‌టిఎల్, బఫర్ జోన్లు తగ్గిపోతున్నాయని, ఇతర నిర్మాణాలు కూడా చెరువుల్లో వస్తున్నాయని చెబుతూ వారు ఏదైతే ఆవేదన వ్యక్తం చేశారో దానితో నేను కూడా ఏకీభవిస్తున్నాను. ఎందుకంటే ఇది ఒకరోజో, రెండు రోజుల్లోనో వచ్చింది కాదు. దశాబ్దాలుగా జరుగుతున్న పరంపరలో భాగంగా వివిధ నిర్మాణాలు వచ్చాయి. అయితే ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్నా కూడా, ఒకసారి సమస్య అంటూ వచ్చిన తరువాత నెపం ఇతరుల మీద పెట్టి, తప్పించుకోవాలని చూడకుండా, దాని పరిష్కారానికి కృత నిశ్చయంతో ప్రయత్నం చేయవలసి ఉంటుంది.

గౌరవనీయులు అక్బరుద్దీన్‌గారు చెప్పినట్లు కొంత పటిష్టమైన కార్యాచరణ కూడా రూపొందించవలసి ఉంటుంది. ఆ దిశగానే, గౌరవ ముఖ్యమంత్రిగారి అదేశంతో ఒక కొత్త డివిజన్‌ని కూడా జిహెచ్ఎంసీలో క్రియేట్ చేస్తున్నాము. దానికి ఒక Special Commissioner of Lakes is being appointed. This Special Commissioner will be responsible for multiple things like developing lake-wise Master Plan. అంటే ఇంతకుముందు గౌరవ సభ్యులు చెప్పినట్లు ఎఫ్‌టిఎల్, బఫర్ జోన్ గురించి ప్రస్తావించారు. Every lake shall have a lake-wise

واپس چلے جائیں گے۔ تو میں امید کرتا ہوں کہ آپ نے جس طرح بچی باؤلی اور باغی ٹیک سٹی کو ترقی دی ہے، اسی طرح پرانے شہر کے اطراف ہیسٹورم، لنڈی پلی، شمس آباد وغیرہ کو بھی ترقی دیں تا کہ ہمارے پاس investment آئے، industrial growth ہو اور مزید روزگار ملے۔ شکریہ۔

ابھی میرے ساتھی ایم ایل اے صاحب نے بتایا ہے کہ راجندر نگر میں کیا حال ہے۔ پلے چیروتالاب ہے۔

It is a very important question. If I am wrong I may be corrected. Out of 185 lakes surrounding Hyderabad city,

اس حالیہ بارش میں 120 تالابوں میں شگاف آیا۔ یعنی حیدرآباد کے اطراف میں 185 میں سے 120 lakes ٹوٹ گئے۔ اس سے پہلے کی بارش میں بھی پلے چیروتالاب اور گرم چیروتالاب ٹوٹنے کی وجہ سے میرا حلقہ اسمبلی مکمل طور پر پانی میں ڈوب گیا تھا۔ میں پوری ذمہ داری سے یہ کہنا چاہتا ہوں کہ ابھی آٹھ دن پہلے جو بارش ہوئی تھی اس میں 185 میں سے 120 تالاب ٹوٹ گئے۔ تو آپ ان کاموں کو take up کیسے کریں گے؟ یہ بہت ضروری ہے۔ سب سے اہم بات یہ ہے کہ وہاں پر عمدہ ساگر اور پلے چیروتالاب ہیں جبکہ جل پلی تالاب اوپر ہے، جل پلی تالاب پورا بھر گیا ہے۔

There is one Firangi Nala existing there. The works for that Nala needs to be taken up.

میں فرنگی نالہ اس لئے کہہ رہا ہوں کہ وہ نالہ سری سائم اولڈ باغی وے محبوب نگر سے آتا ہے۔ جل پلی تالاب سے زائد پانی کا اخراج ہوتا ہے۔ زائد پانی کو جانے کے لئے راستہ نہیں ہے۔ پانی نئے نئے راستے بناتے ہوئے جا رہا ہے۔ جل پلی تالاب کے پاس جو پانی آتا ہے اس کی وجہ سے جل پلی سے پانی نکل کر عمدہ ساگر میں آتا ہے اور عمدہ ساگر سے پانی نکل کر پلے چیرو میں آتا ہے اور اس طرح سے یہ تالاب ٹوٹ رہے ہیں۔ اس کے علاوہ برہان چیروتالاب ہے جس کے پاس عثمان نگر کی آبادی ہے۔ وہاں پر ہزاروں گھر پانی میں ڈوبے ہوئے ہیں۔ بچنے والے بچ کر چلے گئے، گھر بنانے والے گھر بنا لئے لیکن عثمان نگر کے لوگ پانی میں ڈوبے ہوئے ہیں۔ میں آپ کے ذریعہ منسٹر صاحب سے درخواست کروں گا کہ آپ ایک دن وقت نکالئے، آپ اور ہم جا کر ان تالابوں کو دیکھیں گے اور وہاں پر کیا کرنا ہے، ہم کریں گے۔ اسی طرح میرے حلقہ اسمبلی میں ایک اور تالاب ہے جس کا نام سورم چیرو ہے۔ اس کو بھی ترقی دینے کی تجویز ہے۔ وہاں پر بھی ایف ٹی ایل اور بفر زون notify کرتا ہے۔ وہ ایک man made lake ہے جس میں ایف ٹی ایل اور بفر زون نہیں ہیں لیکن وہاں ایک نیا notification جاری کرتا ہے۔ میں آپ کے ذریعہ منسٹر صاحب سے گزارش کروں گا کہ پرانے شہر کے اطراف جتنے تالاب ہیں، ان کی ترقی کے لئے کام کریں اور جو آبادیاں بارش سے متاثر ہو رہی ہیں ان آبادیوں کو بچانے کے لئے، خصوصاً عثمان نگر کے لوگوں کو بچانے کے لئے اور جتنے نشیبی علاقے ہیں جیسے حافظ بابا نگر ہے، فلک نما کے نیچے کے لوگ ہیں اور اچھیل کالونی وغیرہ کے لوگ ہیں، ان سب کو بچانے کے لئے اگر آپ ایک میٹنگ بلا لیتے ہیں تو میں آپ کا ممنون و مشکور رہوں گا۔ ہم اچھی تجاویز آپ کو دے سکتے ہیں۔ فرنگی نالہ کو لینا بہت ضروری ہے۔ اسی طرح مرکی نالہ کے کاموں کو مکمل کرنا ضروری ہے۔ اسی طرح موسی پر اجیکٹ کو بھی مکمل کرنا ضروری ہے۔ اگر یہ کام نہیں ہوں گے تو بارش کی وجہ سے جو مسائل ہیں وہ ویسے ہی برقرار رہیں گے۔ میں یہ بات اس لئے کہہ رہا ہوں کہ ہیسٹورم میں فارماسٹی اور الکٹرانک سٹی آ رہے ہیں اور ہم ملٹی نیشنل کمپنیز کو دعوت دے رہے ہیں۔ اگر infrastructure اچھا نہ ہوگا تو وہ لوگ

Master Plan, which also will require the feeder that connects because we have chain link,గొలుసు కట్టు చెరువులు అంటే ఒక చెరువు నుండి ఇంకొక చెరువుకి లింక్ ఉంటుంది. ఉదాహరణకు కేబీఆర్ పార్కులో ఉండే చెరువు క్రిందికి ఫ్లో అయితే లోటస్ పాండ్‌కి వెళుతుంది, అక్కడి నుండి టోలీ చౌకి దగ్గర ఉండే శాతం చెరువుకి నీరు వెళుతుంది. Managing flood and sewerage రెండూ కూడా ముఖ్యమైన అంశాలు. నగరంలో ఉండే చెరవులకి, ఊర్లలో ఉండే చెరువులకి తేడా ఏమిటంటే నగరంలో ఉండే చెరువుల్లోకి వర్షపు నీరు మాత్రమే కాకుండా, సిటీకి సంబంధించిన చుట్టుపక్కల కాలనీలకు చెందిన సీవరేజి కూడా వచ్చి చేరుతుంది. కాబట్టి ఈ రెండింటిని కూడా మేనేజ్ చెయవలసిన బాధ్యత స్పెషల్ కమీషనర్‌గారికి ఉంటుంది.

Recently, Hon'ble Chief Minister proposed in the Cabinet and has sanctioned Rs.3,866 crores for setting up 31 sewage treatment plants in the city of Hyderabad, which will take Hyderabad to 100% sewage treatment. The 100% which come to Hyderabad every day is about 1,600 plus MLD (Million Litres per day) which will be treated in the next two years. Right now we treat about 772 MLD but with these sewage treatment plants we can go up to 100% in next two years.

గౌరవ సభ్యులు శ్రీ కృష్ణారావుగారు అడిగారు ఈ సీవరేజ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్‌ను ఎక్కడ పెడతారు అని -

اچھی بات ہے 31 Sewage Treatment Plants قائم کئے جانے ہیں ان میں سے 25 تالابوں کے لئے ہوں گے تاکہ وہ تالاب بھی صاف رہیں نالے بھی صاف رہیں اور جو پانی نیچے موسیٰ ندی میں جائے گا وہ بھی صاف رہے۔ اس کے علاوہ---

Special Commissioner, Lakes is also responsible for ensuring that a Lake Protection Committee is formed and there should be no further encroachments. Whatever encroachments had happened in the past have to be dealt with them in a humane fashion like you have pointed out.

لوگ آئے اور بس گئے۔ اب کوئی غریب آدمی ایسا ہوگا جو کسی تالاب یا نالہ کے پاس اپنا گھر بسا کر رہتا ہے۔ ایسے لوگوں کو بھی انسانی ہمدردی کے طور پر دیکھا جائے جیسا کہ آپ نے کہا، میں بھی اس سے متفق ہوں۔ اس لئے ہم ایک کام کرتے ہیں اکبر صاحب، کیونکہ ابھی 25 منٹ تو اسی میں ہو چکے ہیں۔ اگر اسپیکر صاحب، آپ اور شہر کے ایم ایل ایز راضی ہوں گے تو پرسوں ہم یہیں پر اسمبلی میں ایک میٹنگ بلائیں گے۔

All city MLAs can join us and I request all the Hon'ble city MLAs within GHMC limits, including Hon'ble Minister. Sir, I will convene a meeting with all the city MLAs, if they had representation from city. My request to you is that if you want to participate and give some constructive suggestions definitely we will welcome you. They can also give me in writing.

(అంతరాయం)

దీనికి కూడా హడావుడి చేయవలసిన అవసరం ఏముంది? ఈరోజు మొత్తం పాత బస్తీ అభివృద్ధి గురించి చర్చ ఉంది. అన్ని విషయాలు అందులో మీరు మాట్లాడవచ్చు. సాకల్యంగా సమస్యలు చెప్పండి. if you are so interested in lakes development why don't you come in another form as an opposition party. We are happy to discuss. Any way we will be happy to invite them. If they want to come let them come Sir, there is no problem. అది మాత్రమే కాదు అధ్యక్షా, స్పెషల్ కమీషనర్, లేక్స్ ద్వారా మేము రిలీఫ్ అండ్ రిహాబిలిటేషన్ కూడా ప్లాన్ చేస్తున్నాము. దానితో పాటు ఇందాక నేను చెప్పినట్లు లేక్ బౌండరీస్‌గాని, ఎఫ్‌టిఎల్ వంటి వాటిని నిర్వించాలని చెప్పారు. తప్పకుండా చేస్తాము.

This is a multi-disciplinary thing. There has to be a coordinated effort of Irrigation, HMWS&SB, HMDA, Revenue Authorities and of course Urban Mission Bhagiratha. So we will do a joint effort with all these departments

అధ్యక్షా, గౌరవ సభ్యులు శ్రీ కృష్ణారావుగారు మాట్లాడుతూ నాలాల విస్తరణ చేయాలని అడిగారు. ఈ ప్రశ్న చెరువులకి సంబంధించినదే అయినప్పటికీ, నాలాలు,

చెరువులు ఒక దానితో ఒకటి ముడిపడి ఉంటాయి, వాటిని విడదీసి చూడలేము కాబట్టి వారు ఆక్రమణలు తొలగించమని కోరారు. నాలాలు విస్తరించమన్నారు. Nalas' width is already defined in Hyderabad Master Plan. A classic example of the good work that has been done in the city of Hyderabad is Murki Nala that has been done in the Old City. The storm water drain there, has been expanded very well. There are almost three thousand encroachments in Chandrayangutta and other constituencies abutting Chandrayangutta.

10.30 ఉ. I compliment the public representatives of the old city of Hyderabad, which is the Haqeeqi (real) Hyderabad as Akbar bhai calls it. I compliment him because of his efforts.

3,000افراد کی بازآبادکاری کرنی تھی، آپ نے اس کام میں مدد کی تو میں آپ کا بھی شکریہ ادا کرنا چاہتا ہوں اور ہمارے دیگر ساتھیوں سے بھی امید کرتا ہوں کہ وہ بھی آگے آئیں---

because politics should not come in the way of a good work like this. In fact what I believe strongly is that we can go for a "3 R Mantra". We can actually plan how to remove the encroachments, how to rehabilitate the family immediately and how to retain the Nala width also simultaneously. Unless these three things happen simultaneously ఒకదానితో ఒకటి వెంటవెంటనే ఈ కార్యక్రమం జరగకపోతే ఆక్రమణలను తొలగించినంతమాత్రాన ఏమీ కాదు. ఆ నాలా వెడల్పును రిటెయిన్ చేసుకోకపోతే వెంటనే ఆ తెల్లారే ఎన్‌క్రోచ్‌మెంట్ మళ్లీ వచ్చేస్తుంది. ఆ విధంగా కాకుండా, హైదరాబాదులోని జిహెచ్ఎమ్‌సి ఆధ్వర్యంలో, హౌసింగ్ మంత్రిగారి సారధ్యంలో తుది దశలో 90వేల పైచిలుకు ఇండ్లు ఉన్నాయి. అందులో 65వేల ఇండ్లు లబ్ధిదారులకు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నాయి. గౌరవ ముఖ్యమంత్రి గారికి, గౌరవ హౌసింగ్ మంత్రిగారిని మా డిపార్ట్‌మెంటు నుండి అడుగుతాము. 20వేల నుండి 25వేల డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు పక్కకు పెట్టి నాలాలు, చెరువులు ఆక్రమించుకుని ఉన్న వారిని వెంటనే అక్కడి నుండి తొలగించి వారిని వెంటనే డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లలోకి బదిలీ చేసి పునరావాస కార్యక్రమం పూర్తి చేసినట్లైతే ఏరకమైన ఇబ్బందీ ఉండదు. ఆ ప్రయత్నంలో భాగంగా గౌరవ ముఖ్యమంత్రిగారి దృష్టికి, హౌసింగ్ మంత్రిగారి దృష్టికి ఈ విషయాన్ని తీసుకువెళ్లే ప్రయత్నం తప్పకుండా చేస్తాము.

గౌరవ సభ్యులు కృష్ణారావుగారు నష్టపరిహారం గురించి చెప్పారు. నష్టపరిహారం విషయంలో చట్టం ఏం చెప్తే ఆ విధంగా చేస్తాము. We will definitely take necessary steps.

ప్రకాష్ గౌడ్‌గారు ఉస్మాన్‌సాగర్, హిమాయత్‌సాగర్, నెకనాంపూర్ చెరువులను గురించి చెప్పారు. విమానాశ్రయం వద్ద ఉన్న కాముని చెరువు గురించి కూడా చెప్పారు. దీనిని ఇప్పటికే 76లక్షల రూపాయలతో ప్రారంభించి మెయిన్ బండ్ పనులు చేస్తున్నాము. అక్కడి బ్యూటిఫికేషన్ పనులు పూర్తి చేస్తాము. అక్కడ రైల్వే డిపార్ట్‌మెంటు వారితో భూసేకరణకు సంబంధించి చిన్న చిన్న చిక్కుముడులు ఉన్నాయి. పీరం చెరువు గురించి రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్‌గారు చెప్పారు. మెయిన్ బండ్ పనులు పూర్తి చేశాము. సీవరేజ్ నాలా ఏదైతే ఉన్నదో దాని డైవర్షన్ కూడా పూర్తి చేశాము. అక్కడ కొద్దిగా ల్యాండ్‌స్కేపింగ్ కార్యక్రమం చేపట్టాల్సి ఉంది. మొత్తం 83లక్షల రూపాయలతో ఈ కార్యక్రమాన్ని కూడా చేపడుతున్నాము. ఎస్టీపీలు ఎక్కడ పెడతారని కూకట్‌పల్లి ఎమ్మెల్యే గారు అడిగారు. ఎఫ్‌టిఎల్‌లో పెడతారా అని అడిగారు. ఎఫ్‌టిఎల్‌లో పెట్టడం కుదరదు. చట్టం ఒప్పుకోదు. ఎన్‌జీటి తీర్పులు, సుప్రీంకోర్టు గైడ్‌లైన్స్ ఉన్నాయి. కాబట్టి, ఎఫ్‌టిఎల్ బయటే పెడతాము. వాటికోసం అవసరమైతే స్థలం కూడా సేకరిస్తాము. ప్రైవేటు వ్యక్తులకు సంబంధించిన భూములకు, చెరువు లోపల ఉన్న భూములకు కూడా శిఖం పట్టాలు ఇచ్చారని వారు అన్నారు. వాస్తవమే, గతంలో శిఖం పట్టాలు ఇచ్చారు. దానికి సంబంధించి Transfarable Development Rights దాదాపు 400శాతం టిడిఆర్ ఇస్తున్నాము. కాబట్టి, దీనిని ఒక

ప్రయోజనంగా తీసుకుని ఇందులో నిర్మాణం చేయడానికి అనుమతులు లేవు. ఏది కట్టినా అది ఇల్లీగల్ అవుతుంది. కాబట్టి, ఆ విషయంలో భేషజానికి పోకుండా ముందుకు రావాలని మిత్రులను కోరుతున్నాను. సభ్యులు సుభాష్‌రెడ్డిగారు మాట్లాడుతూ, ఎఫ్‌టిఎల్ ఫిక్షేషన్ చేయాలని చెప్పారు. ఎఫ్‌టిఎల్ ఫిక్షేషన్ చేయకుండానే నల్ల చెరువులో గత ప్రభుత్వాల సమయంలో పైపులు వేశారని చెప్పారు. అలాంటివి ఏమైనా ఉంటే, స్పెషల్ కమిషన్ ఆఫ్ లేక్స్ అపాయింట్ చేయడం ద్వారా ప్రతి ఒక్క చెరువుకు ఒక మాస్టర్ ప్లాన్ రూపొందించడం ద్వారా అలాంటి క్రమరాహిత్యాలు ఏమైనా ఉంటే వాటిని కూడా తొలగించే ప్రయత్నం చేస్తాము. నల్ల చెరువు, కాప్రా చెరువు, నాచారం చెరువులను గురించి కూడా వారు ప్రస్థావించారు. తప్పకుండా వాటిని కూడా పరిశీలిస్తాము. మీరు గుర్తించిన చెరువులు పాత బస్తీ ప్రాంతంలో ఎన్ని ఉన్నాయని గౌరవ సభ్యులు అక్బరుద్దీన్‌గారు అడిగారు. నూరారం చెరువు, గుర్రం చెరువు, డేరనికుంట, పల్లె చెరువు, మామిళ్లకుంట, సులేమాన్ చెరువు, మార్వాబికుంట, హకీంపేట్‌కుంట, మీరాలంచెరువు 40కోట్ల 25లక్షల రూపాయలతో

40 کروڑ 25 لاکھ روپئے کے ساتھ اس کو بھی ترقی دی جائے گی۔ باقی چیزیں جن کا آپ نے ذکر کیا---

I think it is a very involved discussion that you wanted to take up. Day after tomorrow I am proposing the date. I will even invite my friend, Mallu Bhatti Vikramarka garu. I am happy to take his opinions and his advices also Sir. This Government is committed for improvement of lakes in the city of Hyderabad and elsewhere also. So we can discuss everything at length day after tomorrow in the proposed meeting. Thank you.

మిస్టర్ స్పీకర్:- ఈరోజు గౌరవ వ్యవసాయ శాఖామంత్రి శ్రీ నిరంజన్‌రెడ్డిగారి జన్మదినం సందర్భంగా వారికి శాసనసభ తరపున జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను. Dalit Bandhu will be taken up as a short discussion tomorrow.

ప్రశ్న నెం . 807(15)

సర్వశ్రీ గండ్ర వెంకట రమణా రెడ్డి, పెద్ది సుదర్శన్ రెడ్డి, నన్నపనేని నరేందర్, ఎమ్మెల్యేలు:- గౌరవనీయులైన మద్య నిషేధ, ఆబ్కారీ, పర్యాటకం మరియు సాంస్కృతిక శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

(అ) ప్రపంచ వారసత్వ స్థలంగా రామప్ప దేవాలయాన్ని యునెస్కో గుర్తించిన విషయం వాస్తవమేనా, అయితే, ఆ వివరాలు ఏమిటి;

(ఆ) ఈ వారసత్వ నిర్మాణ పరిరక్షణ కోసం ఈ ప్రాంతంలో పర్యాటక రంగ అభివృద్ధి కోసం రూపొందిస్తున్న ప్రణాళికలు ఏవి, ఆ వివరాలు ఏమిటి?

మద్య నిషేధ, ఆబ్కారీ, పర్యాటకం మరియు సాంస్కృతిక శాఖ మంత్రి (శ్రీ వి. శ్రీనివాస్ గౌడ్) :- (అ) అవునండీ.

యునెస్కో (ఐక్యరాజ్య విద్యాపరమైన శాస్త్రీయ, సాంస్కృతిక సంస్థ) ద్వారా 25.07.2021 తేదీన తన 44వ సమావేశంలో ప్రపంచ వారసత్వ స్థలంగా రామప్ప (రుద్రేశ్వర) దేవాలయాన్ని ప్రకటించింది.

(ఆ) హైదరాబాదు (ఎఎస్ఐ) భారత పురావస్తు సర్వే సూపరింటెండింగ్ పురాతత్వ శాస్త్రజ్ఞుడు ద్వారా రామప్ప దేవాలయం ఒక పరిరక్షించబడిన కట్టడం, కావున, హైదరాబాదు సర్కిల్ (ఎఎస్ఐ) భారత పురావస్తు సర్వే ద్వారా కార్యాచరణను ప్రారంభించడమవుతుంది.

రామప్ప దేవాలయానికి సందర్శించే పర్యాటకుల నిమిత్తం, తెలంగాణ పర్యాటక శాఖ కాటేజ్‌లు (16), రెస్టారెంట్, ఫ్లోటింగ్ జెట్టి డెక్ మున్నగువాటిని అభివృద్ధి చేసింది.

యునెస్కో గుర్తింపు తర్వాత, తెలంగాణ పర్యాటక శాఖ మరింత పర్యాటక సందడిని ఆశిస్తున్నది. వివిధ కేంద్ర ప్రభుత్వ పథకాలను అన్వేషించడం ద్వారా అదనపు సదుపాయాలు, వాటర్ స్పోర్ట్స్, అడ్వంచర్ కార్యకలాపాలు, కన్వెన్షన్ కేంద్రం, థీమ్ పార్క్ మున్నగువంటి మరిన్ని పర్యాటక సౌకర్యాలను ఏర్పాటు చేయాలని తదనుగుణంగా ప్రణాళికలను రచిస్తున్నది.

అనేక మంది దేశీయ, విదేశీ పర్యాటకులను ఆకర్షించడానికి, రాబోయే పర్యాటక రోడ్ షోలలో పర్యాటక, ఎగ్జిబిషన్లు, ఇండియా, విదేశాలలో ఈవెంట్లలో రామప్పను ఒక ఆకర్షణీయమైన పర్యాటక గమ్యస్థానంగా ప్రదర్శించడానికి తెలంగాణ పర్యాటక శాఖ ప్రణాళికలను రచిస్తున్నది.

ములుగు, లక్నవరం, తాడ్వాయి, మేడారం, మల్లూరు, బోగత వాటర్ ఫాల్స్ వద్ద తెలంగాణ పర్యాటక శాఖ పర్యాటక సౌకర్యాలను కూడా అభివృద్ధి పరిచింది. పర్యటిస్తున్న పర్యాటకుల తక్షణ అవసరాలను తీర్చడానికి ఈ సౌకర్యాలు దోహదపడతాయి.

శ్రీ గండ్ర వెంకట రమణా రెడ్డి:– అధ్యక్షా, ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఆనాడు కాకతీయులు ఏలిన కాకతీయ సామ్రాజ్యంలో అనేక కట్టడాలు ఉన్నాయి. అందులో రామప్ప దేవాలయం తెలంగాణ రాష్ట్రానికే ఒక గుర్తింపు పొందిన దేవస్థానంగా ఆనాడు కాకతీయులు నిర్మించారు. ఈరోజు రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్‌గారు, కేటీఆర్‌గారు, కేంద్రంలో ఉన్న మంత్రిగారు, రాష్ట్ర మంత్రిగారి ప్రత్యేక చొరవ వలన తెలుగు రాష్ట్రాల్లోనే మొట్టమొదటి ప్రాజెక్టు ప్రపంచ స్థాయి గుర్తింపు పొందింది. ముఖ్యంగా తెలంగాణ రాష్ట్రం వచ్చిన తరువాత తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ గారు తీసుకున్న చొరవ వలన ఇది సాధ్యమైందని నేను భావిస్తున్నాను.

కాకతీయులు వరంగల్‌ను కేంద్రంగా చేసుకుని అనేక కట్టడాలు, చెరువులు, దేవాలయాలు నిర్మించిన వాటిలో రామప్ప దేవాలయం ప్రత్యేక గుర్తింపు పొందింది. యునెస్కో గుర్తింపు పొందడం వలన కరోన మహమ్మారి ఉన్నప్పటికీ చాలా మంది పర్యాటకులు ఆయా ప్రాంతాలను సందర్శిస్తున్నారు. రాబోయే కాలంలో ఈ కరోన తీవ్రత తగ్గిన తరువాత పర్యాటకులు పెద్ద సంఖ్యలో వచ్చే అవకాశం ఉంటుంది. కాబట్టి, అక్కడ పర్యాటకులు ఉండడానికి కావాల్సిన వసతులను అంతర్జాతీయ స్థాయిలో ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉంది. రామప్ప దేవాలయం వద్ద పరిమిత సంఖ్యలో కాటేజీలు ఉన్నాయి. హైదరాబాదు నగరానికి అత్యంత సమీపంలో ఉన్న రామప్ప దేవాలయానికి రానున్న రోజుల్లో పర్యాటకులు పెరిగే అవకాశం ఉంది. హైదరాబాదు నగరంలో విమానాశ్రయం ఉంది, మంచి పర్యావరణం ఉంది. కాబట్టి, తెలంగాణ ప్రాంతంలోని హైదరాబాదుకు వచ్చే పర్యాటకులు రామప్ప దేవాలయం నుండి లక్నవరం, బొగత జలపాతాలను సందర్శిస్తారు. నా నియోజకవర్గం భూపాలపల్లిలో కాకతీయుల కాలంలో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు మరియు పాండవుల గుట్ట వంటి పాత దేవాలయాలు ఉన్నాయి. కాబట్టి, టూరిస్ట్ సర్క్యూట్‌గా చేసే ఆలోచనలో, పరిశీనలో ప్రభుత్వం ఉందా? రామప్ప మధ్యలో ఉన్న చెరువులో కొంత భాగం ఎంత నీరు వచ్చినా నిండకుండా ఎత్తుగా ఉంటుంది. లక్నవరంలో ఉన్న మాదిరిగానే రామప్ప దేవాలయం వద్ద కూడా ఉంది. దానిని ఐదు నక్షత్రాల హోటల్ గాని, కాటేజ్ గాని నిర్మిస్తే బాగుంటుంది. భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు అయింది. మన రాష్ట్రం నుండి ప్రధాన మంత్రి స్థాయిలో ఉన్నా కూడా సాధించలేనిది తెలంగాణ వచ్చిన ఏడు సంవత్సరాల్లోనే యునెస్కో గుర్తింపు పొందడం అనేది చాలా అరుదైన కార్యక్రమం.

10.40 ఉ. యునెస్కో కొన్ని షరతులను పెట్టింది. వాటిని అధిగమించడానికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలేమిటి? రాబోయే రోజుల్లో దీనికి ఎంత ఖర్చు పెట్టబోతున్నారు? పర్యాటకులను ఆకట్టుకోవడానికి చేయాల్సిన కార్యక్రమాలేమిటి అనే విషయాలను తెలియజేయాలని మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్:– గౌరవ సభ్యులకు మనస్ఫూర్తిగా విజ్ఞప్తి చేస్తున్నాను. ఇది ప్రశ్నోత్తరాల సమయం కాబట్టి గౌరవసభ్యులు ప్రశ్నలు అడగండి, మంత్రులు చెప్పినట్లుగా సుదీర్ఘ ఉపన్యాసం మీరు చెబితే ఎలా? దయచేసి గౌరవసభ్యులు ప్రశ్నలు అడిగితే సమయం అందుబాటులోకి వస్తుంది.

శ్రీమతి డి.అనసూయ:– అధ్యక్షా, రామప్ప దేవాలయంను ప్రపంచ వారసత్వ సంపదగా యునెస్కో గుర్తించినందుకు, గుర్తింపు కోసం కృషిచేసిన ప్రతి ఒక్కరికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. అదే విధంగా 2010వ సంవత్సరంలో కాకతీయ హెరిటేజ్ కమిటీని ఏర్పాటు చేసి ప్రొఫెసర్ పాండురంగారావుగారు,

పాపారావుగారు ఇతర అధికారులు చాలా కృషి చేశారు. వారందరి కృషిఫలితంగా జూన్ 25వ తారీఖునాడు యునెస్కో గుర్తింపు ఇస్తూ కొన్ని షరతులను కూడా విధించింది. అందులో ముఖ్యంగా రామప్ప వారసత్వ అభివృద్ధి అథారిటీని ఏర్పాటు చేయాలని కోరడం జరిగింది. అదేవిధంగా రామప్ప గుడి ముందు ఉన్న రెండు కట్టడాలను కలిపి మొత్తం ఒక యూనిట్‌గా అభివృద్ధి చేయాలని యునెస్కోవారు కోరడం జరిగింది. రామప్పదేవాలయం ఆవరణలో ఉన్న కామేశ్వర ఆలయాన్ని పునర్‌నిర్మాణం చేయాలని సూచించడం జరిగింది. రామప్ప దేవాలయం శిల్పకళ మరియు ఇతర కాకతీయుల కాలంలో నిర్మించిన శిల్పకళను, ఆనాడు దేశంలో వివిధ శిల్పకళల మధ్య ఉన్న విశిష్టతను అధ్యయనం చేయాలని కోరడం జరిగింది. ఈ షరతులను డిసెంబర్ నాటికి పూర్తి చేస్తేనే పూర్తి స్థాయిలో వారసత్వ సంపదగా గుర్తింపు కొనసాగుతుంది. ఇంతవరకు అలాంటి కార్యక్రమాలు ఏమైనా చేపట్టారా? అథారిటీ ఏర్పాటు కానీ, నిర్మాణాలు, మంత్రిగారు చెప్పిన అధ్యయనాలు ఇంకా జరగలేదు. కాకతీయులు యొక్క శిల్పకళకు గొప్ప పేరు ఉంది కాబట్టి దానికి అనుబంధంగా అక్కడ ఒక ఆర్కిటెక్చర్ కళాశాలను నిర్మించే ఉద్దేశం ఏమైనా ప్రభుత్వానికి ఉన్నదా అని మంత్రిగారిని అడుగుతున్నాను. రామప్ప చెరువు కట్టను, కెనాల్స్‌ను బలోపేతం చేసుకోవాల్సిన అవసరం ఉన్నది. అక్కడున్న చెరువులో దేవాదుల నీటిని నింపడం మూలంగా పెద్ద ఎత్తున రైతాంగం భూములు కోల్పోతున్నారు కాబట్టి వాటన్నింటిని దృష్టిలో పెట్టుకోవాలని మంత్రిగారిని కోరుతున్నాను. యునెస్కోవారు విధించిన షరతులను డిసెంబర్ నాటికి పూర్తి చేయాల్సిన అవసరం ఉన్నది. అథారిటీని ఏర్పాటుచేయడం, కామేశ్వర ఆలయాన్ని పునర్‌నిర్మించడం, ఆనాటి శిల్పకళను అధ్యయనం చేయడం వంటి షరతులను యునెస్కో పెట్టినందున వీటి విషయంలో ప్రభుత్వం ఎటువంటి చర్యలు తీసుకుంటున్నదో తెలియజేయాలని మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీమతి గొంగిడి సునీత:- అధ్యక్షా, మీరు ప్రశ్నకు సంబంధించి అడగమన్నారు కానీ, టూరిజం శాఖ మంత్రిగారు సభలో ఉన్నారు కాబట్టి కొలనుపాక దేవాలయానికి సంబంధించి రెండు కోట్ల రూపాయలు మంజూరైనందున త్వరితగతిన పనులు ప్రారంభించి పూర్తి చేయాలని మీ ద్వారా కోరుతున్నాను.

శ్రీ వి. శ్రీనివాస్ గౌడ్:- అధ్యక్షా, సభ్యులు గండ్ర వెంకటరమణారెడ్డిగారు కొన్ని ప్రశ్నలు అడిగారు. వాస్తవంగా ఎంతో గొప్ప చరిత్ర కలిగిన ఈ ప్రాంతాన్ని వరల్డ్ హెరిటేజ్ మ్యాప్‌లో పెట్టడానికి గతంలో ఒక్కసారి నామమాత్రంగా ప్రయత్నం చేసినప్పటికీ సీరియస్‌గా తెలంగాణ రాష్ట్రంలోని ఏ కట్టడాన్ని కూడా వరల్డ్ హెరిటేజ్ మ్యాప్‌లో పెట్టడానికి ప్రయత్నం చేయలేదు. అందువల్ల చాలా నష్టపోయాము. ఆగ్రాలోని తాజ్‌మహల్‌చుట్టూ ఉన్న ప్రాంతాలలో అనేకరకాల ఉపాధి అవకాశాలతోపాటుగా ఆర్థికంగా ఆయాప్రాంతాలు బాగా అభివృద్ధి చెందాయి. తెలంగాణ రాష్ట్రంలో వెయ్యి స్తంభాల గుడి, భద్రకాళి గుడి, చార్మినార్, గోల్కొండ కోట, సమక్క, సారలమ్మ మొదలగు చారిత్రాత్మక కట్టడాలు సుమారు 20కి పైగా ఉన్నాయి. తెలంగాణ రాష్ట్రం ఏర్పడి కేసీఆర్‌గారు ముఖ్యమంత్రి అయిన తర్వాత తెలంగాణ ప్రాంతంలోని కట్టడాలు కావచ్చు, వ్యక్తులను కావచ్చు అనేకరకాలుగా ప్రపంచస్థాయికి తీసుకువెళ్లేందుకు కృషి చేశారు. రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఒక సంవత్సరం లోపే కాకతీయ హెరిటేజ్ ట్రస్ట్ ద్వారా పాపారావుగారితోపాటు కొంతమంది సహకరించడం మూలంగా రీసెంట్‌గా ప్రపంచ వారసత్వ కట్టడాలలో (వరల్డ్ హెరిటెజ్ మ్యాప్‌లో) రామప్పదేవాలయాన్ని గుర్తించడం జరిగింది. ఇంకా అనేక ప్రయత్నాలు చేయాలని ముఖ్యమంత్రిగారు ఆదేశించడం జరిగింది. ఆ దిశగా మా అధికారులు కూడా ప్రయత్నం చేస్తున్నారు.

ప్రపంచ స్థాయి పర్యాటకులు అక్కడకు రావడానికి అవకాశం ఉన్నందున ఆ పరిసర ప్రాంతాలలో గట్టమ్మ దేవాలయం దగ్గర దాదాపు ఏడున్నర కోట్ల రూపాయలతో వసతిగృహాలు, రెస్టారెంట్లను ఏర్పాటు చేయడం జరిగింది. త్వరలోనే వాటిని ప్రారంభిస్తాము. వేల సంవత్సరాల చరిత్ర కలిగిన మేడారంలో గతంలో వసతి గృహాలు, రెస్టారెంట్లు లేవు.

తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాతే ముఖ్యమంత్రిగారి ఆదేశాల మేరకు ప్రణాళికలు సిద్ధం చేసి అక్కడ దాదాపు వదమూడున్నర కోట్ల రూపాయలతో వాటిని ఏర్పాటు చేయడం జరుగుతున్నది. లక్నవరంలో ఇరవై ఏడు కోట్ల రూపాయలతో ఐల్యాండ్ అభివృద్ధి, తాడ్వాయి, మల్లూరు, బొగతా జలపాతం వద్ద దాదాపు కొన్ని పనులు పూర్తి అయ్యాయి కొన్ని పనులు ఈ నెలలోనే పూర్తి చేసి ప్రారంభం చేసుకోవడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నాము. వీటితోపాటుగా భారతదేశంలోనే రెండవ ప్రఖ్యాతి గాంచిన ముత్యాలధార జలపాతం ఉన్నది. అది అక్కడ ఉందని ఆ జిల్లా వారికి తప్ప మిగతా చాలా మందికి తెలియదు. వాటన్నింటిని పర్యాటకులకు అందుబాటులోకి తీసుకురావాలనే ముఖ్యమంత్రిగారి ఆదేశాలమేరకు సంబంధిత పనులన్నీ పూర్తి చేయడం జరిగింది.

ప్రపంచ స్థాయి గుర్తింపు పొందిన వందల వేల సంవత్సరాల క్రితం కట్టిన వారసత్వ కట్టడాలను నమూనాలతో దాదాపు రూ.1300కోట్లతో యాదాద్రి దేవాలయాన్ని గౌరవ ముఖ్యమంత్రిగారి ఆలోచనతో అభివృద్ధి చేసుకోవడం జరుగుతున్నది. రామప్పదేవాలయానికి వెళ్లే దారిలో ఉన్న అనేక చారిత్రాత్మక కట్టడాలు, దేవాలయాలు, జలపాతాలు దాదాపు 80శాతం వరకు పూర్తి చేసుకుని ప్రారంభానికి దగ్గరలో ఉన్నాయి. మేడారం నుంచి మొదలుకొని మల్లూరు, తాడ్వాయి, బొగతా జలపాతం, లక్నవరం, గట్టమ్మ దేవాలయం వరకు ఒక సర్క్యూట్‌ను ఏర్పాటు చేసుకొనే ప్రయత్నం చేస్తున్నాము. వీటితోపాటు వెంకటరమణా రెడ్డిగారు చెప్పినట్లు రామప్పచెరువు మధ్యలో ఒక ఐల్యాండ్ ఉన్నది. దానిని ఇటీవల ఆ ప్రాంత మంత్రులు దయాకర్ రావుగారు, సత్యవతి రాథోడ్‌గారు, గౌరవశాసనసభ్యురాలు అనసూయగారు అందరం కలిసి వెళ్లి సందర్శించడం జరిగింది. దానికి సంబంధించిన ప్రణాళికలు తయారు చేస్తున్నాము. అవన్నీ పూర్తి అయిన తర్వాత గౌరవ ముఖ్యమంత్రిగారికి సమర్పించి వారి ఆలోచన విధానాలకు అనుగుణంగా అంతర్జాతీయ ప్రమాణాలతో ఏ విధంగా చేయాలని ఆలోచిస్తాము.

కాళేశ్వరం దేవాలయానికి సంబంధించి ఈ బడ్జెట్‌లో అత్యధిక నిధులు కేటాయించడం జరిగింది. గౌరవ శాసనసభ్యురాలు అనసూయగారు కొన్ని ప్రశ్నలు అడిగారు. రామప్ప పరిసర ప్రాంతాలలో నాలుగు దేవాలయాలు ఉన్నాయి. ఆ దేవాలయాలలో అత్యధిక భాగం ఏఎస్ఐ పరిధిలో ఉంటుంది. అక్కడ ఉన్న ప్రొహిబిటెడ్ ఏరియాలో వాళ్లే ప్రణాళికలు సిద్ధం చేయాల్సిన అవసరం ఉన్నది. దానికి సంబంధించిన ప్రణాళికలు ప్రభుత్వ తరపున ఆర్కియాలజీ డిపార్ట్‌మెంట్ తయారుచేస్తున్నది. ఏఎస్ఐ పరిధిలో ఉన్న దేవాలయాలలో ఏమైనా పనులు మరమత్తులు చేయాలన్నా వాళ్లు పర్మిషన్ ఇవ్వరు, వారు కూడా రిపేర్ చేయరు. ఇన్ని సంవత్సరాలుగా తెలంగాణ ప్రాంతంలోని ఒక్క ప్రాంతానికి కూడా వరల్డ్ హెరిటెజ్ మ్యాప్‌లో గుర్తింపు పొందడానికి ప్రయత్నం చేయలేదు. తెలంగాణ వచ్చిన తర్వాత ముఖ్యమంత్రిగారి ఆదేశాల మేరకు అందుకు ప్రయత్నం చేసి గుర్తింపును తీసుకొచ్చిన తర్వాత క్రెడిట్ మాత్రం తెలంగాణ ప్రభుత్వానికి కంటే ఎక్కువ భారతదేశ ప్రభుత్వం తీసుకుంటుంది. తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తర్వాతే ఈ ప్రతిపాదనలు పంపడం జరిగింది. కేసీఆర్‌గారి నేతృత్వంలో ప్రపంచ స్థాయిలో పేరు రావడం జరిగింది. దేశానికి కూడా పేరు వస్తుందని చెప్పకపోగా, కనీసం నిధులు కూడా ఇవ్వలేదు. వాళ్ల సహకారం కూడా ఉన్నదనీ ప్రతీసారి మేము చెబుతున్నప్పటికీ అందుకు సంబంధించిన నిధులు కూడా ఇవ్వాల్సిన అవసరం ఉన్నది.

10.50 ఉ. తర్వాత బఫర్ జోన్‌లో కూడా దానికోసం ప్రణాళికలు చేస్తున్నాం. దారి పొడవునా ఫోర్ లైన్ రోడ్లు వేయడానికి ఆర్ అండ్ బి డిపార్ట్‌మెంట్‌ను పంపుతున్నాం. దారి పొడవున ఉన్న ప్రభుత్వ స్థలాలను గుర్తించవలసిందిగా జిల్లా కలెక్టర్లను ఆదేశించడం జరిగింది. వచ్చిన అంతర్జాతీయ పర్యాటకులు ఆ ప్రభుత్వ స్థలాల్లో ఉండే విధంగా తయారుచేయడం జరుగుతుంది. ఆ స్థలాలు గనుక ఉన్నట్లయితే, ఆ స్థలాల వివరాలు ముఖ్యమంత్రి గారికి సమర్పించి, వాటిని అభివృద్ధి చేయాలనే ఆలోచన చేస్తున్నాం.

అలాగే సభ్యురాలు శ్రీమతి గొంగిడి సునీత గారు అడిగిన ప్రశ్నకు సమాధానం, ప్రపంచంలోనే ఏ దేశంలో లేనటువంటి గొప్ప చారిత్రాత్మకమైన కట్టడమైన యాదాద్రి దేవాలయాన్ని ఈరోజు ముఖ్యమంత్రి గారి నేతృత్వంలో అభివృద్ధి చేయడం జరుగుతోంది. దాని పరిసర ప్రాంతాలలోని ఒక చెరువు పక్కన ఉన్న దాదాపు వంద ఎకరాల స్థలాన్ని ముఖ్యమంత్రి గారు మా శాఖకు ఇవ్వడం జరిగింది. దానికి సంబంధించిన ప్రణాళికలు వారి పర్యవేక్షణలో తయారు చేస్తున్నారు. కొలనుపాక కోసం ఇప్పటికే రూ.2 కోట్ల నిధులు మంజూరు చేయడం జరిగింది. దానిని తొందరలోనే పూర్తి చేయడానికి ప్రయత్నం చేస్తామని మీ ద్వారా సభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీ గండ్ర వెంకట రమణారెడ్డి :– అధ్యక్షా, నేను మంత్రి గారిని చాలా స్పష్టంగా అడగడం జరిగింది. నా నియోజకవర్గంలో పాండవుల గుట్ట చాలా హిస్టారికల్ ప్లేస్. అలాంటి మాదిరిగానే మా ఘన్‌పూర్‌లో కోట గుడులు ఉన్నాయి. మా ప్రాంతాన్ని కూడా పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేయడానికి అపారమైన అవకాశాలున్నాయి. ఆ సర్క్యూట్ ఏర్పాటులో భూపాల్‌పల్లిని కూడా నా నియోజకవర్గంలో ఉన్న చారిత్రాత్మక ప్రదేశాలకు కలపాలని మీద్వారా గౌరవ మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ ఎ. జీవన్ రెడ్డి :– అధ్యక్షా, మా దగ్గర కూడా 'సిద్దుల గుట్ట'అని చాలా ప్రముఖ గుడి ఉంది. దానికోసం ఇప్పటికే ఆరున్నర కోట్ల నిధులు మంజూరయ్యాయి. ప్రైవేటు నిధులతో కూడా ఘాట్ రోడ్డును డెవలప్ చేశాం. దానిని కూడా టూరిజం క్రింద అభివృద్ధి చేయాలని కోరుతున్నాను.

శ్రీ వి. శ్రీనివాస్ గౌడ్ :– అధ్యక్షా, వారి నియోజక వర్గాలలో అనేక రకాల కట్టడాలున్నాయి. వాటికోసం ఒక సర్క్యూట్ తయారు చేస్తున్నాం. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తరువాత అంతర్జాతీయ పర్యాటకులు దాదాపు రెట్టింపు స్థాయిలో వచ్చారని గణాంకాలు చెబుతున్నాయి. ఇటీవల భారతదేశంలో ఉన్నటువంటి ఒక సర్వేలో కూడా అంతర్జాతీయ పర్యాటకులు అత్యధికంగా తెలంగాణకు వస్తున్నారని చెప్పడం జరిగింది. కచ్చితంగా సర్క్యూట్ తయారు చేస్తాం. పాండవుల గుట్ట దగ్గర కూడా ఇప్పటికే కొన్ని నిధులు మంజూరు చేశాం. కచ్చితంగా ఆ పాండవుల గుట్ట దగ్గర కూడా పనులు పూర్తి చేసే విధంగా ప్రయత్నం చేస్తాం.

ఇదేగాకుండా గౌరవ సభ్యులు అడిగిన సిద్దుల గుట్ట దగ్గర కూడా, దానికి సంబంధించిన ప్రణాళికలు తయారు చేస్తున్నాం. తెలంగాణ ప్రాంతంలో అనేక రకాల చారిత్రాత్మకమైన కట్టడాలున్నాయి. గతంలో ఇక్కడున్నటువంటి గొప్ప వ్యక్తులను, వైతాళికులను విస్మరించడం జరిగింది. భారతదేశాన్ని పరిపాలించిన వ్యక్తి ఈ ప్రాంతంలో ఉన్నా కూడా, కనీసం ఆ ప్రాంతం వ్యక్తిని కూడా వారు గౌరవించ లేదు. ఈరోజు గౌరవ ముఖ్యమంత్రి గారు టూరిజం ఆధ్వర్యంలో పి.వి. నరసింహారావు గారు పుట్టిన ప్రాంతాన్ని కూడా అభివృద్ధి చేయడం జరుగుతున్నది. హైదరాబాద్‌లో ఒక కేబుల్ బ్రిడ్జిని కేటీఆర్ గారు నిర్మించిన తర్వాత ఎంతోమంది పర్యాటకులు వస్తున్నారు.

అలాగే హెచ్ఎండిఏ టూరిజం ఆధ్వర్యంలో కూడా హైదరాబాద్‌లోని పరిసర ప్రాంతాలైన హిమాయత్‌సాగర్, గండిపేటకు సంబంధించిన నీటిని త్రాగునీటి కోసం మనం వాడటం లేదు. ఆ ప్రాంతంలో కూడా ఒక మంచి టూరిజం స్పాట్‌గా తయారు చేయాలనే ప్రతిపాదనలు ఉన్నాయి. దానితోపాటు సిద్దుల గుట్టకు మా అధికారులను పంపించి, ప్రతి జిల్లాలో కూడా ఒక సర్క్యూట్‌గా ఏర్పాటు చేసుకుని హైదరాబాద్ కేంద్రంగా పది సర్క్యూట్‌లు పోయేటట్లు, అంతర్జాతీయ పర్యాటకులు తెలంగాణ రాష్ట్రానికి వచ్చినప్పుడు ఎయిర్‌పోర్టు నుంచే వాటి యొక్క ఫెసిలిటీస్ కలిగించాలనే ఆలోచన ఉంది. ముఖ్యమంత్రి గారు కూడా అక్కడ టూరిజానికి ఒక మంచి పాలసీని తయారు చేసినట్లయితే, పర్యాటకులను ఆకర్షించే విధంగా ఉంటుందని చెప్పడం జరిగింది. కొత్తగా ఏర్పడిన రాష్ట్రం కాబట్టి సంక్షేమ పథకాలు, తాగునీరు, సాగునీరు విషయంలో దృష్టి పెట్టినందువల్ల ఇవ్వాళ దేశానికే అన్నం పెట్టే స్థాయికి

ఎదిగామని చెప్పవచ్చు. భవిష్యత్తులో వచ్చే ఆదాయంతో కచ్చితంగా టూరిజంను అభివృద్ధి చేయాలనే ఆలోచన మన ప్రభుత్వానికి ఉంది. సభ్యులు అడిగిన వాటికి వచ్చే సంవత్సరం వరకు ఒక ప్రపోజల్ తయారు చేసి, వారికి సమాచారం అందిస్తాం. కొత్తగా ఏర్పడిన రామప్ప సర్క్యూట్‌లో కచ్చితంగా చారిత్రాత్మక ప్రదేశాలలో చేర్చి ఒక పర్యాటక ప్రాంతం లాగా వారికి అందుబాటులో ఉంచేటట్లు చేస్తాం.

శ్రీ కె. చంద్రశేఖర రావు :– అధ్యక్షా, మంత్రిగారు చాలా సఫిషియంట్‌గా చెప్పారు. ఈ సందర్భంలో గౌరవ సభ్యులందరికీ మనవి చేసేది ఏమిటంటే, తెలంగాణ చాలా ఉజ్వలమైనటువంటి చరిత్ర, సంస్కృతి, సాంప్రదాయాలు అనే ఒక గొప్ప కళలతో కూడుకున్న ప్రాంతం. దురదృష్టవశాత్తు మనం 58 సంవత్సరాలు సమైక్య ఆంధ్ర ప్రదేశ్‌లో కొనసాగే తరుణంలో తమరికి కూడా తెలియనిది కాదు అధ్యక్షా. ఆ సందర్భంలో తమరు కూడా వెళ్లారు. ఇక్కడ వారు ఏ విషయాన్ని కూడా పట్టించుకోకుండా, ప్రమోట్ చేయకుండా నెగ్లెక్ట్ చేశారు. ఇక్కడ చాలా అద్భుతమైన జలపాతాలున్నాయి. వెంకట రమణారెడ్డి గారు చెప్పినట్లుగా ఖమ్మంలో జిల్లాలో కూడా పాండవుల గుట్ట ఉంది. చాలా విశేషమైన జలపాతాలున్నాయి. అవి కాకుండా మనకు వారసత్వంలో వచ్చిన అనేక పురాతన కోటలు ఉన్నాయి. ఈ మధ్యనే పాత రాజా గారి కొడుకులు ఈ మధ్యనే నన్ను కలిసి, రాజాపేట కోట ఇస్తామని చెప్పారు. దోమకుండ కోటను కూడా మేము అప్పగిస్తాం, తీసుకోమని వారు చెప్పారు. ఇలా అనేకమైన కోటలు, గడీలు, బురుజులు ఉజ్వలమైన చారిత్రక అవశేషాలు చాలా ఉన్నాయి. రెండవది ఏమిటంటే, ఈ మధ్యనే నేను ప్రధాన మంత్రి గారితో కూడా ఈ విషయం గురించి ప్రస్తావిస్తూ, కొద్దిగా గొడవ కూడా పెట్టుకున్నాను. వారు తెలంగాణ యెడల చాలా నిర్లక్ష్య వైఖరితో ఉన్నారు. పద్మశ్రీ అవార్డు కోసం పేర్లు పంపమంటారా, పంపొద్దా? పంపి, పంపి విసిగి పోతున్నామండి. మా దగ్గర కళాకారులు లేరా, లేకపోతే మంచి విశిష్టమైన వ్యక్తులు లేరా? పద్మశ్రీ అవార్డుకు అర్హులైనటువంటి వారు ఇక్కడ లేరా? ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నారని ప్రైమ్ మినిస్టర్ గారిని, హోమ్ మినిస్టర్ గారిని ఇద్దరిని అడిగాను. లేదు, లేదు మీరు అలా చిన్నబుచ్చుకోవద్దండి, తప్పకుండా పరిశీలన చేస్తామని చెప్పారు.

రామప్ప దేవాలయమే కాదు చాలా అద్భుతమైన కట్టడాలు, మనకు పరంపరలో వచ్చినవి ఎన్నో ఉన్నాయని మనందరికి తెలుసు. అమ్మవారిని పూజించే శాక్తేయులు ఎవరైతే ఉంటారో, వారు అష్టాదశ పీఠాలలో ఉపాసన చేస్తేనే వారి ఉపాసన సంపూర్ణమవుతుంది. అమ్మవారి దయవల్ల మన దగ్గర ఆలంపూర్‌లో జోగులాంబ ఆలయం అష్టాదశ శక్తి పీఠాలలో ఒకటి ఉన్నది. సమైక్య రాష్ట్రంలో కనీసం దాన్ని కూడా ప్రచారం చేయలేదు. మొట్టమొదలు తెలంగాణ ఉద్యమం మొదలైనప్పుడు మిత్రులు నిరంజన్ రెడ్డి గారు నన్ను తీసుకొని అక్కడికి వెళ్లారు. అక్కడ దర్శనం చేసుకున్నాం. నేను చేపట్టిన ఉద్యమంలో 'జోగులాంబ టు గద్వాల్' మొట్టమొదటి పాదయాత్రగా చెప్పవచ్చు. ఆ విధంగా కృష్ణా, గోదావరి పుష్కరాల మీద కూడా నేను ఉద్యమం చేశాను. ఆ విషయం తమరికి కూడా తెలుసు. సమైక్య రాష్ట్రంలో చాలా తీవ్రమైన నిర్లక్ష్యానికి మనం గురైనాం. గౌరవ సభ్యులందరికీ నేను ఒక్కటే హామీ ఇస్తున్నాను. తెలంగాణ రాష్ట్రంలో అద్భుతమైన ప్రకృతి సౌందర్యాలు ఉన్నాయి.

11.00 ఉ. నేను పర్యాటక శాఖతో మాట్లాడం జరిగింది. నా దగ్గర పనిచేసే భూపాల్ రెడ్డి గారు దానిని పరిశీలిస్తున్నారు. విద్యుత్తు, వ్యవసాయ, త్రాగునీరు, సాగునీళ్ల విషయంలో ఇబ్బందుల్లో ఉన్నాము కాబట్టి ఎక్కువగా పర్యాటక రంగం పై దృష్టి సారించలేదు. నేను గౌరవ సభ్యులందరికీ తమ ద్వారా హామి ఇస్తున్నాను. ఉజ్వలమైనటువంటి చరిత్రకు, సాక్షి భూతంగా సన్నివేశంగా, నేను ఈరోజు పేపర్లో చదివాను. మగధ సామ్రాజ్యం ఎంత విశిష్టంగా, వైభవంగా ఉండేనో, మన శాలివాహనులది కూడా అలాగే ఉండేది. కోటిలింగాల వద్ద కూడా అలాగే ఉండేదని చెప్పి నూతన చరిత్ర పరిశోధకులు పరిశోధించి ఆ శాసనాలను వెలికి తీస్తున్నారు. ఇవన్నీ కూడా ప్రపంచానికి తెలియాల్సిన అవసరం ఉంది. వీటన్నింటి దృష్ట్యా అన్నీ జిల్లాల గౌరవ శాసన సభ్యులతో

సమగ్రమైన కమిటీ ఏర్పాటు చేసి, మంత్రిగారి ఆధ్వర్యంలో అవసరమనుకుంటే పర్యటనలు కూడా చేసి కోటలు, చారిత్రాత్మకమైన ప్రదేశాలు, దర్శనీయమైన స్థలాలు, విశిష్టమైన ప్రముఖ దేవాలయాలు వాటి యొక్క ప్రాచుర్యం ప్రపంచానికి తెలిసే విధంగా ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంటుంది. కాబట్టి, గౌరవ శాసన సభ్యులు తమ తమ ప్రాంతాలలో నిర్లక్ష్యానికి గురైనటువంటి చారిత్రాత్మకమైన ప్రదేశాలు మరియు ఇతరత ప్రదేశాల గురించి రిప్రజెంటేషన్ రూపంలో గౌరవ మంత్రిగారికి సమర్పించండి. అన్నింటిని కంపైల్ చేసుకుని, కమిటీ వేసి తెలంగాణ రాష్ట్రం ఒక దరికి వచ్చింది కాబట్టి, కచ్చితంగా పర్యాటక విషయంలో దృష్టి సారించాల్సిన అవసరం ఉంది. అదే విధంగా మొన్న కేంద్ర మంత్రిగారితో కూడా గలాట పడడం జరిగింది. ఎందుకో గానీ కేంద్ర ప్రభుత్వానికి మన రాష్ట్రం మీద దృష్టి రావడం లేదు. ఎయిర్‌స్ట్రిప్ కావాలి, దానిని మా నిధులతో మేమే నిర్మించుకుంటామని కేంద్రప్రభుత్వాన్ని అడిగితే ఆరున్నర సంవత్సరాలు గడిచిపోతున్నా ఇంకా టెక్నికల్ ఎక్జామినేషన్ అని కాలయాపన చేసున్నారు. మొన్న మంత్రిగారు మన రాష్ట్రానికి వస్తే ఇంటికి పిలిచి భోజనం కూడా పెట్టి దానిని గురించి చెప్పాము. వరంగల్‌లో టెక్స్‌టైల్ పార్కు వస్తుంది. మామునూరులో ఎయిర్‌స్ట్రిప్ వస్తే ముంబాయి, కేరళ మరియు ఇతర రాష్ట్రాల నుంచి వరంగల్‌కు రావడానికి అవకాశం ఉంది. హైదరాబాదు నుంచి వరంగల్ వెళ్లడానికి ఎయిర్‌లైన్ అవసరం లేదు. టెక్నికల్ ఎక్జామినేషన్ అని కాలయాపన చేయవద్దని కోరాము. వీటన్నింటిని దృష్టిలో పెట్టుకుని ఒక కమిటీ ఏర్పాటు చేసుకుని అవసరమైతే కేంద్ర ప్రభుత్వంతో ఒకసారి గట్టిగా మాట్లాడి ఇవన్నీ చేయించుకుందాము. ఇంత గొప్ప చారిత్రాత్మకమైన ప్రదేశం, చాలా గొప్ప అద్భుతమైన వారసత్వ సంపద ఉంది. విశేషమైన జలపాతాలు ఉన్నాయి. అద్భుతమైన అటవీ సంపద ఉంది. మాజీ ప్రధాన కార్యదర్శి, జోషి గారు కూడా చెప్పారు. కాళేశ్వరానికి మూడు టీఎంసీలు తీసుకువచ్చే కెనాల్ అద్భుతమైన అడవి గుండా 14 కి.మీ వస్తోంది. దీనికి సంబంధించిన పనులను కన్సల్‌టెన్సీకి ఇచ్చి చేపించారు. అవన్నీ కూడా భవిష్యత్తులో అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉంది. వీటన్నింటిపై దృష్టి కేంద్రీకరించి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది. గౌరవ సభ్యులు ఏ పక్షానికి చెందినవారైనా సరే వారి వారి నియోజకవర్గంలో కావచ్చు, వారి జిల్లా ప్రాంతాల్లో వారి దృష్టిలో ఉన్న అంశాలను, గొప్ప ప్రాచుర్యం ఉన్న ప్రదేశాలను, హిస్టారికల్ ప్రాధాన్యత లేదా గొప్ప దర్శనీయ, గొప్ప ప్రకృతి సౌందర్యానికి సబంధించిన విషయాలను గౌరవ మంత్రిగారికి రిప్రజెంటేషన్ రూపంలో అందజేసినట్లైతే వాటన్నింటిని కంపైల్ చేసుకుని, గౌరవ సభ్యులతో పర్యటన ఏర్పాటు చేసి దానిపై ప్రభుత్వం తప్పకుండా చర్యలు తీసుకుంటుందని నేను హామి ఇస్తున్నాను.

ప్రశ్న నెం.794(17)

సర్వశ్రీ బీరం హర్షవర్ధన్ రెడ్డి, కాలె యాదయ్య, శ్రీమతి అజ్మీరా రేఖ ఎం.ఎల్.ఏ.లు:– గౌరవనీయులైన రోడ్లు, భవనాల శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజెస్తారా:

(ఎ) తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన తరువాత రాష్ట్రంలో మంజూరు చేసిన వంతెనల సంఖ్య ఎంత?

(బి) ఇప్పటి వరకు పూర్తయిన వంతెనల సంఖ్య ఎంత;

(సి) మిగిలిన వంతెనల పనులను ఎప్పటిలోగా పూర్తి చేయడమవుతుంది;

(డి) ఇందు నిమిత్తం ఖర్చు చేస్తున్న నిధుల పరిమాణం ఎంత;

(ఇ) ఆ వివరాలేమిటి?

గౌరవనీయులైన రోడ్లు మరియు భవనాల శాఖ మంత్రి (శ్రీ వేముల ప్రశాంత్ రెడ్డి):– (ఎ) తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత, 629 వంతెనలను మంజూరు చేయడమయింది.

(బి) ఇప్పటి వరకు 372 వంతెనలు పూర్తయ్యాయి.

(సి) 257 వంతెనలు పురోగతిలో వున్నాయి. ఇవి 2022, జూన్ నాటికి పూర్తవుతాయి.

(డి) వంతెనల కోసం రూ.3050.00 కోట్లను ఖర్చు చేయడవుతున్నది.

(ఇ) వంతెనల కోసం ఖర్చు చేస్తున్న మొత్తం వివరాలను అనుబంధం–I రూపంలో సభా సమక్షంలో ఉంచడమయింది.

అనుబంధం-I

వ.నం	పథకం పేరు	తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత మంజూరు చేసిన వంతెనల సంఖ్య	పూర్తయిన వంతెనల సంఖ్య	పురోగతిలో వున్న పనుల సంఖ్య	ఖర్చు చేస్తున్న మొత్తం రూ.కోట్లలో
1	రాష్ట్ర రోడ్లు	384	263	121	2312
2	నాబార్డు	50	47	3	173
3	ఆర్‌డిపిఫ్	43	19	24	100
4	ఎల్‌డబ్ల్యుఇ	33	7	26	144
5	ప్రణాళికేతరం	119	36	83	321
	మొత్తం	629	372	257	3050

శ్రీ బీరం హర్షవర్ధన్ రెడ్డి:– అధ్యక్ష, ఉమ్మడి రాష్ట్రంలో నిర్లక్ష్యానికి గురైన రోడ్లు బ్రిడ్జిలకు సంబంధించి తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత గౌరవ ముఖ్యమంత్రి గారు ప్రత్యేకమైన దృష్టిసారించి మండల మరియు జిల్లా కేంద్రాలకు టూ లైన్ రోడ్లు, బ్రిడ్జీల నిర్మాణం చేపట్టడం చాలా అభినందనీయం. 257 వంతెనలు పురోగతిలో ఉన్నాయని చెప్పారు. అవి ఎందుకు ఆలస్యం అయ్యాయి, వాటిని ఎప్పటిలోగా పూర్తి చేస్తారు తెలియజేయాలని, అదే విధంగా అంతర్రాష్ట్ర బ్రిడ్జీల విషయం గురించి ప్రభుత్వం ఏమైన ఆలోచన చేస్తుందా, ఒకవేళ అలా ఆలోచన చేస్తే ఇతర రాష్ట్రల నుంచి ఉత్తర ప్రత్యుత్తరాలు జరిపి వ్యయం తగ్గించి బ్రిడ్జీల నిర్మాణం గురించి దృష్టి సారిస్తే తెలియజేయాలని తమరి ద్వారా గౌరవ మంత్రి గారిని కోరుతున్నాను. మా నియోజక వర్గం కొల్లాపూర్ చిరకాలవాంఛ అయిన సోమశీల, సిద్ధేశ్వరం వంతెన నిర్మాణం దిశగా ప్రత్యేక చొరవ తీసుకున్నందుకు గౌరవ ముఖ్యమంత్రిగారికి, గౌరవ మంత్రిగారికి ప్రత్యేకమైన ధన్యవాదాలు. సుమారు నలభై, యాభై సంవత్సరాల నుంచి పెండింగ్‌లో ఉన్న సమస్యను సరిష్కరించడానికి కృషి చేసి అంతరాష్ట్ర బ్రిడ్జి నిర్మాణంతోపాటు హైవే మంజూరు చేయించినందుకు వారికి ప్రత్యేక ధన్యవాదాలు. ఎప్పటిలోగా వంతెన నిర్మాణం చేపట్టి పూర్తి చేస్తారు. వెంటనే పూర్తి చేసే విధంగా కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని తమరి ద్వారా కోరుతున్నాను. అదే విధంగా మా నియోజకవర్గంలో కృష్ణా నదిపై ఉన్న జటప్రోలు దగ్గర పెద్ద వంతెన ఉన్నది. అది నాగర్‌కర్నూల్, వనపర్తి జిల్లాల వారి రాకపోకలకు చాలా కీలకమైన వంతెన. జెటప్రోలులో ఎన్నో చారిత్రాత్మకమైన ఆలయాలు, పర్యాటక ప్రాంతం అది. అక్కడున్న వంతెన చాలా బలహీనంగా ఉంది. ఆ వంతెనను రిపేరు చేస్తారా, కొత్త వంతెన నిర్మాణం చేపట్టాలని తమరి ద్వారా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.

కృష్ణానదిపై జోగులాంబ నిర్మాణం చేపట్టాలని గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను. గొందిమళ్ల దగ్గర వంతెన నిర్మాణం చేపట్టినట్లైతే కొల్లాపూర్, అచ్చంపేట, నాగర్‌కర్నూల్, నల్గొండ ప్రాంతాల నుంచి ఆలంపూర్, జోగులాంబ ఆలయాలకు పోవడానికి, కర్నూల్ పోవడానికి చాలా దగ్గర అవుతుంది కాబట్టి, దీనిపై కూడా ప్రభుత్వం దృష్టి పెట్టాలని తమరి ద్వారా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను. అదే విధంగా బ్రిడ్జి కం చెక్‌డ్యామ్ నిర్మాణం చేపట్టినట్లైతే అన్ని రకాలుగా ఉపయోగపడుతుందని కాబట్టి దానిని కూడా పరిశీలించవలసిందిగా తమరి ద్వారా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.

11.10 ఉ. **శ్రీ కాలె యాదయ్య:–** ధన్యవాదాలు అధ్యక్షా. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత భావి తరాలకు తెలిసేలా గౌరవ ముఖ్యమంత్రి గారు తీసుకున్న నిర్ణయం వల్ల అన్ని ప్రాంతాలకు సమ న్యాయం జరుగుతోంది. మూసీ, ఈసీ ఈ రెండు నదులపై బ్రిడ్జెస్ లేకపోవడంతో గతంలో మా ప్రాంత ప్రజలు అనేక ఇబ్బందులు పడిన సందర్భాలున్నాయి. ఈసీ, మూసీ నదులకు ఎక్కువ క్యాచ్‌మెంటు ఏరియా ఉండి నీళ్లు లభ్యంగా ఉన్నా గతంలో పవర్ లేకపోవడం వల్ల నీళ్లను వాడుకోలేకపోవడం జరిగింది. ముఖ్యమంత్రి గారి

దయ వల్ల మూసీ నది మీద నాలుగు బ్రిడ్జీలు మంజూరు కావడం జరిగింది. అయితే ఇంకా కొన్ని బ్రిడ్జీల అవసరం ఉంది. ముఖ్యంగా తంగెడోరు-మోకిలా మధ్య ఒకటి, నాగిరెడ్డిగూడ-కువ్వగూడ మధ్య బ్రిడ్జ్ కావాలి. నాగిరెడ్డిగూడ నుంచి కువ్వగూడ పోవాలంటే ఒకటిన్నర కిలోమీటరు దూరం ఉంటుంది. అదే శంషాబాద్ నుంచి తిరిగి పోవాలంటే 25 కిలోమీటరు అవుతుంది. దానికి రూ.5 కోట్లు మంజూరు అయ్యాయి, కానీ ఆ బ్రిడ్జ్ పనులు జరగడం లేదు. తొందరగా ఆ పనులు మొదలుపెట్టి పూర్తి చేయాలని కోరుతున్నాను. మూసీ నది మీద బ్రిడ్జీలు లేకపోవడంతో రెండు, మూడు గ్రామాల ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. మొన్న కురిసిన వానలకు వాగులు పొంగి దాటలేక మనుషులు చనిపోవడం జరిగింది. దీనికంతటికీ కారణం బ్రిడ్జీలు లేకపోవడమే. పిల్లిమడుగు-చించల్‌పేట మధ్య ఒకటి, గన్నారం-కొత్తగడి మధ్యన బ్రిడ్జీల నిర్మాణం చేపట్టాలని మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీమతి అజ్మీరా రేఖ:- అధ్యక్షా, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత, ప్రత్యేకంగా నా నియోజకవర్గానికి చాలా వరకు బ్రిడ్జీలు శాంక్షన్ అయ్యాయి. అయితే మొన్న కురిసిన వానలకు చాలా బ్రిడ్జీలు తెగిపోవడం జరిగింది. వాయిపేట మండలంలో ఇంద్రవెల్లి నుంచి సిరికొండ వెళ్లే దస్నాపూర్ గ్రామ పంచాయతీలో బ్రిడ్జ్ తెగిపోయి ఒక మహిళ పడిపోవడం జరిగింది. రెండెన వాగు కూడా ఈ మూడు రోజుల్లో కురిపిన వర్షాలకు తెగిపోయింది. అటూ ఇటూ రాకపోకలు ఆగిపోయి దాదాపు 18 గ్రామాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. నా నియోజకవర్గంలో ఈరోజు వరకు ఎన్ని బ్రిడ్జీలు పూర్తి అయ్యాయి, ఇంకా కొన్ని బ్రిడ్జీలు శాంక్షన్ కాలేదు, వీటన్నింటి వివరాలు చెప్పాలని మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ చిన్నం దుర్గయ్య:- అధ్యక్షా, మా నియోజకవర్గంలో 2017లో ఒక బ్రిడ్జ్‌ను శాంక్షన్ చేయడం జరిగింది. ఒక్క వేమనపల్లి మండలానికి మాత్రమే పోయే దారి అది. రూ.8 కోట్లు ఖర్చు పెట్టి ఆ బ్రిడ్జ్ నిర్మాణం చేశారు. అటూ, ఇటూ అప్రోచ్ రోడ్లు వేయలేదు. అంచనాలు తయారు చేసే సమయంలోనే బ్రిడ్జ్ మరియు అప్రోచ్ రోడ్లు, రెండూ కలిపి అంచనాలు తయారు చేసినప్పుడే అది సంపూర్ణం అవుతుంది. అటూ, ఇటూ అప్రోచ్ లేక వేమనపల్లి మండలంలోని 70 గ్రామాల ప్రజలు ప్రయాణ మరియు రవాణ సౌకర్యం లేక చాలా ఇబ్బందులు పడుతున్నారు. కాబట్టి ఎప్పటిలోగా ఆ పనులు పూర్తి చేస్తారో చెప్పాలని మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ వేముల ప్రశాంత్ రెడ్డి:- అధ్యక్షా, గౌరవ సభ్యులు బీరం హర్షవర్ధన్ రెడ్డి, కాలె యాదయ్య, అజ్మీరా రేఖా నాయక్, దుర్గం చిన్నయ్య గార్లు మాట్లాడుతూ, వారి వారి నియోజకవర్గాలకు సంబంధించిన బ్రిడ్జ్‌ల విషయం అడుగుతూ, తెలంగాణ రాష్ట్రప్రభుత్వం వచ్చిన తర్వాత గౌరవ ముఖ్యమంత్రి శ్రీ కెసిఆర్ గారి నాయకత్వంలో అనేక బ్రిడ్జెస్ వారందరి నియోజకవర్గాలలో వచ్చాయని చెప్పడం జరిగింది. వారికి ధన్యవాదాలు.

మనందరికీ తెలుసు, కోట్ల రూపాయలు ఖర్చు చేసి ఒక వంద కిలోమీటర్ల రోడ్డు వేసినా ఆ రోడ్డు మధ్యలో ఒక చిన్న వాగు ఉన్నా, వంక ఉన్నా, ఒక చిన్న స్ట్రీమ్ ఉన్నా దాని మీద సరైన బ్రిడ్జ్ లేకపోతే ఆ వంద కోట్లు నిరుపయోగంగా మారిపోతాయి. నదులపై, వాగులపై, వంకలపై బ్రిడ్జెస్ కట్టడం వల్ల దూరం తగ్గి ప్రజలకు చాలా మేలు కలుగుతుంది. ఇంతకు ముందు గౌరవ సభ్యులు కాలె యాదయ్య గారు అన్నారు, ఒకవేళ వారు చెప్పిన ప్రాంతంలో బ్రిడ్జ్ కట్టకపోతే ఒకటిన్నర కిలోమీటరుకు బదులు ప్రజలు 25 కిలోమీటర్లు తిరిగి పోవలసి ఉంటుందన్నారు. అలాగే నదులపై బ్రిడ్జెస్ లేక రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలు పడుతున్న ఇబ్బందులను గౌరవ ముఖ్యమంత్రి గారు గమనంలోకి తీసుకొని, తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత రాష్ట్రంలో అనేక కొత్త బ్రిడ్జెస్ నిర్మాణం చేపట్టాలని నిర్ణయం తీసుకున్నారు. ఈ ఆరు సంవత్సరాల కాలంలో రూ. 3050 కోట్లు మంజూరు చేసి రాష్ట్రంలో దాదాపు 629 కొత్త బ్రిడ్జీల నిర్మాణ పనులు మొదలుపెట్టాం. దాంట్లో స్టేట్ రోడ్స్ డిపార్టుమెంటు తరపున 384 కొత్త బ్రిడ్జెస్, నాబార్డు నుంచి 50 కొత్త బ్రిడ్జెస్, ఆర్‌డిఎఫ్ నుంచి 43 కొత్త బ్రిడ్జెస్, ఎల్ఎఫ్‌బి లో 33 కొత్త బ్రిడ్జెస్, ఆర్ అండ్ బి నాన్ ప్లాన్ నుంచి 119 కొత్త బ్రిడ్జెస్.. మొత్తం 629 కొత్త బ్రిడ్జెస్

నిర్మాణానికి రూ.3050 కోట్లు శాంక్షన్ చేశాం. Out of 629 new bridges, 372 పూర్తి అయ్యాయి. ఈ ఆరు నెలల కాలంలో వాటికి రూ.1539 కోట్లు ఖర్చు చేయడం జరిగింది. ఇంకొక 257 బ్రిడ్జీల నిర్మాణ పనులు నడుస్తున్నాయి. ఇందులో చాలా వరకు గత సంవత్సరం టేకప్ చేసినవే ఉన్నాయి. 257 బ్రిడ్జీల నిర్మాణ పనులు ఎప్పటిలోగా పూర్తి చేస్తారని హర్షవర్ధన్ రెడ్డి గారు అడిగారు. జూన్, 2022 వరకు ఈ కొత్త బ్రిడ్జెస్ నిర్మాణ పనులు పూర్తి అవుతాయని తెలియజేస్తున్నాను. వారి నియోజకవర్గంలో కృష్ణా నదిపై సోమశిల దగ్గర ఉన్న బ్రిడ్జ్ నిర్మాణం ఏమైందని కూడా అడిగారు. అధ్యక్షా, ఇక్కడ చెప్పక తప్పదు. గౌరవ సభ్యులు బీరం హర్షవర్ధన్‌రెడ్డి గారు శాసనసభ్యులుగా ఎన్నికైన తొలినాళ్ల నుంచి ఈ బ్రిడ్జ్‌పై అనేకసార్లు గౌరవ ముఖ్యమంత్రి గారికి రెప్రజెంటేషన్స్ ఇవ్వడం జరిగింది. గౌరవ ముఖ్యమంత్రి గారు కూడా నేషనల్ హైవేస్ అథారిటీకి, సంబంధిత కేంద్ర మంత్రివర్యులు నితిన్ గడ్కరీ గారికి ఈ బ్రిడ్జ్‌కి సంబంధించి పలుమార్లు రెప్రజెంటేషన్స్ ఇచ్చారు. నన్ను కూడా పంపించారు. నేను కూడా స్వయంగా వెళ్లి కేంద్ర మంత్రివర్యులు నితిన్ గడ్కరీ గారిని కలిసి అనేకసార్లు రిక్వెస్ట్ చేయడం జరిగింది. మా రిక్వెస్టును మన్నించి కేంద్ర మంత్రివర్యులు మరియు నేషనల్ హైవేస్ అథారిటీ కలిసి మన తెలంగాణ రాష్ట్రంలోని కల్వకుర్తి, నాగర్‌కర్నూల్, కొల్లాపూర్ నుంచి కృష్ణానదిపై సోమశిల బ్రిడ్జ్ ద్వారా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని నంద్యాల వరకు మొత్తం 170 కిలోమీటర్ల పొడవు కల నేషనల్ హైవే నెంబర్ 167 ని నోటిఫై చేశారు. వారికి మన రాష్ట్ర ప్రభుత్వం తరపున ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. మంత్రివర్యులు శ్రీనివాస్‌గౌడ్ గారు కూడా దీని గురించి నాతోబాటు చాలాసార్లు ఢిల్లీకి వచ్చి కేంద్ర మంత్రివర్యులకు రెప్రజెంట్ చేయడం జరిగింది. దీన్ని టూ లైన్ రోడ్ విత్ షోల్డర్స్ .. అంటే పది మీటర్లు వెడల్పు గల రెండు లైన్ల రోడ్డుగా డెవలప్ చేయాలని, తెలంగాణ ప్రాంతంలోని 85 కిలోమీటర్ల రోడ్డుకి రూ.600 కోట్లు, అలాగే సోమశిల బ్రిడ్జ్‌కి రూ.600 కోట్లు తెలంగాణ ఇయర్ ప్లాన్‌లో వారు అలాట్ చేయడం జరిగింది. దీనికి సంబంధించిన సర్వే జరుగుతోంది. టిపిఎఫ్ ప్రైవేటు లిమిటెడ్ అనే ఒక కన్సల్టెంట్ అపాయింట్ అయ్యారు. వాళ్లు సర్వే చేస్తున్నారు, అలైన్‌మెంటు కూడా చేస్తున్నారు. ఒక నెలలో అలైన్‌మెంటు పూర్తి చేస్తామని చెప్పారు. ఇదంతా స్టేట్ ఆర్ అండ్ బి డిపార్టుమెంటు ఎగ్జిక్యూట్ చేస్తుంటుంది. అలైన్‌మెంటు ఫైనల్ అయిన తర్వాత డీటెయిల్డ్ ప్రాజెక్టు పూర్తి చేయవలసి ఉంటుంది. డిపిఆర్ తయారు చేయడానికి నాలుగైదు నెలల సమయం పడుతుంది. దాని తర్వాత భూసేకరణ, టెండర్ ప్రాసెస్‌కి మూడు నాలుగు నెలలు పడుతుంది. ఏదేమైనా సరే తొమ్మిది నెలల లోపు ఈపనులు మొదలుపెట్టి ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని కొల్లాపూర్ ప్రాంత ప్రజల చిరకాల వాంఛ అయిన ఈ సోమశిల బ్రిడ్జ్ నిర్మాణం తొమ్మిది నెలలో మొదలుపెడతామని తమరి ద్వారా గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను.

అలాగే కృష్ణా నదిపై వంతెన దెబ్బతిన్నదని వారు చెప్పారు. వెంటనే దాన్ని చెక్ చేయించి బాగు చేయిస్తాం. జోగులాంబ వంతెన కూడా కావాలని అన్నారు. ఆ విషయాన్ని ప్రభుత్వం పరిశీలనలో పెడుతుంది. బ్రిడ్జ్ కమ్ చెక్‌డ్యాముల గురించి కూడా హర్షవర్ధన్‌రెడ్డి గారు అడిగారు. ఇదొక ఇన్నోవేటివ్ ఐడియా. రాష్ట్రంలో ఇప్పటి వరకు ఎప్పుడూ జరగలేదు. సపరేటుగా చెక్‌డ్యాములు కట్టి ఖర్చు ఎక్కువ చేసుకోవడానికి బదులు ఎక్కడైతే వాగులు వంకల మీద బ్రిడ్జీలు వస్తాయో అక్కడ బ్రిడ్జీలతోబాటు చెక్‌డ్యాములను కూడా నిర్మిస్తే అక్కడ నీరు నిలిచి చుట్టుప్రక్కల భూగర్భ జలాలు పెరిగే విధంగా ఒక ఇన్నోవేటివ్ ఐడియాను తీసుకున్నారు. 1084 బ్రిడ్జ్ కమ్ చెక్‌డ్యాములను రాష్ట్రంలో తీసుకున్నారు, అందులో ఇప్పటి వరకు 130 పూర్తి అయ్యాయని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

గౌరవ సభ్యులు శ్రీ కాలె యాదయ్య గారు మాట్లాడుతూ, తమ ప్రాంతంలోని మూసీ, ఈసీ నదులపై ప్రభుత్వం ఇప్పటికే నాలుగు బ్రిడ్జీలను మంజూరు చేసిందని చెప్పారు, అయితే ఇంకా కావాలని అడిగారు. తప్పకుండా ఎక్కడెక్కడైతే అవసరముందో అక్కడక్కడ సర్వే చేయించి ఆ పనులను కూడా పరిశీలిస్తాం. వారికేమీ ఇబ్బంది లేకుండా చేస్తామని తమరి ద్వారా మనవి చేస్తున్నాను.

11.20 ఉ. సభ్యురాలు రేఖా నాయక్ గారు కూడా వారి నియోజకవర్గంలో ఇంకా కొత్త బ్రిడ్జీలు కావాలని అడిగారు. తప్పకుండా వారితో ఒక సమావేశాన్ని ఏర్పాటు చేసుకొని ఎక్కడెక్కడ బ్రిడ్జీలు అవసరమనేది సర్వే చేయించి దానికి సంబంధించిన పూర్తి వివరాలను తెప్పించుకుంటాము. అలాగే సభ్యులు దుర్గం చిన్నయ్య గారు మాట్లాడుతూ వేములపల్లి మండలంలో ఉన్న బ్రిడ్జీకి అప్రోచ్ రోడ్డు లేదని చెప్పారు. వారు బాధ వ్యక్తం చేయడమనేది వాస్తవమే. ఎందుకంటే బ్రిడ్జీకి అప్రోచ్ రోడ్డు లేకపోతే లాభం ఉండదు. కాబట్టి వెంటనే మా డిపార్టుమెంటు ద్వారా అప్రోచ్ రోడ్డుకు సంబంధించి అంచనాలు తెప్పించుకొని తొందరలోనే ఆ పనులు పూర్తి చేస్తామని తమరి ద్వారా దుర్గం చిన్నయ్య గారికి మనవిచేస్తున్నాను.

ప్రశ్న నెం. 791(18)

శ్రీ అంజయ్య ఎల్గమోని, ఎమ్మెల్యే:- గౌరవనీయులైన కార్మిక, ఉపాధి, ఫ్యాక్టరీలు మరియు నైపుణ్యాభివృద్ధి శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

(అ) జె.పి దర్గా నిధులతో నిర్వహిస్తున్న ఐ.టి.ఐను మహబూబ్‌నగర్ నుండి షాద్‌నగర్‌కు మార్చే ప్రతిపాదన ఏదైనా ఉందా;

(ఆ) అయితే, ఈ విషయంలో తీసుకుంటున్న చర్యలేమిటి?

కార్మిక, ఉపాధి, ఫ్యాక్టరీలు మరియు నైపుణ్యాభివృద్ధి శాఖ మంత్రి (శ్రీ సి.హెచ్.మల్లారెడ్డి) సమాధానం:- (అ) లేదండీ

(ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ వై. అంజయ్య:- అధ్యక్షా, నేను అడిగింది జె.పి దర్గా నిధులతో నడుస్తున్న ఐ.టి.ఐ కళాశాల మొదట మహబూబ్‌నగర్ జిల్లా పరిధిలోకి వచ్చేది. ఇప్పుడు అది రంగారెడ్డి జిల్లా పరిధిలోకి వస్తున్నది. కాబట్టి ఆ ఐ.టి.ఐ కళాశాలను షాద్‌నగర్‌కు మార్చే ప్రతిపాదన ఏమైనా ఉన్నదా అంటే మంత్రిగారి సమాధానంలో లేదు, ఈ ప్రశ్న ఉత్పన్నం కాదని చెప్పారు. ఎందువల్ల ప్రశ్న ఉత్పన్నం కాదనేది మంత్రిగారు చెప్పలేదు. ఎందుకంటే మా ప్రాంతంలోని జె.పి దర్గా చుట్టుపక్కల నివశించే గిరిజనులు, దుకాణదారుల వల్ల నిధులు సమకూరుతుంటే వారి పిల్లలు చదువుకోవడానికి ఈ ఐ.టి.ఐ కళాశాల ఉపయోగపడాలి. మా ప్రాంతంలో చాలా పరిశ్రమలు ఉన్నందున ఐ.టి.ఐ కళాశాలను మహబూబ్‌నగర్ పరిధి నుంచి షాద్‌నగర్ పరిధిలోకి మార్చమంటే మంత్రిగారికి దాంట్లో ఉన్న ఇబ్బందేమిటనేది చెప్పడం లేదు. నేను పబ్లిక్ రెప్రజెంటేటివ్‌గా మా ప్రాంత వాసులు అడుగుతున్నారు కాబట్టి నేను ప్రత్యేకంగా ఈ ప్రశ్నను సభలో లేవనెత్తడం జరిగింది. గతంలో కూడా గౌరవ మంత్రిగారికి సదరు విషయమై లేఖ కూడా ఇచ్చినప్పటికీ దాని గురించి ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారనేది చెప్పలేదు, చెబితే బాగుండేది.

శ్రీ సి.హెచ్.మల్లారెడ్డి:- అధ్యక్షా, సభ్యులు అంజయ్య గారు జె.పి.దర్గా నిధులతో నిర్వహిస్తున్న ఐ.టి.ఐ కళాశాలను షాద్‌నగర్‌కు మార్చే ప్రతిపాదన ఉన్నదా అని అడిగారు. అది గతంలో మహబూబ్‌నగర్ జిల్లా పరిధిలోకి వచ్చేది. ఇప్పుడు రంగారెడ్డి జిల్లా పరిధిలోకి వస్తుంది. ఈ ఐ.టి.ఐ కళాశాల అనేది ఉన్న దగ్గరే ఉన్నది. ఒక ఐ.టి.ఐ కళాశాలను షిఫ్ట్ చేయాలంటే దానికి కొన్ని మార్గదర్శకాలు ఉంటాయి. ఒకవేళ జె.పి దర్గా మేనేజ్‌మెంటు వారు ఆ మార్గదర్శకాల ప్రకారం ప్రభుత్వానికి దరఖాస్తు చేసుకుంటే తప్పకుండా దానిని పరిశీలించి చర్యలు తీసుకుంటాము.

L.A.Q. No. 820 (16)

Sri Akbaruddin Owaisi, Sri Mumtaz Ahmed Khan, Sri Mohd Moazam Khan, Sri Jaffar Hussain, Sri Syed Ahmed Pasha Quadri, Sri Ahmed Bin Abdullah Balala, Sri Kausar Mohiuddin, M.L.A's:- Will the Chief Minister be pleased to State:

(a) Whether it is fact that mosquitoes and files menace is widespread in Hyderabad City and there is an alarming increase in cases of malaria, dengue and other viral fever for the past few weeks;

(b) Whether it is also a fact that scores of people have been tested positive with the mosquito-borne virus and the number of patients with high fever is increasing in the

Government hospitals; if so, the details thereof and;

(c) The steps being taken to control this problem and also to establish the virology lab in the State?

HEALTH MEDICAL AND FAMILY WELFARE (SRI T. HARISH RAO) (DEPUTIZING SRI KALVAKUNTLA CHANDRASHEKAR RAO, HON'BLE CHIEF MINISTER):- (a) No Sir.

(b) No Sir.

(c) Doesn't arise.

However, the Government is taking regular precautionary measures to control the spread of Vector Borne Diseases. Forty three laboratories are located in the State to test for Dengue, Chikungunia & other viral fevers.

11.30
ఉ.

جناب ٹی۔ ہریش راؤ(JANAB T.HARISH RAO): شکریہ صاحب! اکبر بھائی صاحب نے جو بتایا۔۔۔

to an extent you are right. I cannot deny. But, when we compare with 2018 and 2019, the spread is less. That is what the Government wants to say. As you said, comparatively,

پچھلے سال سے تو زیادہ ہے۔ پچھلے سال کووڈ کی وجہ سے لاک ڈاؤن تھا اور لوگ گھروں میں رہنے سے ڈینگو اور ملیریا کے بہت کم کیسس سامنے آئے۔

But comparatively, when we see in the year 2018, we have 6362 cases and in the year 2019, we have 13,361 cases were reported.

اس سال کے بارے میں آپ بتا رہے تھے کہ 3,144 کیسس ہیں۔ ہمارے پاس آج کی تاریخ تک جو figure ہے، وہ 4,694 ہے۔ اس سے زیادہ بھی کیسس ہو سکتے ہیں۔ میں آپ کی بات سے متفق ہوں۔ لیکن ہم یہ بتانا چاہتے ہیں کہ بیماریاں اتنی widespread تو نہیں ہیں۔ پھر بھی حکومت کی جانب سے۔۔۔

The Government is monitoring the issue very seriously and departmental coordination is also required and very shortly we will have a coordination meeting with GHMC officers.

ڈینگو پر قابو پانے کے لئے جی ایچ ایم سی اور ہیلتھ ڈپارٹمنٹ کی جانب سے جو کچھ بھی اقدامات کرنے ہیں، ہم ایک مشترکہ پروگرام منعقد کر کے اس پر پورے طریقہ سے غور کریں گے۔ آپ یہ بھی بتا رہے تھے کہ خانگی دواخانوں کی جانب سے زیادہ وصولی کی جا رہی ہے۔

Definitely, we will review this matter and we will try to take all measures to control the private hospitals who are charging more for treating dengue disease.

ڈی ٹو ویرینٹ کے بارے میں آپ بتا رہے تھے کہ وہ یو پی میں آ رہا ہے، وہ اپنے پاس بھی کیا لمبے بخار میں لوگ مبتلا ہو رہے ہیں یا نہیں، اس تعلق سے آپ پوچھ رہے تھے۔ اس کے بارے میں بھی ہم ضرور غور کریں گے اور اس پر بھی review کر کے جو کچھ بھی کرنا ہے ہم کریں گے۔ ٹیکہ اندازی کے بارے میں بستی دواخانوں اور پی ایچ سی اسٹاف وہاں پر جا رہے ہیں لیکن پھر بھی ہم پی ایچ سیز کو مضبوط کریں گے لیکن چند اضلاع میں کیسس بہت ہی کم ہیں۔

If required, we will depute the Health Department Officers from other districts and we will take all required measures to control this.

ڈینگو کے بارے میں آروگیہ شری میں بھی cover ہوا ہے۔ خانگی دواخانوں میں ضرور ہم ان لوگوں کو بتا کر ڈینگو کے علاج کو آروگیہ شری کے تحت کرنے کے لئے۔۔۔

We will also review the private hospitals. It is there. They are doing. If any hospital is not doing, we will definitely instruct and monitor and we will tell them to do it under Aarogyasri.

SRI AKBARUDDIN OWAISI:- Hon'ble Speaker Sir, once again I would like to correct that 3144 dengue cases have been reported. It was till September 10th 2021. I do not have the latest figures. The Hon'ble Minister Saheb is kind enough to give me the latest figures, which has crossed 4000. So, this itself speaks that dengue is spreading and also about D2 cases, it has not been verified and said that it is D2. But in Fever Hospital we had two cases, one case was there last week, but they said that it was not confirmed that it was D2 case. Secondly, through you I would like to request the Hon'ble Minister Sir that kindly take some

time out to visit once the Niloufer Hospital and Fever Hospital. Many cases are coming to the Fever Hospital and Niloufer Hospital is full. There is also requirement of few staff and the Cabinet itself has said that there are 10,000 vacancies in the Health Department.

لیکن ڈینگو سے لڑنے کے لئے تھوڑے سے تقررات کرنا ضروری ہے۔ اگر آپ نیلوفر ہاسپٹل چلیں گے تو میں بھی آپ کے ساتھ آؤں گا۔ ہم نیلوفر ہاسپٹل کو بھی جائیں گے اور جا کر دیکھیں گے۔

Sir, there are some suggestions, which I would like to give is that we require medical infrastructure, especially the paediatric health care and paediatric ventilators. There is a shortage of paediatric ventilators and Respiratory Support System such as CPAP machines, ICU and high dependency bed and more testing kits for dengue and malaria are required. I hope the Hon'ble Minister Saheb would make a note and take some time out i.e. just half-an hour at Niloufer Hospital and half-an-hour at Fever Hospital. It will be very good. I thank and also say that it is there in Aarogyasri. But, I would like to bring to the kind notice of Hon'ble Minister Saheb is that many private hospitals are not admitting the Aarogyasri patients. The reason is that there are crores of rupees which are due. Now, the Aarogyasri and the Government of India's Health Care programme i.e. Ayushmanbharath is also linked. So, I would request that we need to have a wide publicity and we need to give clear cut instructions to the private hospitals not to refuse.

میں آخر میں آپ کے ذریعہ منسٹر صاحب سے مطالبہ کروں گا کہ---

Kindly release the pending amount under Aarogya Sree to private hospitals.

اگر آپ اس کو جاری نہیں کریں گے تو وہ لوگ مریضوں کو داخل نہیں کریں گے۔ شکریہ صاحب۔

శ్రీ డి. నాగేందర్ :- అధ్యక్షా, నేను మాట్లాడుతున్న అంశం డెంగ్యూకి సంబంధించినది కాకపోయినా, ఈ అంశం వైద్య శాఖకు సంబంధించినది. I want to take this opportunity since the Secretary and Department people will be available in the box. అధ్యక్షా, నేను వైద్య శాఖ మంత్రిగా ఉన్నప్పుడు ఖైరతాబాద్ నియోజకవర్గం పరిధిలో 50 పడకల ఆసుపత్రిని నిర్మించడం జరిగింది. అప్పుడు ఇన్యూరెన్స్ వారితో రెక్వెస్ట్ చేయగా తాత్కాలికంగా ఆ 50 పడకల ఆసుపత్రిని ఇవ్వడం జరిగింది. ప్రస్తుతం ఈ ఆసుపత్రి చాలా రోజుల నుండి నిర్వీర్యంగా ఉంది. దయచేసి గౌరవ మంత్రివర్యులు చొరవ తీసుకొని వెంబడే దానిని పునఃప్రారంభించేందుకు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. ఎందుకంటే, ఖైరతాబాద్ ప్రాంతంలోని సుమారు 20 బస్తీ వాసులు అంటే దాదాపు లక్షా యాభై వేల మంది అంటే, ఫస్ట్ లాన్సర్ నుండి, ఎంఎస్ మక్తా నుండి, బిఎస్ మక్తా నుండి, రాజ్‌భవన్ నుండి ఇలా చాలా ప్రాంతాల నుండి పేద ప్రజలు అధికంగా వస్తుంటారు.

جناب ٹی۔ ہریش راؤ(JANAB T.HARISH RAO): اکبر بھائی نے دواخانوں کا دورہ کرنے کے بارے میں کہا۔

Now, all the officers are here. I will instruct them to immediately go to Niloufer and Fever Hospital and review the Hospitals and take all the required measures.

فوراً آج یا کل ہمارے ڈائرکٹر آف ہیلتھ اور میڈیکل ایجوکیشن بھی جائیں گے۔ ہم بھی یہ اسمبلی سیشن ہونے کے بعد یا درمیان میں کچھ وقت نکال کر جائیں گے۔

But I will ask the senior officers to visit and take all the measures.

آپ خالی جائیدادوں کے بارے میں بتا رہے تھے۔ کچھ جائیدادوں کا notification ہو گیا اور جتنی بھی خالی جائیدادیں ہیں وہ actual vacancies نہیں ہیں۔

There are some contract/outsourcing people working. The Hon'ble Chief Minister has given instructions to all the Collectors and

Superintendents of Hospitals not to keep any single post vacant.

جب تک regular recruitment نہیں ہوجاتا تب تک temporarily فوراً وہاں پر بھرتی کرنے کیلئے ہم کلکٹرس کو تمام اختیارات دے چکے ہیں۔ وہاں پر لوگ کام کررہے ہیں۔ اگر اور بھی کچھ خالی جائیدادیں ہوں تو۔۔۔

I will instruct the Collector and Health Department officers, if at all any vacancies are there to fill them temporarily until the permanent recruitment is taken up.

آرگیہ شری کے تعلق سے بہت سارے بلنرز زیرالتواء ہونے کے بارے میں آپ نے کہا۔

In fact, today only I have reviewed the subject matter. So far Rs.4,138 crore has been paid under Arogya Sree since the formation of the State. As on today, bills to the tune of Rs.160 crore are only pending with CEO, Arogya Sree.

اس کو بھی ہم review کریں گے، جتنا جلدی ہوسکے ضرور کریں گے۔ Paediatric health care کے بارے میں بھی آپ بتا رہے تھے۔ سی ایم صاحب نے دو تین مرتبہ اس کو review کیا کیونکہ لوگ بولتے آرہے ہیں کہ مستقبل میں بچوں کو کورونا آسکتا ہے۔ اس پر review کرکے سی ایم صاحب نے 133 کروڑ روپے کی منظوری کا ایک خاص جی او چھوٹے بچوں کے لئے آئی سی یو وارڈس قائم کرنے اور وینٹی لیٹرس وغیرہ خریدنے کے لئے جاری کیا۔

Government has already sanctioned Rs.133 crores, the tender process is going on and very shortly we are going to procure this equipment.

ڈی ٹوور پینٹ کے بارے میں بھی آپ پوچھ رہے تھے۔ اس کے بارے میں ابھی تک کوئی کیس سامنے نہیں آیا۔ محکمہ پوری طرح سے آگاہ ہے۔

The Department is fully alert and they are monitoring very closely. If at all any case is reported, immediate steps and measures will be taken. గౌరవ సభ్యులు శ్రీ దానం నాగేందర్ గారు ఖైరతాబాద్ ప్రాంతంలోని 50 పడకల ఆసుపత్రి గురించి ప్రస్తావిస్తూ వెంటనే దానిని ప్రారంభించాలని కోరారు. వీలైనంత త్వరలో ఆ 50 పడకల ఆసుపత్రి పూర్తిస్థాయిలో నడిచేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటాం.

ZERO HOUR

MR. SPEAKER:- Question Hour is over. Now, Zero Hour. గౌరవ సభ్యులు ఒకే అంశం ప్రస్తావించాలని, నాలుగైదు అంశాలు ప్రస్తావించకూడదని మరొక్కసారి విజ్ఞప్తి చేస్తున్నాను. అలాగే మనకు లఘు చర్చ కూడా ఉంది, రెండు బిల్స్ కూడా ఉన్నాయి. కాబట్టి దయచేసి సమయాభావ పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని సహకరించవలసిందిగా విజ్ఞప్తి. ఇప్పుడు గౌరవ సభ్యులు శ్రీ జైపాల్ యాదవ్ గారు.

శ్రీ జి. జైపాల్ యాదవ్:- అధ్యక్షా, నేను ప్రస్తావించబోతున్న అంశం ట్రైబల్ వెల్ఫేర్‌కు సంబంధించినది. మా కల్వకుర్తి నియోజకవర్గంలో 7 మండలాలు, 2 మున్సిపల్ పట్టణాలు, 250 ఎస్టీ లంబాడి తండాలున్నాయి. అయితే ఇందులో 65 ఎస్టీ తండాలు కొత్తగా గ్రామ పంచాయతీలుగా ఏర్పడ్డాయి. గతంలో నేను ప్రభుత్వానికి విజ్ఞాపన పత్రాన్ని సమర్పించడం జరిగింది. Integrated Tribal Development క్రింద మా కల్వకుర్తి ప్రాంతాన్ని చేపట్టి ఈ 250 తాండాలకు కూడా కనీస మౌలిక సదుపాయాలు కల్పించాలని ప్రభుత్వానికి విన్నవించడం జరిగింది. అధ్యక్షా, ప్రతి మండలంలో 50 నుండి 60 తాండాల వరకు ఉన్నాయి. వాటిలో ఇప్పటికీ రావడానికి, పోవడానికి రహదారులు సరిగ్గా లేవు. అనేక వాగులు, వంపులు, గుట్టలు, కొండల మధ్య సుదూర ప్రాంతాల్లో ఉన్నాయి ఈ తాండాలు. గ్రామాలకు, పట్టణాలకు సుదూర ప్రాంతాల్లో జీవనం కొనసాగిస్తున్నారు.

11.40 ఉ. ఎక్కువ సంఖ్యలో కూలీ చేసుకునే వారు, చిన్నకారు రైతులు చాలీచాలని ఆర్థిక పరిస్థితుల్లో ఉన్నారు. అక్కడ వారికి కనీస సౌకర్యాలైన రోడ్లు, డ్రైనేజీలు, పాఠశాల భవనాలు, గ్రామ పంచాయతీ భవనాలు, కరెంటు కూడా లేదు అధ్యక్షా. తెలంగాణ రాష్ట్రంలో మా కల్వకుర్తి నియోజకవర్గంలో అధిక జనాభాతో కూడిన 250 గిరిజన, లంబాడీ తాండాలు ఉన్నాయి. ముఖ్యమంత్రిగారు మంచి మనసుతో కల్వకుర్తి

నియోజక వర్గాన్ని ఇంటిగ్రేటెడ్ ట్రైబల్ డెవలప్‌మెంట్ క్రింద ఒక పైలెట్ ప్రాజెక్టుగా తీసుకుని అక్కడ ఉన్న వారికి కనీస అవసరాలు తీర్చాలని, వారికి ప్రత్యేక బడ్జెట్‌ని కేటాయించి ప్రజలకు ఇబ్బంది లేకుండా చేయాలని తమరి ద్వారా నేను కోరుతున్నాను.

శ్రీ వి. శ్రీనివాస్ గౌడ్:- అధ్యక్షా, గౌరవ సభ్యులు జైపాల్‌యాదవ్‌గారు అడిగిన ప్రశ్నని నోట్ చేసుకున్నాను. సంబంధిత శాఖామంత్రి గారికి తగు చర్యల నిమిత్తం పంపిస్తాము.

శ్రీ వి.ఎం. అబ్రహం:- ధన్యవాదాలు అధ్యక్షా. ఆలంపూర్ నియోజకవర్గంలో ఏడు మండలాలు ఉన్నాయి. వాటిలో ఇటిక్యాల దాదాపు 30 గ్రామాలతో ఉన్న చాలా పెద్ద మండలం. ముఖ్యమంత్రిగారు చాలా జిల్లాలను, మండలాలను ఇచ్చారు. అదే ప్రకారం మాకు కూడా ఎర్రబెల్లిని మండలంగా ప్రకటించాలని అక్కడ ఉన్నటువంటి సర్పంచులు, ప్రజా ప్రతినిధులు ఒక తీర్మానం చేసి పంపించారు. కొత్త మండలం ఏర్పడినట్లయితే పరిపాలన సౌలభ్యం ఉంటుందని దాని ద్వారా ప్రజలకు మేలు కలుగుతుందని మీ ద్వారా పంచాయతీ రాజ్ మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ వి. శ్రీనివాస్ గౌడ్:- అధ్యక్షా, గౌరవ సభ్యులు అబ్రహంగారు అడిగిన ప్రశ్నని నోట్ చేసుకున్నాను. సంబంధిత శాఖామంత్రి పంచాయతీ రాజ్ శాఖ మంత్రి గారికి తగు చర్యల నిమిత్తం పంపిస్తాము.

శ్రీ రేగా కాంతారావు:- అధ్యక్షా, గిరిజన ప్రాంతంలో కొన్ని మునిసిపాలిటీలని ప్రభుత్వం ప్రకటించింది. సుమారు 17,18 సంవత్సరాలనుండి ఆ మునిసిపాలిటీలకు ఎన్నికలు నిర్వహించకుండా ఉండడం వల్ల అక్కడ అభివృద్ధికి ఆటంకం కలుగుతుంది. అక్కడ అభివృద్ధి చెందే పరిస్థితి కనిపించడం లేదు. ఒక ప్రక్క పట్టణ ప్రగతి, దానితోపాటూ పల్లె ప్రగతి అభివృద్ధిలో దూసుకుపోతున్నటువంటి సందర్భంలో గిరిజన ప్రాంతం నిర్లక్ష్యానికి గురౌవుతుందని నేను భావిస్తున్నాను. నేను ప్రధానంగా కోరేది ఏమిటంటే నా నియోజకవర్గంలో మణుగూరు మునిసిపాలిటీకి సంబంధించి సుమారు 35 వేల జనాభా ఉంటుంది. ఇక్కడ ఎన్నికలు నిర్వహించే పరిస్థితి లేదు. ఇప్పటికే 18 సంవత్సరాలు అయింది. అలాగే నా నియోజకవర్గంలో ఒక 25 వేల జనాభా ఉన్న సారపాక అనే ఊరును మునిసిపాలిటీగా ప్రకటించడం జరిగింది. సారపాకతోపాటూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో పాల్వంచ, మణుగూరు, సారపాక, భద్రాచలం, ఆసిఫాబాదు, మందమర్రిలను మునిసిపాలిటీలుగా ప్రకటించడం జరిగింది. మునిసిపాలిటీగా ప్రకటించారు గానీ ఎన్నికలను నిర్వహించడం లేదు. ఈ ప్రాంతాలు అభివృద్ధి చెందాలంటే ఎన్నికలు నిర్వహించాలి కాబట్టి, ఎన్నికలు నిర్వహించే ఆలోచన ప్రభుత్వంలో ఏమైనా ఉందా అని ప్రత్యేకించి పురపాలక శాఖ మంత్రిగారిని అడుగుతున్నాను. దానితోపాటూ మణుగూరు మునిసిపాలిటీలో మిషన్ భగీరథ ద్వారా గ్రామగ్రామానికీ నీళ్ళు ఇస్తున్నాము. బ్రహ్మాండంగా అందరూ నీళ్ళు తాగుతున్నారు. గోదావరి తలాపున ఉన్నటువంటి మణుగూరు పట్టణానికి ప్రపంచ బ్యాంకు నిధులతోని బ్రహ్మాండంగా ప్రాజెక్టుని పూర్తి చేసుకోగలిగాము. కానీ నీటిని సరఫరా చేయడానికి నల్లాలు లేకపోవడం వల్ల, ఇతర చిన్న చిన్న ఇబ్బందుల వల్ల నీరు సరఫరా చేయలేకపోతున్నాము. దానిలో ఏమన్నా నిధులు కేటాయించి ఆ పనులను పూర్తి చేసే ఆలోచన ఏమైనా ఉందా అని అడుగుతున్నాను. దానితోపాటు పారిశుద్ధ్య కార్మికులు చాలా తక్కువగా ఉండటం వల్ల మురికివాడల్లో చెత్త పేరుకుపోయి ఉంది. మునిసిపాలిటీ అని పేరుకే ప్రకటించారు కానీ అభివృద్ధిలేదు. పారిశుద్య లోపం జరుగుతుందని ప్రజలందరూ అడుగుతున్నారు. పారిశుధ్య కార్మికులను కేటాయించే అవకాశం ఏమైనా ఉందా? యుద్ధ ప్రాదిపతికన అభివృద్ధి చేయడానికి నిధులను కేటాయించే అవకాశం ఏమైనా ఉందా? ఎందుకంటే ఎన్నికలు ఉన్న దగ్గరనే నిధులను కేటాయిస్తున్నారు కాబట్టి ఇటువంటి మునిసిపాలిటీలకు నిధులు కేటాయించి అభివృద్ధి చేసే అవకాశం ఏమైనా ఉందా? వీటన్నిటికీ పురపాలక శాఖ మంత్రిగారు సమాధానం చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ వి. శ్రీనివాస్ గౌడ్:- అధ్యక్షా, గౌరవ సభ్యులు రేగా కాంతారావుగారు అడిగిన ప్రశ్నని నోట్ చేసుకున్నాను. ప్రతి

మునిసిపాలిటీకి, ప్రతి గ్రామ పంచాయతీకి ప్రతి నెలా నిధులు వస్తున్నాయి. దానిని గమనించాలని కోరుతూ, పంచాయతీ రాజ్ శాఖ మంత్రి గారికి తగు చర్యల నిమిత్తం పంపిస్తామని తెలియజేస్తున్నాను.

శ్రీ బి. కృష్ణమోహన్ రెడ్డి:- అధ్యక్షా, మా నియోజకవర్గం నేషనల్ హైవే పక్కనే ఉండటం వల్ల తరచుగా రోడ్డు ప్రమాదాలు సంభవిస్తూ ఉంటాయి. ఎప్పుడు యాక్సిడెంట్లు అయినా హైద్రాబాదులో ఉన్న నిమ్స్ ఆసుపత్రికి పంపిస్తే అక్కడ కనీస వసతులు లేవు అని మా పేషంట్లను వెనక్కి పంపడం జరుగుతుంది. అదేవిధంగా వెంటిలేటర్లు లేవు, రిపేర్లలో ఉన్నాయి అని అంటున్నారు. మేము హైవే పక్కనే ఉంటాము కాబట్టి మాకు ఈ సమస్య ఎక్కువగా ఉన్నది. నిమ్స్ ఆసుపత్రికి వెళ్ళిన పేషంటును అడ్మిట్ చేసుకోవడానికి పెద్ద పైరవీలు చేయాల్సిన పరిస్థితి ఉంటుంది. కాబట్టి వారంలో ఒక్కరోజు అయినా గౌరవ మంత్రులు నిమ్స్ ఆసుపత్రికి వెళ్ళి పరిస్థితులను చక్కదిద్దాల్సిన అవసరం ఉందని కోరుతున్నాను.

శ్రీ వి. శ్రీనివాస్ గౌడ్:- అధ్యక్షా, గౌరవ సభ్యులు కృష్ణ మోహన్ గారు అడిగిన ప్రశ్నని నోట్ చేసుకున్నాను. సంబంధిత నిమ్స్ డైరెక్టర్లకు, అధికారులకు తగు చర్యల నిమిత్తం పంపిస్తాము.

جناب اکبرالدین اویسی(JANAB AKBARUDDIN OWAISI): محترم اسپیکر صاحب! میں اس وقفہ صفر میں جو مسئلہ اٹھا رہا ہوں، یہ کوئی مسئلہ نہیں ہے بلکہ یہ ایک اعلان ہے جس کا اس ایوان میں سی ایم صاحب نے وعدہ کیا تھا۔ میں نے ایک سال پہلے ایوان اسمبلی میں ایک مسئلہ اٹھایا تھا جو شہر حیدرآباد کا بہت ہی اہم مسئلہ ہے، وہ تھا notarized documents کو registered documents کی طرح treat کرنے کا مسئلہ ہے۔ تو اس پر سی ایم صاحب نے ایوان میں اٹھ کر مجھ سے کہا تھا کہ اکبر صاحب! آپ کا مطالبہ صحیح ہے اور میں اعلان کرتا ہوں کہ جتنے بھی notarized documents ہیں، ان notarized documents کو registered documents کی طرح treat کیا جائے گا۔ وہ اعلان ہو کر دو سال سے زائد عرصہ ہو چکا ہے لیکن آج تک بھی notarized document holders نہ اپنی زمین یا اپنے گھر کو بیچ سکتے ہیں، نہ اس کا registration ہو رہا ہے اور notarized documents پر جو پانی اور لائٹ دی جا رہی تھی، اس کو بھی منقطع کیا جا رہا ہے۔ اسی طرح جو نئے گھر بن رہے ہیں، اس کے لئے لوگ notarized documents پر permission کے لئے اپلائی کر رہے ہیں تو انہیں permission بھی نہیں دیا جا رہا ہے۔ ان notarized documents میں ہبہ اور gift deed دیتے ہیں۔ میں نے اس وقت بھی کہا تھا کہ اگر پانچ برس سے ان کے پاس لائٹ اور پانی ہے اور وہ ٹیکس بھی بھر رہے ہیں تو آپ ان کو باقاعدہ کیجئے۔ سی ایم صاحب نے ایوان میں وعدہ کیا تھا جس کو اس ایوان میں سارے ممبروں نے سنا کہ ہاں ہم notarized documents کو registered documents کی طرح treat کریں گے۔ لیکن آج تک وہ کام نہیں ہوا۔ دھرانی پورٹل بننے کے بعد جتنے بھی notarized document holders ہیں وہ پریشان ہیں، نہ وہ اپنا گھر بیچ سکتے ہیں، نہ کوئی خرید سکتا ہے اور ہی نہ ان کو پانی دیا جا رہا ہے۔ ان کو نوٹس پر نوٹس مل رہی ہے۔ میں آپ کے ذریعہ کہنا چاہتا ہوں کہ جی ایچ ایم سی علاقہ میں 8 لاکھ جائیدادیں ایسی ہیں جو unassessed ہیں، ان کے پاس assessment نہیں ہیں۔ اگر ہم تین ہزار روپئے میں notarized documents کے گھروں کا assessment کر دیتے ہیں تو جی ایچ ایم سی کو تقریباً 250 کروڑ روپئے مل سکتے ہیں۔ اسی طرح رجسٹریشن کے بھی پیسے ملیں گے۔ اس کے بعد اگر آپ ان سے پراپرٹی ٹیکس لے لیں گے تو 800-900 کروڑ روپئے آپ کو پراپرٹی ٹیکس سے بھی آ سکتے ہیں۔ اگر آپ ان notarized documents کو registered documents کی طرح treat کریں گے تو اس سے آپ کو revenue بھی آئے گا۔ Notarized document holders نے بی آر ایس اسکیم میں بھی اپلائی کیا ہے، لیکن building regularization کا کام بھی pending ہے جس کو clear کرنے کی ضرورت ہے۔ پرانی عمارتیں بن کر برسوں سے کھڑی ہوئی ہیں، لوگ بی آر ایس میں اپلائی کر کے پیسے بھر دئے ہیں، لیکن آج تک وہ کام نہیں ہو رہا ہے۔ تو یہ registered documents اور building regularization دونوں اہم مسائل ہیں، notarized documents کو registered documents کی طرح treat کرنے کا جو وعدہ کیا گیا تھا، آپ اس وعدہ کو پورا کیجئے۔ اسپیکر صاحب! آپ بھی گواہ ہیں کہ آپ کی موجودگی میں اس ہاؤز میں یہ وعدہ کیا گیا تھا، لیکن اگر ہاؤز میں کئے گے وعدے وفاء نہ ہوں تو پھر کونسے وعدے وفاء ہوں گے؟ پھر اس ہاؤز کی اہمیت کیا رہے گی؟ ہماری اس ہاؤز کی dignity کیا رہے گی؟ جو اعلان ہاؤز میں ہوا، وہ آج تک بھی پورا نہیں ہوا۔ میں آپ سے درخواست کرتا ہوں کہ آپ اس کام کو کیجئے۔

శ్రీ తలసాని శ్రీనివాస్ యాదవ్:- అధ్యక్షా, గౌరవ సభ్యులు అక్బరుద్దీన్ ఒవైసీగారు చెప్పిన హైద్రాబాదులో నోటరైజ్డ్ డాక్యుమెంటు విషయంలో చాలా అంశాలు ఉన్నాయి. గత 50, 60 సంవత్సరాల నుంచి ఉన్నటువంటి సమస్య ఇది. మొన్ననే ముఖ్యమంత్రిగారు కెటిఆర్ గారి అధ్యక్షతన కేబినెట్ సబ్ కమిటీ వేశారు. వీలైనంత తొందరగా మొత్తం హైద్రాబాదు సిటీలో నోటరైజ్డే కాకుండా కొన్ని

ఎం.సి.హెచ్ క్వార్టర్లు గానీ, వక్ఫ్‌బోర్డు, ఎన్డోమెంట్స్ ఇలా రకరకాలు ఉన్నాయి. దీనికి సబ్ కమిటీ వేశారు. తప్పకుండా వీలైనంత తొందరగా హైదరాబాదు సిటీ ప్రజలు ఎదురుచూస్తున్న 50 సంవత్సరాల కల తప్పకుండా సాకారం కాబోతుంది.

11.50 ఉ. **శ్రీ సంద్ర వెంకట వీరయ్య:-** అధ్యక్షా, ఈ అంశం గౌరవ శాసనసభ వ్యవహారాల శాఖామాత్యులకి సంబంధించినది. తెలంగాణ వ్యాప్తంగా మొత్తం 23 వేల మంది విఆర్ఏలు ఉన్నారు. అందులో 90 శాతం మంది దళిత, గిరిజనులు ఉన్నారు. వీళ్లందరికీ కొత్త పేస్కేల్స్ వర్తింపచేయాలని గౌరవ ముఖ్యమంత్రిగారు సెప్టెంబర్ 9,2020న శాసనసభలో చెప్పడం జరిగింది. విఆర్వోల వ్యవస్థను రద్దుచేసిన తరువాత, ఈ విఆర్ఏలకు సంబంధించిన ప్రమోషన్ ఛానల్ కూడా దెబ్బ తిన్నది. వీళ్లకి పిఆర్సీతోపాటుగా, పేస్కేల్ జీవో ఇస్తారని వారు ఎదురుచూస్తున్నారు. కాబట్టి అర్హత ఆధారంగా వీరికి ప్రమోషన్స్ కూడా ఇవ్వవలసిన అవసరం ఉన్నది.

అదే విధంగా విఆర్ఏలకు రిటైర్‌మెంట్ లేదు. అరవై, డెబ్భై ఏళ్లు నిండిన తరువాత, వారు నడవలేక, మంచం పట్టి ఇబ్బంది పడుతున్నారు. కాబట్టి వారి స్థానంలో వారి వారసులకు ఆ ఉద్యోగాన్ని ఇవ్వవలసిందిగా గౌరవ ముఖ్యమంత్రిగారు శాసనసభలో నూతన రెవెన్యూ చట్టం సందర్భంగా ఇచ్చినటువంటి సానుకూల హామీని, చీఫ్ సెక్రటరీగారు తక్షణమే అమలుచేసే విధంగా తగు చర్య తీసుకుని, రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 23 వేల మంది విఆర్ఏల యొక్క సమస్యలైనటువంటి పేస్కేళ్లు, ప్రమోషను మరియు వారసత్వ ఉద్యోగాల విషయంలో చర్య తీసుకోవాలని తమరి ద్వారా గౌరవ ముఖ్యమంత్రిగారికి విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ వేముల ప్రశాంత్ రెడ్డి:- అధ్యక్షా, గౌరవ సభ్యులు ప్రస్తావించినటువంటి అంశాలను నోట్ చేసుకున్నాము. తగు చర్యలు తీసుకుంటాము.

శ్రీ మల్లు భట్టి విక్రమార్క:- అధ్యక్షా, ఇది హైదరాబాద్ నగరానికి సంబంధించినటువంటి అతి ముఖ్యమైన అంశం. హెచ్ఎండిఏ కి సంబంధించిన ఫైల్స్ అన్నీ కూడా, దాదాపు పదివేల ఫైళ్లు, పర్మిషన్స్‌కి సంబంధించినవి, సర్వర్స్‌లో ఉన్న సమాచారం మొత్తం హ్యాకింగ్‌కి గురైందని, అందువల్ల మొత్తం ఫైల్స్ మిస్ అయినాయని, కోకాపేట భూములకు సంబంధించిన సమాచారం కూడా మొత్తం హ్యాకింగ్‌కి గురైందని పత్రికల్లో పెద్ద వార్త వచ్చింది. ఇది చాలా ప్రమాదకరమైంది. ఎందుకని అంటే, ఈ కంప్యూటరైజేషన్‌లో భాగంగా అందులో పొందుపరచిన సమాచారం, ఆక్షన్స్‌కి సంబంధించినది కాని, హెచ్ఎండిఏ ఇచ్చినటువంటి పర్మిషన్స్‌కి సంబంధించిన సమాచారంగాని లేదా ధరణి పోర్టల్ ద్వారా కంప్యూటర్‌లో పొందుపరచిన సమాచారంగాని ఈ రకంగా హ్యాకింగ్‌కి గురై, సమాచారం అంతా పోతే, రాష్ట్రంలో ఉన్న రెవెన్యూ వ్యవస్థ మొత్తం గందరగోళంలో పడేటటువంటి ప్రమాదం ఉంది. ఇప్పటికే కోకాపేట ఆక్షన్‌కి సంబంధించి పలు అనుమానాలు ఉన్నాయి. ఇప్పటికే మేము కాంగ్రెస్ పార్టీ పక్షాన సిబిఐ విచారణ కొరకు రిప్రజంటేషన్ ఇచ్చాము. ఈరోజు ఆ సమాచారం అంతా మిస్ కావడం చాలా ఆందోళనకరంగా ఉంది. కాబట్టి దీనిపైన ప్రభుత్వం స్పష్టత ఇవ్వవలసిన అవసరం ఉందని తమరి ద్వారా మేము ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాము. అవసరమైతే ఈ అంశం గురించి షార్ట్ డిస్కషన్ చేపట్టవలసిందిగా మేము డిమాండ్ చేస్తున్నాము. ఇది మా కాంగ్రెస్ శాసనసభ పక్షం యొక్క అభిప్రాయం అధ్యక్షా.

శ్రీ వేముల ప్రశాంత్ రెడ్డి:- అధ్యక్షా, గౌరవ సభ్యులు ప్రస్తావించిన అంశాన్ని నోట్ చేసుకున్నాము. సంబంధిత మంత్రిగారికి విషయాన్ని తెలిపి, తగు చర్య తీసుకుంటాము.

శ్రీమతి గొంగిడి సునీత:- అధ్యక్షా, ఇటీవల కురిసిన వర్షాల వల్ల మా ఆలేరు నియోజకవర్గంలో అనేక పంచాయతీ రాజ్ మరియు ఆర్ అండ్ బి రోడ్ల మీద ఉన్న కల్వర్టులు, ఇరిగేషన్ శాఖకు చెందిన చెరువుల కట్టలు అనేకం దెబ్బతిని ఉన్నాయి. మాది కరవు పీడిత ప్రాంతం. కాబట్టి అప్పట్లో రోడ్ల కల్వర్టలతో సరిపెట్టుకున్నారు కాని, ఇప్పుడు బ్రిడ్జీలు వేస్తే తప్ప పరిస్కారం దొరికే పరిస్థితి లేదు. వరద నష్టం క్రింద నిధులు వెచ్చించి మా నియోజకవర్గంలో అభివృద్ధి పనులు చేపట్టాలని పంచాయతీ రాజ్, ఆర్ అండ్ బి మరియు ఇరిగేషన్ శాఖామాత్యులను తమరి ద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను. భారీ

వర్షాల వల్ల చెరువుల్లో నీళ్లు కల్వర్టుల మీదుగా పోతున్న సందర్భంలో, మోపెడ్ మీద వెళుతున్న ఇద్దరు అమ్మాయిలు గతంలో నీటిలో కొట్టుకుపోయిన సందర్భం కూడా తమకు తెలుసు. ఇద్దరు ఆడపిల్లలను మనం కోల్పోయాము. అక్కడ ఇంత విషాదకర పరిస్థితి నెలకొంది కాబట్టి, భవిష్యత్తులో ఇటువంటి సంఘటనలు జరగకుండా ఉండాలంటే ఈ కల్వర్టుల స్థానంలో బ్రిడ్జిలను నిర్మించే విధంగా చర్యలు చేపట్టాలని సంబంధిత శాఖల మంత్రులను తమరి ద్వారా కోరుతున్నాను.

శ్రీ వేముల ప్రశాంత్ రెడ్డి:- అధ్యక్షా, గౌరవ సభ్యురాలు ప్రస్తావించినటువంటి అంశాన్ని నోట్ చేసుకున్నాము. తగు చర్య తీసుకుంటాము.

శ్రీ కె. మాణిక్‌రావు:- నా నియోజకవర్గంలో ఉన్న చెరుకు రైతుల బర్నింగ్ ఇష్యూ అధ్యక్షా. జహీరాబాద్ నియోజకవర్గంలో గతంలో ఎన్ఎస్ఎఫ్ షుగర్ ఫ్యాక్టరీ ఉండేది. గత ప్రభుత్వాలు దానిని 2002లో అమ్మివేయడం జరిగింది. దానిని కొనుగోలు చేసిన ప్రైవేటు యాజమాన్యం మరొకరికి, వారు మరొకరికి అమ్మడం జరిగింది. ఇప్పుడున్న ట్రైడెంట్ షుగర్ ఫ్యాక్టరీ యాజమాన్యం వారు రైతుల దగ్గర 2019-20వ సంవత్సరానికి చెరుకు కొనుగోలు చేసి, డబ్బులు ఇవ్వకపోతే మా జిల్లా మంత్రివర్యులు గౌరవ హరీష్‌రావు గారు చొరవ తీసుకుని, ఆ బిల్లులను ఇప్పించడం జరిగింది. 2020-21 సీజన్‌లో గానుగ ఆడలేదు. ఈ సీజన్‌లో కూడా గానుగ ఆడే పరిస్థితి లేదు. అప్పుడు మరల గౌరవ మంత్రివర్యులు శ్రీ హరీష్‌రావు గారు చొరవ తీసుకుని, ప్రత్యామ్నాయం ఏర్పాటు చేయడం జరిగింది. మా ప్రాంతంలో చెరుకు పంట బాగా ఎక్కువగా ఉంది. కాబట్టి మా చెరుకు రైతులకు రవాణా సౌకర్యం కల్పించి, టోల్ మినహాయింపు కూడా ఇప్పిస్తే బాగుంటుందని విజ్ఞప్తి చేస్తూ, అలాగే రాబోయే సీజన్‌కి కొత్త ఫ్యాక్టరీని నిర్మించవలసిందిగా గౌరవ మంత్రిగారిని తమరి ద్వారా కోరుతున్నాను.

శ్రీ వేముల ప్రశాంత్ రెడ్డి:- అధ్యక్షా, గౌరవ సభ్యులు ప్రస్తావించిన అంశాన్ని నోట్ చేసుకున్నాము. తగు చర్య తీసుకుంటాము.

12.00 మ. (పాయింట్ ఆఫ్ ఆర్డర్ అంశం మాట్లాడడానికి గౌరవ సభ్యులు శ్రీ డి. శ్రీధర్ బాబుగారు అడిగారు)

శ్రీ జి. సాయన్న:- అధ్యక్షా, సికింద్రాబాదు కంటోన్మెంట్ ప్రాంతం రక్షణ శాఖ ఆధ్వర్యంలో ఉండడం వలన నగరం నడిబొడ్డున ఉన్న మల్కాజ్‌గిరి, ఆల్వాల్, కూకట్‌పల్లి వంటి ప్రాంతాలకు వసతులు లేక అక్కడి ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారు. సికింద్రాబాదు కంటోన్మెంట్ బోర్డు ఏరియా రక్షణ శాఖ ఆధ్వర్యంలో ఉండడం వలన రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న అనేక సౌకర్యాలు లభించడంలేదు. కాబట్టి, ఆ ప్రాంతాన్ని రక్షణ శాఖ నుండి తీసేసి జిహెచ్ఎమ్‌సి ప్రాంతానికి పూర్తిగా బదలాయించాలని చాలా మంది కోరుకుంటున్నారు. ఈ సమస్యకు సంబంధించిన ఫైల్ 1999 సంవత్సరంలో కదిలింది. కంటోన్మెంట్ బోర్డుకు ప్రతి సంవత్సరం వచ్చే సర్వీసు ఛార్జీలు రూ.650 కోట్లు రావాల్సి ఉంది. బీద ప్రజలు ఉన్న కంటోన్మెంట్ ప్రాంతంలో ఏ రకమైన అభివృద్ధి కార్యక్రమాలు జరగకుండా కుంటు పడుతున్నాయి. నా నియోజకవర్గంలో 70 శాంత కంటోన్మెంట్ బోర్డు ఏరియా ఉంది. 30 శాతం జిహెచ్ఎమ్‌సి ప్రాంతంలో ఉంది. జిహెచ్ఎమ్‌సి ప్రాంతంలోని ప్రజలకు అన్ని సౌకర్యాలు లభిస్తున్నాయి. కంటోన్మెంట్ ప్రాంతంలోని ప్రజలకు సౌకర్యాలు లభించడంలేదు. అక్కడ ఇప్పటికీ చిన్న కమేలా, పెద్ద కమేలా, 108 బజారు వంటి స్లమ్ ఏరియాలు ఉన్నాయి. అక్కడ ఒక చిన్న బాత్రూం కూలిపోతే మరల నిర్మించుకోకుండా మిలిటరీ వాళ్లు అడ్డంకులు పెడుతున్నారు. సొంతంగా ప్రైవేటు స్థలం ఉన్నప్పటికీ మంచి బంగ్లా కట్టుకుందామంటే అనేక ఆంక్షలను విధిస్తున్నారు. 62 కంటోన్మెంట్ బోర్డుల్లో సికింద్రాబాదు కంటోన్మెంట్ బోర్డు చాలా పెద్దది. అన్ని అవసరాలు అందరితో సమానంగా వారికి రావడానికి ప్రజల కోరికను గౌరవ ముఖ్యమంత్రిగారికి తమరి ద్వారా విన్నవిస్తున్నాను. మొన్ననే మున్సిపల్ శాఖామాత్యులు కూడా దానిని గురించి స్పందించారు. ఇది మంచి ఉపాయమని ట్వీట్ చేశారు. ఇది చాలా సంవత్సరాల నుండి ఉన్న సమస్య కాబట్టి, భవిష్యత్తులో ఈ ప్రాంతాన్ని మర్జ్ చేసే అంశాన్ని రక్షణ

శాఖ మరియు ప్రధాన మంత్రిగారితో గౌరవ ముఖ్యమంత్రిగారు మాట్లాడాలని కోరుతున్నాను.

శ్రీ సి.హెచ్.మల్లారెడ్డి :- అధ్యక్షా, గౌరవ శాసనసభ్యులు సాయన్న గారు అడిగిన ప్రశ్న చాలా మంచిది. గతంలో నేను ఎంపీగా, డిఫెన్స్ కమిటీలో మెంబర్‌గా పని చేశాను. ఆ ప్రాంతం కేంద్ర ప్రభుత్వ పరిపాలనలో ఉంది. డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు ఇంకా మిగిలిన కార్యక్రమాలను రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్నది. కానీ, కేంద్ర ప్రభుత్వం నుండి రావాల్సిన పథకాలు కొన్ని రావడంలేదు. తప్పకుండా ఈ అంశాన్ని నోట్ చేసుకుని సంబంధిత మంత్రిగారి దృష్టికి తీసుకువెళతానని తెలియజేస్తున్నాను.

శ్రీ ఎమ్. రఘునందన్ రావు:- అధ్యక్షా, దుబ్బాక శాసనసభ నియోజకవర్గంలో మల్లన్నసాగర్ ప్రాజెక్టు పేరిట ఒక ప్రాజెక్టును నిర్మించడం జరిగింది. ఇటీవలి కాలంలో 90 శాతం ప్రాజెక్టు పనులు పూర్తి అయ్యాయని అందులో నీళ్లు నింపే ప్రక్రియను కూడా ప్రారంభించారు. నేను దీనిని స్వాగతిస్తూనే, గత శాసనసభ బడ్జెట్ సమావేశాల్లో రోడ్ల గురించి కొన్ని విషయాలను గౌరవ రోడ్లు, భవనాల శాఖ మంత్రి మరియు పంచాయతీ రాజ్‌శాఖ మంత్రిగారి దృష్టికి తీసుకువెళ్లడం జరిగింది. ప్రాజెక్టు నిర్మాణం పేరిట 50 నుండి 100 టన్నుల సామర్థ్యం కలిగిన లారీలు నిర్మాణాల కట్టడాలకు సంబంధించిన మట్టి మరియు ఇతర మెటీరియల్ తరలించే ప్రక్రియలో భాగంగా దుబ్బాక శాసనసభ నియోజకవర్గ పరిధిలో ఉన్నటువంటి తొగుట, దౌల్‌దొడ్డి, దౌల్తాబాదు, రాయపోల్, చేగుంట, దుబ్బాక మండలాల్లో ఉన్నటువంటి రోడ్లలో నూటికి తొంభైతొమ్మిది శాతం రోడ్లు ధ్వంసమైపోయాయి. తారు రోడ్డు అనేది కనపడకుండా మొత్తం మట్టి రోడ్డులాగా తేలిపోయాయి.

ఈ ప్రాజెక్టు నిర్మాణంలో కాంట్రాక్టర్ల నుండి 12వందల కోట్ల రూపాయల నుండి 15వందల కోట్ల రూపాయలు మైనింగ్ సెస్ కింద రాష్ట్ర ప్రభుత్వానికి ఆదాయం వచ్చింది. అందులో నుండి 25 శాతం నిధులను మా నియోజకవర్గ పరిధిలో ఉన్న రోడ్లకు కేటాయించి, రోడ్లను తిరిగి పునరుద్ధరించమని గత బడ్జెట్ సమావేశాల్లో మంత్రిగారికి విన్నవించడం జరిగింది. మూలిగే నక్క మీద తాటిపండు పడ్డట్టు, రోడ్లన్నీ మట్టి కొట్టుకుపోయే ప్రస్తుత పరిస్థితుల్లో ఇటీవల కురిసిన వర్షాల వలన మొత్తానికే రోడ్లు కనబడకుండా పోయి గుంతలు కనపడే పరిస్థితులు వచ్చాయి. కారులో వెళుతున్నప్పుడు సెకండ్ గేర్, థర్డ్ గేర్ తప్ప ఫోర్త్ గేర్ వేసే పరిస్థితి లేదు. తమరి ద్వారా సంబంధిత మంత్రిగారికి నా సబ్మిషన్ ఏమంటే, ప్రభుత్వానికి సెస్ రూపంలో వచ్చిన 15 వందల కోట్ల రూపాయల్లో 5 వందల కోట్లు నా నియోజకవర్గ పరిధిలో ఉన్న రోడ్లకి కేటాయిస్తే బాగుంటుంది. ఎందుకంటే పది టన్నుల సామర్థ్యం కలిగిన రోడ్ల మీద 50 టన్నులు, 100 టన్నుల సామర్థ్యం కలిగిన లారీలు నడవడం వలన ఇబ్బందులు వస్తున్నాయి. పంచాయతీ రాజ్‌శాఖ మంత్రిగారు, రోడ్లు భవనాల శాఖ మంత్రిగారు ఇరిగేషన్ శాఖ మంత్రిగారితో మా దుబ్బాక శాసనసభ నియోజకవర్గంలో ఈ నెల రోజుల్లో ఒక సమీక్ష జరిపి ప్రాజెక్టు ద్వారా వచ్చిన రూ.15వందల కోట్ల మైనింగ్ సెస్‌లో నుండి 25 శాతం నుండి 30 శాతాన్ని మా నియోజకవర్గానికి ఇచ్చి రోడ్లు బాగు చేయించాలని తమరి ద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను. గత సమావేశాల్లో కూడా గౌరవ మంత్రిగారు నోట్ చేసుకున్నామని చెప్పారు. కానీ, ఇప్పటి వరకు ఒక్క సమీక్షా సమావేశాన్ని కూడా నిర్వహించలేదు. వారి బిజీ వారికి ఉంటుంది. మొన్న రోడ్లు భవనాల శాఖ మంత్రిగారి ఊరికి మంచిగా ఫోర్‌లేన్ రోడ్లు వేయించారు. అవి చూశాము. వారి ఊరును అభివృద్ధిపథంలోకి తీసుకువెళ్లడాన్ని మేము స్వాగతిస్తూ, మా ఊరికి కూడా రోడ్లు వేయించమని రోడ్లు భవనాల శాఖ మంత్రిగారికి విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ వేముల ప్రశాంత్ రెడ్డి :- అధ్యక్షా, గౌరవ సభ్యులు రఘునందన్‌రావుగారు ఆర్ అండ్ బి రోడ్లు మరియు పంచాయతీరాజ్ రోడ్ల విషయాలను ప్రస్తావించారు. నోట్ చేసుకున్నాము. తగు చర్యలు తీసుకోబడతాయి.

మిస్టర్ స్పీకర్:- దయచేసి సభ్యులు ప్రస్తావించాలనుకున్న అంశాన్ని క్లుప్తంగా ప్రస్తావించండి. ఉపన్యాసం రూపంలో జీరో అవర్‌లో చెప్తే ఎలా? మాట్లాడే సభ్యుల జాబితా ఇంత పెద్దగా పంపించారు. ఒక్కొక్కరు ఐదు

నిమిషాల సమయం మాట్లాడితే నేనెలా మెయింటెయిన్ చేయగలను? దయచేసి ప్రస్తావించే అంశాన్ని ఉపన్యాసం రూపంలో కాకుండా నూటిగా, క్లుప్తంగా అడగండి.

శ్రీ ఆత్రం సక్కు :- అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రిగారు చేపట్టిన పల్లె ప్రగతి కార్యక్రమం ద్వారా పల్లెలన్నీ పచ్చదనంగా పరిశుభ్రంగా ఉండడానికి గౌరవ సర్పంచులందరూ కష్టపడుతున్నారు. గ్రామ పంచాయతీ కార్యదర్శులు, జూనియర్ పంచాయతీ కార్యదర్శులతో బాటు కార్మికులందరూ కష్టపడుతున్నారు. వీరి ఆర్థికపరమైన మరియు సర్వీసు పరమైన సమస్యలను పరిష్కరించాలని మల్టీ పర్పస్ వర్కర్లను అదనంగా కేటాయించి చిన్న గ్రామ పంచాయతీలకు ప్రత్యేక నిధులు కేటాయించి, గ్రామ పంచాయతీల వాతావరణం పరిశుభ్రంగా, పచ్చదనంగా ఉండడం వలన ప్రజలు ఆరోగ్యంగా ఉంటున్నారు. గ్రామ పంచాయతీ సిబ్బంది యొక్క సమస్యలను పరిష్కరించి చిన్న గ్రామ పంచాయతీలకు ప్రత్యేక నిధులు కేటాయించాలని తమరి ద్వారా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ సి.హెచ్.మల్లారెడ్డి :- అధ్యక్షా, గౌరవ సభ్యులు ఆత్రం సక్కు గారు చెప్పిన అంశాన్ని నోట్ చేసుకున్నాను. తప్పకుండా సంబంధిత మంత్రిగారికి తెలియజేస్తాను.

శ్రీ ఆళ్ల వెంకటేశ్వర రెడ్డి:- అధ్యక్షా, తమరి ద్వారా ఆర్ అండ్ బి మంత్రి ప్రశాంత్ రెడ్డి గారికి కోరేదేమంటే, మా నియోజకవర్గంలోని "వర్ణి", "ముత్యాలంపల్లి" దగ్గర వాగులు కొట్టుకుపోయి రోడ్లు పాడైపోవడం వలన గత సంవత్సరం, ఈ సంవత్సరం కూడా ఇబ్బంది పడ్డాము. ఈ వాగులు కొట్టుకుపోవడం వలన 3 కిలో మీటర్ల దూరంలో ఉన్న హైవే రోడ్డును దాదాపు 30 కిలో మీటర్లు తిరిగి రావాల్సి వస్తుంది. గత సారి ఎఫ్‌టిఆర్‌లను టెంపరరీ కింద పెట్టారు. వస్తుందని చెప్పారు. కానీ రాలేదు. నా సొంత డబ్బులు 15లక్షల రూపాయలు పెట్టి చేయించాము. అది కూడా మొన్న కురిసిన వర్షాలకు పోయింది.

12.10 మ. ఇప్పటికే అధికారులు నాలుగుసార్లు వచ్చి చూసివెళ్లారు. చాలా ఇబ్బందిగా ఉన్నందున తప్పకుండా దానిని టేకప్ చేయాలని మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను. పంచాయతీ రాజ్‌కు సంబంధించి మా నియోజకవర్గంలోని చింతకుంట, నెల్లికొండి, సీతారాంపేట మధ్యలో ఉన్న చిన్న బ్రిడ్జీలో గతంలో ఒక మనిషి నీళ్లల్లో కొట్టుకెళ్లి చనిపోవడం జరిగింది. వడ్డేమాన్ వద్ద చిన్న బ్రిడ్జీ, కొమ్మెరెడ్డిపల్లి, గొడ్‌దేవ్‌పల్లి మధ్యలో వాగులో ఒక చిన్న బ్రిడ్జీ మరమత్తుల కోసం సుమారు ఆరుకోట్ల రూపాయలు ఖర్చు అవుతుంది. నేను పంచాయతీరాజ్ శాఖ మంత్రిగారిని కూడా రిక్వెస్ట్ చేస్తున్నాను. ముఖ్యమంత్రిగారు దాదాపు రూ.400 కోట్లు ఫ్లడ్ డ్యామేజ్ కోసం ఇచ్చారు కాబట్టి దీనిని తప్పకుండా టేకప్ చేయాలి. ఎందుకంటే మూడు సంవత్సరాలుగా టెంపరరీగా రిపేర్ చేస్తున్నప్పటికీ అవి మళ్లీ పాడవుతున్నాయి. సిడిఎఫ్ లేక ఇబ్బందిపడిన మాట వాస్తవం కాబట్టి దీని మీద దృష్టి కేంద్రీకరించవలసిందిగా వేముల ప్రశాంత్‌రెడ్డిగారిని, దయాకర్‌రావుగారిని కోరుతున్నాను.

శ్రీ వేముల ప్రశాంత్‌రెడ్డి :- గౌరవసభ్యులు ఆళ్ల వెంకటేశ్వర రెడ్డిగారి నియోజకవర్గంలోని వర్ణి దగ్గర బ్రిడ్జీ విషయం, పంచాయతీరాజ్ డిపార్ట్‌మెంట్‌కు సంబంధించిన బ్రిడ్జీలు, రోడ్ల గురించి ప్రస్తావించారు, నోట్ చేసుకున్నాము. త్వరలోనే ఆ పనులయ్యే విధంగా చర్యలు తీసుకుంటాము.

శ్రీ దుర్గం చిన్నయ్య :- అధ్యక్షా, బెల్లంపల్లి మున్సిపాలిటీ చాలా అధ్వాన్నమైన పరిస్థితి ఉన్నది. ఆ మున్సిపాలిటీ అంతా సింగరేణి ప్రాంతమైనందున 1926వ సంవత్సరంలో వాళ్ల ఆధీనంలోకి తీసుకోవడం జరిగింది. అక్కడ దాదాపు 5,500పైవేటు ఇండ్లు కట్టుకున్నారు. 2017వసంవత్సరంలో సింగరేణికి అవసరంలేని భూమిని ప్రభుత్వానికి ఇవ్వండి, ప్రభుత్వం వెంటనే అందరికి పట్టాలు ఇస్తామని చెప్పడం జరిగింది. అప్పుడే సింగరేణి వాళ్లు ఆ భూమిని ప్రభుత్వానికి ఇవ్వడం జరిగింది. అప్పటి నుంచి 5 సంవత్సరాలపాటు పట్టాలు ఇవ్వడానికి సమయం పడుతున్నది. ఎందుకంటే మీ సేవలో ఆన్‌లైన్ చేసుకోమన్నారు. దానికి సంబంధించిన జి.ఓలో కొన్ని కఠినమైన అంశాలు పెట్టడం వల్ల ఆలస్యం అవుతుందని చెబుతున్నారు. దానికి కూడా కటాఫ్ డేట్ పెట్టారు. ఆ డేట్ అయిపోయింది, 2,700 మంది మాత్రమే మీ సేవలో అప్లికేషన్లు పెట్టుకున్నారు. ఇంకా సుమారు 5,500

మంది అప్లికేషన్లు పెట్టుకోలేదు. దయచేసి వెంటనే అప్లికేషన్లు పెట్టుకునేందుకు అనుకూలంగా ఆర్డర్ ఇప్పించాలని మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ సిహెచ్. మల్లారెడ్డి :- అధ్యక్షా, సభ్యులు దుర్గం చిన్నయ్యగారు అడిగిన ప్రశ్నను నోట్ చేసుకున్నాను. తప్పకుండా సంబంధిత మంత్రిగారికి తెలియజేస్తాను.

جناب کوثر محی الدین (JANAB KAUSAR MOHIUDDIN): اسپیکر صاحب! میں آپ کے ذریعہ حکومت کو یہ بتانا چاہتا ہوں کہ خاص طور سے میرے حلقہ اسمبلی کاروان میں ملٹری کی وارثس ہیں۔ کئی مرتبہ حکومت کے علم میں یہ بات لائی گئی ہے۔ لنگر حوض کے اطراف کے جو علاقے ہیں چاہے وہ رام دیو گوڑہ ہو، ابراہیم باغ ہو، گولکنڈہ ہو یا ٹولی چوکی وغیرہ ہو، ان علاقوں میں جو نئے مکانات تعمیر کئے جاتے ہیں، ان تعمیری کاموں کو ملٹری والوں کی جانب سے روک دیا جارہا ہے۔ ان مکانات کے سلسلہ میں جی ایچ ایم سی کو پارٹی بنا کر نوٹسیں جاری کی جارہی ہیں۔ میں آپ کے ذریعہ یہ بھی بتانا چاہتا ہوں کہ دیڑھ سال پہلے گولکنڈہ صالح نگر کچے میں 15-20 مکانات کے تعمیری کاموں کو اچانک تحویل میں لے کر منسوخ کیا گیا تھا۔ بکاپور تالہ کے diversion کی وجہ سے خاص طور سے ٹولی چوکی وغیرہ میں عوام کو تکالیف کا سامنا کرنا پڑ رہا ہے۔ میں آپ کے ذریعہ حکومت کو یہ بھی بتانا چاہتا ہوں کہ نظام ملٹری کی وارثس والوں نے ہندوستان کے لئے جنگ لڑی ہے۔ میں نے حیدرآباد میں پانچ مقامات کے لئے کئی مرتبہ چیف سکریٹری صاحب کو اور حکومت کو بھی آگاہ کیا کہ اس کو باقاعدہ بنانے کی ضرورت ہے۔ یہ میں آپ کے ذریعہ حکومت کو بتانا چاہتا ہوں۔

శ్రీమతి అజ్మీరా రేఖ :- అధ్యక్షా, జన్నారం మండలంలో ఐ.టి.ఐ. కళాశాల మంజూరైంది. దానికి సంబంధించిన టెండర్ ప్రాసెస్ కూడా అయిపోయింది. కానీ, బడ్జెట్ లేక ఆపివేయడం జరిగింది. కచ్చితంగా అక్కడ డిగ్రీ కళాశాల కూడా మంజూరు చేయాలి. గతంలో ముఖ్యమంత్రిగారికి కూడా చెప్పడం జరిగింది. నియోజకవర్గంలోని హెడ్ క్వార్టర్‌లో డిగ్రీ కళాశాల లేక విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారు. సుమారు 50 కిలోమీటర్లు వెళ్లినా కూడా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు అడ్మీషన్లు దొరకడం లేదు కాబట్టి ఐ.టి.ఐ. కళాశాల మరియు డిగ్రీ కళాశాల మంజూరు చేయాలని మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

جناب محمد محمود علی (JANAB MOHAMMED MAHMOOD ALI): اسپیکر صاحب! معزز رکن اسمبلی کوثر محی الدین صاحب نے جو کہا اس کو نوٹ کر لیا گیا ہے۔ ابھی ہمارے منسٹر جناب سری نیواس یادو صاحب نے بتایا کہ کے ٹی آر صاحب کی صدارت میں ایک کمیٹی قائم کی گئی ہے۔ آپ کے جو مسائل ہیں، ان کو حل کرنے کی ضرور کوشش کی جائے گی۔

శ్రీ సిహెచ్. మల్లారెడ్డి :- అధ్యక్షా, సభ్యురాలు రేఖానాయక్‌గారు ఐ.టి.ఐ కళాశాల, డిగ్రీకళాశాల మంజూరు గురించి అడిగిన ప్రశ్నను నోట్ చేసుకున్నాను. సంబంధిత శాఖ మంత్రిగారికి తెలియజేస్తాను.

శ్రీ బీగాల గణేష్:- అధ్యక్షా, గత సెప్టెంబర్ 22వ తేదీనాడు నల్గొండ జిల్లాలో ముషంపల్లి అనే గ్రామంలో ధనలక్ష్మీ అనే మహిళను అదే గ్రామానికి చెందిన కొంత మంది వ్యక్తులు దారుణంగా హింసించి హత్య చేసినందున వారి కుటుంబం రోడ్డు మీద పడింది. వారిని వీలైనంత త్వరలో చట్టబద్ధంగా కఠినంగా శిక్షించాలని కోరుతున్నాను. ఆ మహిళ భర్త అనారోగ్య సమస్య కారణంగా ఆ మహిళ కుటుంబాన్ని పోషిస్తూ ఉండేది. కాబట్టి ప్రభుత్వ తరపున ఆ కుటుంబానికి ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ మహ్మద్ మహమూద్ అలీ:- గౌరవసభ్యులు బీగాల గణేష్‌గారు చెప్పిన అంశాన్ని నోట్ చేసుకున్నాను. సంబంధిత సమస్యను ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకెళుతాను.

శ్రీ ఎస్. రాజేందర్ రెడ్డి:- అధ్యక్షా, నారాయణపేట వెనుకబడిన జిల్లా, కొత్తగా జిల్లాగా ఏర్పాటైంది. అక్కడ దళిత సామాజిక వర్గం పెద్దఎత్తున ఉంటుంది. వారు ఎలాంటి కాంపిటీటివ్ పరీక్షలకు ప్రిపేర్ కావాలన్నా హైదరాబాద్ నగరానికి వచ్చి వ్యయ ప్రయాసాలకు లోనుకావాల్సి వస్తున్నందున జిల్లా హెడ్ క్వార్టర్‌లో ఒక ఎస్సీ స్టడీ సర్కిల్‌ను కేటాయిస్తే వివిధ కాంపిటీటివ్ పరీక్షలకు, గ్రూప్ పరీక్షలకు ప్రిపేర్ అయ్యే ఆస్కారం ఉంటుంది. దానిని హైదరాబాద్‌లోని ఐఎఎస్ స్టడీకి అనుసంధానం చేస్తే అన్ని విధాలుగా ఉపయోగపడుతుందని మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ వేముల ప్రశాంత్ రెడ్డి:- గౌరవ శాసనసభ్యులు రాజేందర్‌రెడ్డిగారు చెప్పిన అంశాన్ని విద్యాశాఖ మంత్రిగారి దృష్టికి తీసుకెళతాము. సంబంధిత అంశాన్ని నోట్ చేసుకోవడం జరిగింది.

మైనారిటీలు అక్షరాస్యతలో ఎందుకు వెనుకబడి ఉన్నారు. ఓల్డ్ సిటీలో, మైనారిటీలలో నిరక్షరాస్యత ఎక్కువగా ఉంది. నిరక్షరాస్యతను నిర్మూలించి, అక్షరాస్యతను పెంచాలనే ఉద్దేశంతోని ముఖ్యమంత్రిగారు రెసిడెన్షియల్ ఓవర్సీస్ ఎడ్యుకేషన్ కొరకు రూ.20 లక్షలను కేటాయించారు. రాబోయే రోజుల్లో ముస్లిం సోదరసోదరీమణులు మల్టినేషనల్‌కంపెనీలలో పనిచేయాలనే కోరిక ఉందని అక్బరుద్దీన్‌గారు చెప్పారు. ఈరోజు పాతబస్తీలో ఉన్నటువంటి ఎంతోమంది ముస్లిం సోదరీమణులు ద్విచక్రవాహనం మీద ప్రయాణం చేసి వివిధ కంపెనీలలో ఉద్యోగాలు చేస్తున్నారంటే ఆ ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ గారిదే అని నేను తెలియజేస్తున్నాను. గతంలో ఆటో నడిపేవాళ్ళ పిల్లలు ఆటోనే నడిపేవారు. కానీ ఇప్పుడు పాతబస్తీలో ఉండేటువంటి ప్రజలలో ఒకచైతన్యం వచ్చింది. దీనికి ఉదాహరణ/నిదర్శనం ఇండియన్ క్రికెట్ టీంలో ఆడుతున్న సిరాజుద్దీన్. ఆయన తండ్రి ఆటో రిక్షా డ్రైవరు అయినప్పటికీ క్రికెట్ లో రాణించి దేశం గర్వపడే విధంగా చేశాడు.

సెట్విన్‌కు సంబంధించి గతంలో స్కిల్ డెవలప్‌మెంటుకు సంబంధించి శిక్షణను ఇచ్చేవారు. ఇప్పటికీ కూడా సెట్విన్‌కు సంబంధించి 15 వేల మంది శిక్షణను పొందుతున్నారు. దీనిలో ప్రత్యేకించి ముస్లిం మైనారిటీలు 60 నుంచి 70 శాతం వరకు వివిధ రంగాలలో శిక్షణను పొందుతున్నారు.

పాతబస్తీ విషయమై చార్మినార్, గోల్కొండ చారిత్రాత్మక నిర్మాణాలు కాబట్టే ఇప్పటికీ జాతీయ జండాను గోల్కొండ కోట మీద ముఖ్యమంత్రిగారి చేతుల మీదుగా ఎగురవేయడం జరుగుతుంది. ఎస్.ఆర్.డి.పి ప్రాజెక్టు కింద చాంద్రాయణగుట్ట, చార్మినార్‌లకు సంబంధించి, ఇతర నియోజకవర్గాలకు సంబంధించి మన ముఖ్యమంత్రిగారు ఇప్పటివరకు

معظم خاں صاحب کو بھی معلوم ہے وہ بہادر پورہ کے ایم ایل اے ہیں۔ انہوں نے پرسوں وقفہ صفر میں اس تعلق سے بات کی تھی۔ پرانے شہر میں تیس فٹ کی سڑکیں ہیں۔ ان چیزوں کو مدنظر رکھتے ہوئے آنے والے دنوں میں سو فٹ کی سڑکیں بنانے کیلئے ایس آر ڈی پی کے تحت ایک ایکشن پلان بنایا گیا ہے۔ میں صفر صاحب سے گزارش کروں گا کہ وہ جلد سے جلد ان کاموں کو انجام دیں تاکہ پرانے شہر کو ترقی دی جاسکے۔

రోడ్లు 30 ఫీట్ల నుంచి 100 ఫీట్ల వెడల్పు చేస్తేనే బాగుంటుంది అనే ఆలోచన ఇప్పటికే మంత్రిగారి దృష్టిలో ఉంది. దూద్‌బౌలి, రియాసత్‌నగర్, ఆజాంఖాన్ మసీదు ఇవన్నీ మరిచిపోయినటువంటి పేర్లు. మంత్రిగారు ఒక దీర్ఘ కాలిక ప్రణాళికను తయారు చేసుకుని పాతబస్తీని అభివృద్ధి చేయాలనే ఆలోచనతో strategic road development programme అనే ఒక ప్రాజెక్టును పెట్టి తద్వారా ఎక్కడెక్కడ ఈ రోడ్లు అభివృద్ధి చేయాలో ఆలోచనలో ఉన్నారని చెప్పడానికి మేము గర్వ పడుతున్నాము.

3.30 మ. ఇంతకుముందు పాత బస్తీలో మనం ఎప్పుడూ ఫ్లై ఓవర్ బ్రిడ్జీలు చూడలేదు. ఈ మధ్య కాలంలో గౌరవ మంత్రిగారి చేతుల మీదుగా, చరిత్రలో ఎన్నడూ లేని విధంగా పాతబస్తీ పరిధిలో ఏడు ఫ్లై ఓవర్ బ్రిడ్జీల నిర్మాణం కొరకు రూ.1500 కోట్లను కేటాయించడం చాలా సంతోషకరం. We are fortunate enough to have such leaders. Nobody bothered in the past. అదే విధంగా బహదూర్‌పురాగాని, ఓవైసీ జంక్షన్‌గాని, చంద్రాయణ్‌గుట్టా, ఫలక్‌నుమా వంటి చోట్ల రోడ్ ఓవర్ బ్రిడ్జిలు తయారవుతున్నాయి. ఉప్పుగుడా బ్రిడ్జి ఒక్కటి పెండింగ్‌లో ఉంది. ఇది చాలా లాంగ్ పెండింగ్ ఇష్యూ కాబట్టి దాని విషయంలో గౌరవ మంత్రిగారు శ్రద్ధ వహించాలని తమరి ద్వారా నేను కోరుతున్నాను. ఓల్డ్‌సిటీలోగాని, న్యూ సిటీలోగాని ఇంకా ఈ బ్రిడ్జిల కొరకు ప్రతిపాదనలు ఉన్నాయా అని తమరి ద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను. మంత్రిగారు ఇందుకు స్పందిస్తారని నేను ఆశిస్తున్నాను.

అదే విధంగా తాగునీటి విషయంలో ఎప్పుడూ మనం వినలేదు.

ہم نے یہ بھی نہیں سنا جب سے وہ موجودہ ریاست تلنگانہ یا سابقہ متحدہ آندھرا پردیش ہو کہ بیس ہزار لیٹر پینے کا پانی مفت دیا جاتا ہو۔ یہ بھی ایک تاریخی فیصلہ ہے۔

ఇదొక చారిత్రక నిర్ణయం. గౌరవ ముఖ్యమంత్రిగారు ఎంతో మంచి మనసుతో ఆలోచించారు. తాగేనీటికి మనం ఎందుకు చార్జి చెయ్యాలి అని భావించి, ఒక కుటుంబానికి ఇరవై వేల లీటర్లు ఉచితంగా తాగునీటిని అందించాలని ఆదేశించారు. కేవలం స్లమ్ ఏరియాలే కాకుండా, కాలనీలు, కాంప్లెక్సుల్లో ఉండేవారికి అందరికీ వర్తించే విధంగా ఆలోచన చేయడం జరిగింది. ఈ విషయంలో ప్రజలు ఎంతో హర్షం వ్యక్తం చేస్తున్నారు. మంచినీటి గురించి గతంలో మాదిరిగా ఎక్కడా ఆందోళనలు లేవు. ఎందుకంటే ఉచితంగా మంచినీరు, అది కూడా 24 గంటలు ఇచ్చేటటువంటి కార్యక్రమం అమలుజరుగుతున్నది కాబట్టి. గతంలో ఇదే హౌజ్‌లో, హౌజ్ బయట ఎన్నో ఉద్యమాలు చేశాం, రోడ్ల మీద కుండల ప్రదర్శనలు చేశాం. ఎన్నో ధర్నాలు చేసి, అరెస్టులు అయ్యాం. గతంలో హైదరాబాద్ సిటీకి 390 ఎంజిడిల వాటర్ వచ్చేది. ఈరోజు కావలసినంత మంచినీరు దొరుకుతున్నది. దేవుడి దయవల్ల మొన్న కురిసిన మంచి వర్షాల వల్ల ఉస్మాన్‌సాగర్,

హిమయాత్‌సాగర్, కాళేశ్వరం వంటి ప్రాజెక్టులు అన్నీ నిండి, తెలంగాణ మొత్తం సస్య శ్యామలం అయిందని చెప్పడంలో ఎవరికీ సందేహం లేదు. అటు మంచినీటికి, ఇటు సాగునీటికి ఉపయోగపడే విధంగా ఉందని చెప్పడానికి నేను గర్వపడుతున్నాను.

సీవరేజీకి సంబంధించి కొత్త ఎస్టీపిల కొరకు గౌరవ ముఖ్యమంత్రిగారు రూ.5066 కోట్లను రిలీజ్ చేయడం జరిగింది. మొత్తం 31 కొత్త ఎస్టీపిల కొరకు రూ.3866 కోట్లను మంజూరు చేసినందుకు గౌరవ ముఖ్యమంత్రిగారికి, కేటీఆర్‌గారికి నేను హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను. అదే విధంగా రూ.1,200 కోట్లు 137 MLD నీటిని గ్రేటర్ హైదరాబాద్ పరిసర ప్రాంతాల కొరకు నిధులను రిలీజ్ చేయడం చాలా సంతోషకరం. అంటే అక్కడి ప్రజలను, ఇక్కడి ప్రజలను అందరినీ సమభావంతో చూసే నైజం కలిగిన ప్రభుత్వం ఈ రాష్ట్రంలో ఉందని చెప్పడానికి మేమందరం గర్వపడుతున్నాము. ఈరోజు ఎక్కడా కూడా తాగునీటి సమస్యలు లేవు. మొన్న కురిసిన వర్షాల వల్ల రాబోయే రోజుల్లో కూడా మంచినీటి సమస్య ఉండదని భావిస్తున్నాను. కొత్తగా ఏర్పాటుచేస్తున్న 31 ఎస్టీలను ఎక్కడెక్కడ పెడుతున్నారనేది తెలుపవలసిందిగా గౌరవ మంత్రిగారిని తమరి ద్వారా కోరుతున్నాను. గత సంవత్సర వర్షాకాలంలో వివిధ పార్టీల వాళ్లు రకరకాలుగా ఈ ప్రభుత్వాన్ని విమర్శించేటటువంటి ప్రయత్నం చేశారు. ముఖ్యమంత్రిగారు పెద్ద మనసుతో లోతట్టు ప్రాంతాల్లో ఇళ్లు కూలిపోతే వారికి అత్యవసరంగా పదివేల రూపాయల సహాయం అందించాలని ఆదేశించారు. ఆస్తి నష్టం జరిగిన వారికి సహాయం చెయ్యాలని చెప్పారు. మంత్రిగారు ఇందు కొరకు ప్రత్యేక శ్రద్ధ తీసుకుని మోకాలి లోతు నీళ్లలో అన్ని ప్రాంతాలు పర్యటించి, అక్కడి ప్రజల్లో ఒక విశ్వాసాన్ని నెలకొల్పారు. గౌరవ మంత్రిగారు మా నియోజక వర్గ ప్రాంతాలైన ఎం.ఎస్.మక్తా, బిఎస్. మక్తా మరియు ఖైరతాబాద్ వంటి ప్రాంతాలో పర్యటించారు. అక్కడ ఈ ఎస్టీపీలు పెట్టే ప్రతిపాదన ఏదైనా ఉందా తెలుపవలసిందిగా కోరుతున్నాను.ఖైరతాబాద్ ఏరియా హుస్సేన్ సాగర్ మరియు ట్యాంక్‌బండ్‌కి మధ్యలో ఉన్న ప్రాంతం కాబట్టి అక్కడ ఒక ఎస్టీపి పెట్టాలని కోరుతున్నాను. అలాగే నాలాకి సంబంధించి కొన్ని సమస్యలు కూడా ఉన్నాయి. సీవరేజీ వాటర్ మరియు స్టార్మ్ వాటర్ రెండూ కలిసిపోయి ఓల్డ్ సిటీలో ఓల్డ్ సిబిఐ అని ఒక ప్రాంతం ఉంది. వర్షాలు కురిసిన ప్రతిసారీ ఆ ప్రాంతం మునిగిపోతున్నది. కాబట్టి దాని రీమోడల్ గురించి కూడా ఈ ప్రతిపాదనలో పొందుపరచాలని నేను తమరి ద్వారా గౌరవ మంత్రిగారిని ప్రత్యేకంగా కోరుతున్నాను. అలాగే బిఎస్ మక్తా, ఎంఎస్ మక్తా ఈ ప్రాంతాల్లో కూడా మరొక ఎస్టీపి కావాలి. ఆల్‌రెడీ రెండు ఎస్టీపిలు ఇక్కడ ఉన్నాయి. అందులో ఒకటి పనిచేయడం లేదు. గతంలో ఎం.డి. దానకిషోర్‌గారికి మేము రిప్రజెంట్ చేశాము. దాన్ని కొంచెం రిపేర్ చేసి ఉపయోగంలోకి తీసుకువచ్చారు. ఇప్పుడు మరొక ఎస్టీపిని అడిషనల్‌గా ఇచ్చినట్లయితే బాగుంటుంది. గౌరవ మంత్రిగారు ఇందుకొరకు ఇరవైకోట్ల రూపాయలు మంజూరు చేస్తామని చెప్పారు. దయచేసి ఈ విషయాన్ని పరిశీలించవలసిందిగా మంత్రిగారిని నేను కోరుకుంటున్నాను.

అలాగే హిమాయత్ నగర్‌లో దత్తానగర్‌కి ఆనుకొని ఉన్నటువంటి నాలా ఏదైతే ఉందో ఆ నాలా కూలిపోయే ప్రమాదం ఉంది. దానికి మంత్రిగారు మూడు కోట్ల రూపాయలు కేటాయించినట్లు మాకు తెలిసింది. దానికి రిటెయినింగ్ వాల్ విషయంలో మంత్రిగారు చొరవ తీసుకుని, వెంటనే పూర్తి చేయించాలని వారిని నేను కోరుతున్నాను. టూరిజంకి సంబంధించి ఈ రోజు మనం నెక్లెస్ రోడ్‌లో సాయంత్రం వేళల్లో, ఆదివారాల్లో అక్కడి ఆహ్లాదకర వాతావరణాన్ని ఎంజాయ్ చేయడానికి, సేదదీరడానికి అనేకమంది కుటుంబాలతో అక్కడికి వస్తుంటారు. ఇందుకుగాను నేను ట్రాఫిక్ విభాగాన్ని, జిహెచ్ఎంసి మరియు పోలీసు సిబ్బందిని నేను అభినందిస్తున్నాను. ఆదివారాల్లో సాయం సమయాల్లో ట్యాంక్‌బండ్‌మీద వాహనాల రాకపోకలను నిషేధించి, ప్రజలు కుటుంబాలతో వచ్చి, చక్కగా కాలక్షేపం చేయడానికి అవకాశం కల్పించిన మంత్రిగారికి నేను ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

మన నగరంలో అన్నపూర్ణ క్యాంటిన్లు పాత బస్తీలో చార్మినార్, చాంద్రాయణ్‌గుట్ట, బహదూర్‌పురా, కార్వాన్ వంటి చోట్ల ఉన్నాయి. వాటిని ఇంకా పెంచమని ఇందాక గౌరవ సభ్యులు కోరారు. కాని సిటీ అంతా ఈ అన్నపూర్ణా క్యాంటిన్లు ఏర్పాటుచేయాలని కోరుతున్నాను. ఎందుకంటే నగరానికి ప్రతిరోజూ వివిధ ప్రాంతాలనుండి పనుల మీద వచ్చిపోతుంటారు. అలాగే టూరిస్టులని కూడా అట్రాక్ట్ చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం సఫలీకృతం అయింది. అన్నపూర్ణా క్యాంటిన్‌లో ఐదు రూపాయలకు లభించే భోజనాన్ని సామాన్య ప్రజలే కాదు, మనందరమూ కూడా తినేంత మంచిగా ఉంది. గతంలో జానారెడ్డిగారు కూడా ప్రత్యేకంగా చెప్పారు– ఇక్కడి భోజనం చాలా రుచికరంగా ఉందని అన్నారు. మేము కూడా పలు సందర్భాల్లో ఈ భోజనం చేశాము. అది చాలా బాగుంటుంది, ప్రజలు ఆదరిస్తున్నారు కాబట్టి, ఈ కేంద్రాల సంఖ్యను పెంచాలని మంత్రిగారిని కోరుతున్నాను.

ఓల్డ్ సిటీలో వాతావరణం అప్పటికీ, ఇప్పటికీ ఎంతో మార్పు చెందింది. మేము ఐదు పర్యాయాలు ఎమ్మెల్యేగా, మంత్రిగా నగరం అంతటా మాకు ఎంతో పరిచయం ఉంది. గతంలో పండగల సమయాల్లో మత కలహాలు జరిగేవి. కాని గత ఏడు సంవత్సరాలుగా ఎక్కడా ఒక మత కలహం లేదు అంటే దానికి నిదర్శనం రాష్ట్ర ప్రభుత్వం యొక్క సెక్యులర్ భావాలు కలిగి ఉండటమే. ముఖ్యమంత్రిగారికి అన్ని మతాల పట్ల సమ భావం ఉండటం వల్లనే ఇది సాధ్యపడింది. సెక్యులర్ భావాలు కలిగినటువంటి కేటీఆర్‌గారు వీరిద్దరి యొక్క ఆలోచనా విధానం వల్ల రాష్ట్రంలో ఉన్నటువంటి అన్ని మతాల వారు, హిందూ,ముస్లింలు, గంగా జమునా తెహజీబ్‌ని మనం కాపాడాలి అన్నటువంటి ఆలోచనతో ముందుకు పోతున్న ప్రభుత్వ విధానం వల్లనే ప్రజల్లో మార్పు వచ్చిందని చెప్పడానికి నేను గర్వపడుతున్నాను.

ప్రజలు గతంలో హిందువుల పండుగ వస్తే ఇతర మతాల వాళ్లు రాళ్లు కొట్టేవాళ్లు, ముస్లింల పీర్ల పండుగ వస్తే ఇతరులు రాళ్లు కొట్టేవారు. కాని నేడు అందరూ ఐకమత్యంగా ఉంటూ, సామరస్య భావంతో పండుగలు జరుపుకుంటున్నారు. గణేష్ నిమజ్జనంలో ముస్లింలు పాల్గొంటున్నారు, పీర్ల పండగ వస్తే హిందువులు పాల్గొంటున్నారు. అన్ని పూజలకు అన్ని మతాల వారు హాజరవుతూ, పాలుపంచుకుంటున్నారు కాబట్టి మత సామరస్యాన్ని కాపాడడానికి హిందువులు, ముస్లింలు అందరూ కృషిచేస్తున్నారు, అందరూ భాగస్వాములు కావడం ఈ రాష్ట్రానికే గర్వకారణం అని నేను భావిస్తున్నాను.

మరికొన్ని విషయాలు కూడా ఈ సందర్భంగా చెప్పవలసిన అవసరం ఉంది. కొన్ని రాజకీయ పార్టీలు సృష్టిస్తున్న సమస్యల గురించి మనం మాట్లాడుకోవలసిన అవసరం ఉందని నేను భావిస్తున్నాను. నిన్న,మొన్న పేపర్లలో నేను చూశాను– రెండు జాతీయ పార్టీలకు చెందిన అధ్యక్షులు ఉన్నారు. ఒకరు బండి సంజయ్‌గారు మరొకరు రేవంత్‌రెడ్డిగారు. బండి సంజయ్‌గారు మొన్న చేసిన పాదయాత్రలో ఈ రాష్ట్రంలో ఉన్న బీడు భూములు సస్యశ్యామలమై, కోనసీమను తలపిస్తూ, తెలంగాణలో ఎక్కడ చూసినా పచ్చగా ఉంటే, వారంటున్నారు ఎక్కడా కూడా అభివృద్ధి లేదు అని. నేను టి.వి.లో చూశాను– బండి సంజయ్‌గారి పాదయాత్రలో భాగంగా ఆయన ఒక బోరు బావి దగ్గర నిలబడి, అక్కడున్న పాలంలో స్నానం చేస్తున్నారు. ఆ పరిసర ప్రాంతాలు పచ్చగా కళకళలాడుతుంటే, అభివృద్ధి జరగడం లేదనడం, సూర్యుడిని కళ్లుండి చూడలేకపోవడమే. చూసి కూడా చూడనట్లు, కళ్లుండి కబోదుల్లాగా ప్రవర్తిస్తున్నారా?

3.40 మ. ఏది ఏమైనప్పటికీ ఒక చిన్న ఉదాహరణ నేను చెప్పదలచుకున్నాను. మహాలక్ష్మి ఆలయం వద్ద బండి సంజయ్‌గారు రెండు సార్లు మీటింగ్ ఏర్పాటు చేశారు. ప్రజలను రెచ్చగొట్టే ప్రయత్నం చేశారో, ప్రభుత్వాన్ని ప్రజల్నీ ప్రోవోక్ చేయడానికి ప్రయత్నం చేశారో మాకు తెలియదు. కానీ, హైదరాబాదు నగరంలో ఇంకా చాలా దేవాలయాలు ఉన్నాయి. మహంకాళి.....

(Interruptions)

میں criticize نہیں کر رہا ہوں بھائی۔ جو حقیقت ہے، میں وہی بول رہا ہوں۔ میں پرانے شہر کی بات کر رہا ہوں۔

అధ్యక్షా, నేను ఓల్డ్‌సిటీ గురించే చెప్తున్నాను. ఓల్డ్‌సిటీలో గతంలో ఎవరైనా కాషాయ జెండా కాషాయ జెండా పట్టుకున్నా, ఏది పట్టుకున్నా గొడవలు జరుగుతాయనే ఒక అభిప్రాయం ఉండేది. కానీ, ఇంత పెద్ద ఎత్తున వారి కార్యకలాపాలు జరిపినా ఒక్క కార్యక్రమానికి కూడా అంతరాయం కలుగలేదు. అంటే, ఈ రాష్ట్రంలోని మత సామరస్యాన్ని కాపాడడానకి ముఖ్యమంత్రిగారు తీసుకుంటున్న చొరవ, అదే విధంగా పోలీసు యంత్రాంగం యొక్కవని తీరే అందుకు నిదర్శనమని చెప్పడానికే ప్రయత్నం చేస్తున్నాను తప్ప నేను క్రిటిసైజ్ చేయడంలేదు. ఎందుకంటే మీరు ఆలోచించాలి.....

(Interruptions)

میں پرانے شہر کی ترقی ہی کی بات کر رہا ہوں۔ ایسے ہی میں نئے شہر کے بارے میں بھی بات کروں گا۔

అధ్యక్షా, ఈరోజు ముఖ్యమంత్రిగారిని గాని, ముఖ్యమంత్రి కుటుంబాన్ని గాని ఏ పార్టీలైతే క్రిటిసైజ్ చేస్తున్నాయో ఒక్కటి మనం ఆలోచించాలి. ఈ రాష్ట్రంలో కేంద్రం నుండి గాని, రాష్ట్రం నుండి గాని, రాబోతున్న వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్స్‌కి సంబంధించి మీ సందేశాన్ని ఇవ్వండని గౌరవకేటీఆర్‌గారికి ఆహ్వానం వచ్చింది. అంటే, కేటీఆర్‌గారు కేంద్రంలోనే కాకుండా ఇతర దేశాల్లో ఉన్న ఎకనామిస్ట్‌లను, మల్టీ నేషనల్ కంపెనీల అటెన్షన్‌ను కూడా డ్రా చేశారు. కాబట్టే, ఈరోజు వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్‌లో మీరు ప్రసంగించాలని కేటీఆర్ గారికి ఆహ్వానం వచ్చిందంటే ఇది తెలంగాణ ప్రజలకు గర్వకారణమా కాదా అని అడుగుతున్నాను. We have to feel proud. ఎందుకంటే, ఒక రాష్ట్ర మంత్రికి వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ నుండి ఆహ్వానం రావడం అనేది నాకు తెలిసి I have been in this House for the last 25 years. ఒక రాష్ట్ర మంత్రికి వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ నుండి ఆహ్వానం వచ్చినట్టు ఇప్పటి వరకు వినలేదు. మన ముఖ్యమంత్రిగారు ఒక విజనరీ ఆలోచనతో, విజనరీ లీడర్‌గా, ఒక స్టేట్స్‌మేన్‌గా ఆలోచించారు. ఒక లీడర్ అయితే రాబోయే ఎన్నికల గురించి ఆలోచిస్తాడు. ఒక స్టేట్స్‌మేన్ రాబోయే తరాల గురించి ఆలోచిస్తాడు. అందుకనే ముఖ్యమంత్రిగారు ఒక స్టేట్స్‌మ్యాన్‌గా ఈ రాష్ట్రంలో అభివృద్ధి కార్యక్రమాలను మొదలు పెట్టి రాబోయే తరాల భావి భారత పౌరులందరికీ, ప్రత్యేకంగా తెలంగాణ పౌరులందరికీ, రాబోయే జనరేషన్‌కి కూడా అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టి, తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి దిశలోకి తీసుకువెళుతున్న కార్యక్రమాలను అందరూ స్వాగతించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

మా నియోజకవర్గానికి సంబంధించిన కొన్ని అంశాలు ఉన్నాయి. నెక్లెస్‌రోడ్డు చుట్టుపక్కల ముఖ్యంగా ఖైరతాబాదులో ఉన్న రాజ్‌నగర్, మారుతినగర్, ఎమ్.ఎస్ మక్తా, బి.ఎస్.మక్తా, ఆ పక్కనే ఉన్నటువంటి కుందన్‌బాగ్‌కు ఆనుకుని ఉన్న హరి గేట్ ఇవన్నీ ఇంతకు ముందు గ్రీన్ బెల్ట్ కింద ఉండేది. దానికి సంబంధించి "రాజమణి" కమిటీని వేశారు. ఆ కమిటీ వీటిపై దీర్ఘకాల సమీక్ష చేసిన తరువాత, నాలుగు ప్రాంతాలను అది కొంత శిఖం ల్యాండు ఉందని అనుకున్నప్పటికీ దీనిని గ్రీన్ బెల్ట్ కింద చేసి, రెసిడెన్షియల్ జోన్ కింద చేశారు. కాబట్టి, అక్కడ నాలుగు ఎకరాల స్థలం ఉన్న విషయాన్ని గౌరవ మంత్రిగారి దృష్టికి తీసుకురాదలచుకున్నాను. రాజమణి కమిటి దానిని గ్రీన్ బెల్ట్ నుండి డిలీట్ చేశారు. అక్కడ ఎమ్.ఎస్ మక్తా, బి.ఎస్.మక్తా, మారుతినగర్ మరియు హరి గేట్ పక్కన ఉన్న నాలుగు ఎకరాలు, ముస్లిం సోదరులకు సంబంధించి రెండెకరాల స్థలం ఉంది. దానికి ఒక గ్రేవ్‌యార్డు గురించి అడుగుతున్నారు. గ్రేవ్ యార్డును హరి గేట్ పక్కకు గాని, సోమాజిగుడాలోగాని ఇస్తే బాగుంటుంది.

అదే విధంగా డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లకు సోమాజిగూడ డివిజన్‌కి సంబంధించిన బి.ఎస్.మక్తాలో చాలా డిమాండ్ ఉంది. దీని గురించి కూడా మంత్రిగారు ఆలోచించాలని కోరుతున్నాను.

చివరిగా, ఖైరతాబాదు నియోజకవర్గంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు పూర్తయ్యాయి. ఖైరతాబాదులోని ప్రైవేటు స్థలం ఉన్న వాళ్లు కూడా డబుల్ బెడ్ రూమ్ ఇండ్లనిర్మాణానికి స్థలం ఇస్తామని చెప్పారు. ఆ విషయాన్ని కూడా మంత్రిగారి

దృష్టికి తీసుకువచ్చాము. వాళ్లతో ఒక మీటింగ్ ఏర్పాటు చేసినట్లైతే వాళ్లు స్థలం ఇవ్వడానికి సంతోషం వ్యక్తం చేస్తున్నారు. జూబ్లీహిల్స్‌లో దీన్‌దయాళ్‌నగర్, గురుబ్రహ్మనగర్ ఉన్నాయి. రోడ్.నెం.46లో అంబేద్కర్ కాలనీలో, దుర్గానగర్‌లో డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల నిర్మాణం ప్రాజెక్టు ఆన్ గోయింగ్ ప్రాజెక్టుగా ఉంది. ఓల్డ్‌సిటీకి స్పెషల్ ప్యాకేజీ అడిగారు. ఓల్డ్‌సిటీతోబాటు న్యూ సిటీకి కూడా ప్రత్యేకమైన ప్యాకేజీని గౌరవ మంత్రిగారు ఇచ్చినట్లైతే హైదరాబాదు నగర ప్రజల అభివృద్ధి కొనసాగే అవకాశం ఉంది. ఇప్పటికే హైదరాబాదు నగరంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయి.

ఎస్.ఆర్.డి.పి కింద ట్రాఫిక్ కన్‌జెషన్ తగ్గించడానికి రాజ్‌భవన్ నుండి పాటిగడ్డ వరకు రోడ్డు ప్రపోజల్‌ను గౌరవ ముఖ్యమంత్రిగారు పెట్టారు. అదే విధంగా గ్రీన్ ల్యాండ్ నుండి నక్లెస్ రోడ్డు వరకు, ప్రకాష్‌నగర్ నుండి నెక్లెస్‌రోడ్డు వరకు ఒక రోడ్డును ఎస్.ఆర్.డి.పి. కింద ప్రపోజల్స్ పెట్టారు. త్వరితగతిలో వాటిని మంజూరు చేసి ఎస్.ఆర్.డి.పి. కింద కార్యక్రమాలను చేపట్టాలని, దాని వలన చాలా ట్రాఫిక్ కన్‌జెషన్ తగ్గుతుందని, ట్రాఫిక్ ఇబ్బందులు కూడా తగ్గుతాయని తమరి ద్వారా మంత్రిగారికి తెలియజేస్తూ, సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ మల్లు భట్టి విక్రమార్క:– అధ్యక్షా, కాంగ్రెస్ శాసనసభ పక్షం నుండి కొన్ని నిర్దిష్టమైన ఆలోచనలను ఈ సభతో పంచుకోవాలని అనుకుంటున్నాను. మనమంతా భారతీయులం. ఇక్కడ జీవించడం, సమానంగా ఎదగడం, సమాన అవకాశాలు పొందడం, ఆ విధంగా ఉండేట్లుగా చూడడం మనందరి బాధ్యత. ఈ రాష్ట్రంలో మైనారిటీ సోదరులకు లేకపోతే, మైనారిటీ సోదరులు ఎక్కువగా నివాసం ఉంటున్న ప్రాంత వెనుకబాటుతనానికి మనమందరం కలిసి ఆలోచన చేసి ఇన్‌క్లూజివ్ గ్రోత్ కోసం వాళ్లందరినీ ముందుకు తీసుకువెళ్లాల్సిన అవసరం ఉందని కాంగ్రెస్ శాసనసభ పక్షం చాలా స్పష్టంగా నమ్ముతుంది. అదే విషయాన్ని ప్రభుత్వం దృష్టికి కూడా తీసుకురాదలచుకున్నాము. ఈ దేశ స్వాతంత్ర్యంలో, తెచ్చిన స్వతంత్ర్య భారత దేశంలో నవ భారత నిర్మాణానికి మైనారిటీ సోదరులు చేసిన పాత్ర, త్యాగాలు చాలా పెద్ద ఎత్తున ఉన్నాయి.

ఉదాహరణకు, ఆనాడు స్వాతంత్ర్య భారతదేశంలో మొట్టమొదటిసారి విద్యా శాఖామంత్రిగా ఉన్న పెద్దలు మాట్లాడుతూ, ఈ దేశంలో ముస్లిం, మైనారిటీ సోదరులే కాదు చాలా మంది చదువు లేక సమాన అవకాశాలు పొందలేని పరిస్థితిలో ఉన్నారు. కాబట్టి, వాళ్లందరి గురించి ఆలోచన చేసి ఒక సమగ్రమైన ప్రణాళికను తయారు చేయాలని చెప్పి ఐఐటి దగ్గర నుండి యుజిసి వంటి అనేక కార్యక్రమాలను మొదలు పెట్టిన పెద్దల్ని మనం మర్చిపోకూడదు. "అబుల్ కలాం ఆజాద్" గారు దేశ స్వాతంత్ర్యంలో పాల్గొనడమే కాకుండా ఈ దేశానికి స్వాతంత్ర్యం రావాలి, మన దేశాన్ని మనమందరం పాలించుకోవాలని పెద్ద ఎత్తున ఆలోచన చేశారు. వారితోబాటు ఒక గొప్ప స్లోగన్ ఈ భారత దేశానికి ఇచ్చారు. ఒక మైనారిటీ ఉర్దూ కవి.

3.50 మ. | మౌలానా అసరత్ మోహని గారు 1920వ సంవత్సరంలో "ఇంక్విలాబ్ జిందాబాద్" అనే స్లోగన్‌ను ఇవ్వడం జరిగింది. ఈ దేశంలోని యువతంతా పెద్ద ఎత్తున బ్రిటీష్‌వాళ్లను పారత్రోలడానికి భారత స్వాతంత్ర్య సంగ్రామంలో పాల్గొని, చివరకు భగత్‌సింగ్‌గారి లాంటి వాళ్లు కూడా "ఇంక్విలాబ్ జిందాబాద్" అనే నినాదంతో పెద్దఎత్తున దేశ స్వాతంత్ర్యం కోసం వాళ్లు చేసిన కృషి, పాత్ర మనం మర్చిపోలేనిది. ఆ విధంగా వాళ్లు చేసిన త్యాగాలతో అనేకమంది దేశంలో ఉన్న మిగతా నాయకులతోపాటు వారు కూడా చేసిన త్యాగాలతో మనం సాధించుకున్న భారతదేశంలో మైనారిటీ సోదరుల కోసం మనమందరం ఆలోచన చేసి వాళ్లను కూడా inclusive growth దిశగా తీసుకొనిపోవలసిన బాధ్యత ఉందని నేను భావిస్తున్నాను. అలాగే దేశంతోపాటు మనం ఈనాడు కొత్తగా అనేక దశాబ్దాలుగా పోరాటం చేసి సాధించి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రం ఆనాడు నిజాం నిరంకుశ పరిపాలనలో రజాకారుల చేతుల్లో ఈ ప్రాంత రైతాంగ సోదరులు నలిగిపోతున్నప్పుడు కూడా ఈ ప్రాంతంలోని అనేకమంది మైనారిటీ సోదరులు ముందుకు వచ్చి సాయుధ

రైతాంగ పోరాటానికి మద్ధతునిచ్చి భూమి కోసం జరిగిన పోరాటంలో వాళ్లంతా పాత్ర పోషించడం జరిగింది. అంతిమంగా ఆనాడు 17సెప్టెంబర్, 1948నాడు స్వతంత్ర భారతదేశంలో మన ప్రాంతమంతా విలీనం కావడానికి దోహదం చేసిన నాయకులు ముస్లిం మైనారిటీ సోదరులని, ఈ ప్రాంతంలోని మిగతా నాయకులైన రావినారాయణరెడ్డి, దొడ్డికొమరయ్య, చాకలి ఐలమ్మ, రామానంద్ తీర్థగారి లాంటి వాళ్లతో కలిసి షోయోబుల్లా ఖాన్, బందగీ జన్‌గాంజిలాగారు, మక్దూం మెహియుద్దీన్, జవాద్ రజ్వీ వంటి ముస్లిం మైనారిటీ సోదరులు హైదరాబాద్ కేంద్రంగా చేసుకుని పోరాటానికి మద్ధతునిచ్చి అంతిమంగా ఈ దేశ స్వాతంత్ర్యానికి ఈ ప్రాంతం స్వతంత్ర్య భారతదేశంలో కలవడానికి వీళ్లందరూ చేసిన పాత్రను తప్పనిసరిగా మనమందరం గుర్తు చేసుకుంటూ వాళ్లందరి కలలను సాకారం చేయాలి. తెచ్చుకున్న స్వాతంత్ర్య భారతదేశంలో అందరూ సమానంగా, ఆత్మగౌరవంతో బ్రతకాలి. అందరికీ సమానమైన వనరులు పంచబడాలని మనమందరం పెద్దఎత్తున ఆలోచన చేసి వాళ్ల కోసం చేయాలనుకున్న పనులన్నీ చేయాల్సిన అవసరం ఉందని కాంగ్రెస్ శాసనసభాపక్షం భావిస్తున్నది. ఉదాహరణకు అలా ఆలోచన చేసి గతంలో ఈ రాష్ట్రాన్ని పరిపాలన చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం నాలుగు శాతం రిజర్వేషన్లు ముస్లిం మైనారిటీ సోదరులకు కల్పించి పెద్ద ఎత్తున వాళ్లు భవిష్యత్తులో ఉద్యోగ అవకాశాలు దొరకడం కోసం చేసిన ప్రయత్నాన్ని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. అంతే కాదు స్వతంత్ర రాజకీయ భారతదేశంలో ఆర్థికంగానేకాదు రాజకీయంగా కూడా ఎదిగేట్లుగా ఆనాడు కాంగ్రెస్ పార్టీ నాయకత్వం చేసిన అంశాలను కూడా మనం గమనంలోకి తీసుకోవాలి.

(గౌరవ శాసనసభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

స్వతంత్ర భారతదేశానికి జాకీర్ హుస్సేన్‌గారు మూడవ రాష్ట్రపతిగా, ఫక్రుద్దీన్ ఆలీ అహ్మద్‌గారిని ఆయిదవ రాష్ట్రపతిగా ఆనాడు చేసినందున దేశంలో మనమందరం సమానమైన వాళ్లము, సమానంగా వనరులు పంచుకోవాలని సమానంగా ఎదగాలని ఒక ఆలోచనను రాజకీయపరంగా కల్పించిన విధానాన్ని మనం గుర్తు పెట్టుకోవాలి. "హిందూ ముస్లిమ్ భాయీ భాయీ" అని మహనీయుడు పూజ్యమహాత్మాగాంధీ ఈ దేశానికి స్లోగన్ ఇవ్వడం జరిగింది. మనమందరం సమానం, ఈ వనరులన్నీ మనందరివని పెద్దఎత్తున ఈ దేశంలో ఎవరికి ఎటువంటి ఇబ్బంది లేకుండా చూడాలనే ఆలోచన నుంచి మనమందరం మరొక్కసారి ఆ మాటకు కట్టుబడి మనకున్న వనరులను అందరికీ పంచబడేట్లుగా చూడాల్సిన బాధ్యత ఉందని నేను భావిస్తున్నాను. అందుకే నాలుగు శాతం రిజర్వేషన్లు మాత్రమే కాదు, కేసీఆర్‌గారు చెప్పినట్లు ఈ రాష్ట్ర ఆవిర్భావానికి ముందుకానీ, తరువాత కానీ ముస్లిం మైనారిటీ సోదరులకు 12శాతం రిజర్వేషన్ ఎట్టి పరిస్థితులలో ఇస్తామని చెప్పిన మాటను తప్పనిసరిగా అమలు చేసి దాని ద్వారా వాళ్లకు నమ్మకం కల్గించాల్సిన అవసరం ఉందని నేను భావిస్తున్నాను. గతంలో పెద్దఎత్తున ఆలోచన చేసి కేంద్ర ప్రభుత్వం ఈ దేశంలో ఉన్న పేదవాళ్లు, అనేకవర్గాలతో ఉన్న ఇతర పేదవాళ్లతో పాటు, ముస్లిం మైనారిటీ సోదరులు, మిగతా క్రిస్టియన్ సోదరులు అనేకమంది వెనుకబడి ఉన్నారని, ప్రత్యేకంగా ముస్లిం మైనారిటీ సోదరులు ఆర్థికంగా, విద్యాపరంగా బాగా వెనుకబడి ఉన్నారని ఆలోచన చేసి "సచార్" కమిటీని నియమించడం జరిగింది. "సచార్" కమిటీ సూచించిన సూచనలను అమలు చేస్తూ వాళ్ల అభివృద్ధి కోసం పనిచేయాలని చెప్పిన సంఘటనను మనం గమనంలోకి తీసుకోవాల్సిన అవసరం ఉందని నేను భావిస్తున్నాను. రాష్ట్రంలో ముస్లిం, మైనారిటీ సోదరుల కోసం పెద్దఎత్తున మేము రెసిడెన్షియల్ పాఠశాలలు పెడుతున్నాము, భారీఎత్తున వారి విద్యాపరంగా కావాల్సిన ఆలోచనలు చేస్తున్నామని చెప్పి ప్రభుత్వం కొన్ని కళాశాలను పెట్టిన మాట వాస్తవం. కానీ, ఆ రెసిడెన్షియల్ కళాశాలలకు ఈనాటికి కూడా పక్కాభవనాలు, సరైన నియామకాలు లేకపోవడం వంటి రకరకాల ఇబ్బందులు పడుతున్న పరిస్థితిని ప్రతి శాసనసభ నియోజకవర్గంలో మనం చూస్తున్నాము.

తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే ప్రతి మండలంలో కూడా కె.జి టు పి.జి. వరకు అన్ని వర్గాలకు కలిపి పనికి వచ్చే ఒక ఉన్నతమైన విద్యావ్యవస్థను ఏర్పాటు చేస్తామని చెప్పిన మాటలను ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నాను. అటువంటి వ్యవస్థను ప్రతి మండలంలో ఏర్పాటు చేసి ఉన్నట్లయితే తప్పనిసరిగా మైనారిటీ సోదరులందరికి కూడా ప్రతి మండలంలో ఉండేవారికి అవకాశాలు కలిగే పరిస్థితి ఉండేది. అది జరగలేదనే మాట వాస్తవమని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత గతంలో మొదలుపెట్టిన అనేక హయ్యర్ ఎడ్యుకేషన్‌కి సంబంధించిన ఇన్స్టిట్యూషన్స్ కూడా దాదాపు వంద కళాశాలలు ఇంజనీరింగు కళాశాలలు కానీ, మేనేజ్‌మెంట్‌కు సంబంధించినవి కానీ, ఎడ్యుకేషన్‌కి సంబంధించినవి కానీ అనేక కళాశాలలు ఫీజు రియంబర్స్‌మెంట్ సరైన సమయంలో రాకపోవడం వల్ల మూసేయడం ద్వారా హయ్యర్ ఎడ్యుకేషన్ చదువుతున్న అనేకమంది మైనారిటీ సోదరులు వాళ్ల అవకాశాలను కోల్పోతున్నారనే అంశాన్ని మనం గమనంలోకి తీసుకోవాలని నేను మీ ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను.

అనేక రకాలైన సేవా కార్యక్రమాల కోసం మతపరంగా పెద్దలు ఏర్పాటు చేసిన వక్ఫ్ బోర్డ్‌కు సంబంధించిన భూములు మన రాష్ట్రంలో అన్యాక్రాంతమైనాయి. ఆ భూముల మీద వచ్చే ఆదాయం కానీ, భూములు అన్యాక్రాంతమైతే తిరిగి తీసుకోలేని పరిస్థితులలో ఉంటే ఇచ్చిన వాళ్ల దగ్గర నుంచే రుసుములు వసూలు చేసి ఆ రుసుములు వక్ఫ్ బోర్డ్‌కు ఇచ్చేట్లుగా చేస్తామని ప్రభుత్వం మాటలను కూడా మరొక్కసారి మీ ద్వారా నేను గుర్తు చేస్తున్నాను. ఇప్పటికి కూడా వక్ఫ్‌బోర్డ్‌కు సంబంధించిన భూములను వెనక్కి తీసుకోవడం కానీ లేకపోతే ఆ భూములను ఎవరికైనా కేటాయిస్తే వారి ద్వారా వచ్చిన ఆదాయాన్ని వక్ఫ్ బోర్డుకు కేటాయించిన విధానం ఈనాటివరకు రాష్ట్రంలో జరగలేదు. ఆ నిధులను వక్ఫ్ బోర్డుకు కేటాయించాల్సిందిగా మీ ద్వారా రాష్ట్రప్రభుత్వాన్ని కోరుతున్నాను.

4.00 సా. అలాగే మీ ద్వారా మరొక విషయాన్ని గుర్తు చేస్తున్నాను. ఈ వక్ఫ్ బోర్డుకి సంబంధించి అన్యాక్రాంతమైన భూములను కాపాడటం కోసం మనం ఒక హౌస్ కమిటీని వేశాం. ఈనాటి వరకు హౌస్ కమిటీ తీసుకున్న నిర్ణయాలు సభలో ప్రవేశపెట్టారో, లేదో నాకు గుర్తు లేదు గాని నాకు తెలిసినంత వరకు సభకు ఇంతవరకు సమర్పించిన పరిస్థితి లేదు. ఒకవేళ సమర్పించక పోతే వెంటనే ఆ హౌస్ కమిటీ ఇచ్చినటువంటి నిర్ణయాన్ని సభ దృష్టికి తీసుకువచ్చి, వారు ఇచ్చిన సిఫారసులపైన చర్చ జరిగి, దానిపైన నిర్ణయాలు జరగాలని ఈ సందర్భంగా మీద్వారా తెలియజేస్తున్నాను.

ఈ మధ్యకాలంలో వచ్చిన కరోన బారిన పడిన వాళ్లను కూడా మనం లెక్కలో తీసుకుంటే రోడ్ల మీద, వీధులలో వ్యాపారాలు చేసుకునే అనేక మంది పేద వారిలో ఎక్కువ శాతం మైనారిటీ వాళ్లే ఉన్నారు. తోపుడు బండ్లతో చిన్న చిన్న వ్యాపారాలు చేసుకునే వారు, రోజు వారీ పనులు చేసుకునే వారు, లేకపోతే నిర్మాణ రంగంలో పని చేసుకునే వారు ఈ కరోనా మహమ్మారి వల్ల పెద్ద ఎత్తున నష్టపోయారు. అటువంటి వారందరికీ ఒక ఆర్థిక పరమైన ప్యాకేజీని ఇచ్చి, వారు ఆర్థికంగా నిలదొక్కుకోవడం కోసం సాయం చేద్దామని గతంలో ఇదే సభలో మనం చర్చించాం. ప్రభుత్వం కూడా ముందుకు వచ్చి మాట ఇచ్చింది. మీ ద్వారా రాష్ట్రప్రభుత్వానికి గుర్తు చేస్తూ, తప్పని సరిగా దాన్ని అమలు చేయవలసిందిగా నేను విజ్ఞప్తి చేస్తున్నాను.

నేను చెప్పిన అంశాలన్నింటినీ కూడా పరిగణనలోకి తీసుకునే ముందు మీద్వారా ప్రభుత్వానికి నేను స్పష్టంగా ఒక విజ్ఞప్తి చేయదలచుకున్నాను. ఈ దేశ నిర్మాణంలో గాని, ఈ దేశ స్వాతంత్ర్య పోరాటంలో గాని, ఈ రాష్ట్రం సాధించే పోరాటంలో గాని అందరితో పాటు అమోఘమైన పాత్రను పోషించిన వారిలో మైనారిటీ సోదరులు కూడా ఉన్నారు. వాళ్లందరికీ కూడా అభివృద్ధిలో సమానమైన హోదా, వాటా కల్పిస్తూ ముందుకు తీసుకుని పోయే విధంగా ఆలోచన చేయవలసిన బాధ్యత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పైన ఉందని నేను చాలా స్పష్టంగా చెబుతున్నాను. కాని దురదృష్టం

ఏమిటంటే, ఇంత పెద్ద ఎత్తున ఈ దేశం కోసం, ఈ రాష్ట్రం కోసం, ఈ సమాజం కోసం అందరితోపాటు త్యాగాలు చేసి, ఇది మన దేశం, మనందరి దేశమని పోరాటం చేసిన వారందరినీ ఒక రకమైన భావజాలంతో వేరు చేసి, ప్రత్యేకంగా వారిని చిన్న చూపు చూసేటటువంటి వాతావరణం ఈరోజు రాష్ట్రంలో గాని, దేశంలో గాని కనిపిస్తోంది. ఇది దేశ శ్రేయస్సుకి మంచిది కాదని ఈ సందర్భంగా మీద్వారా తెలియజేస్తున్నాను. అటువంటి ఆలోచనలు రాకుండా ఉండేటట్లుగా, తప్పనిసరిగా మనం ప్రయత్నాలు చేయాలి.

హైదరాబాద్ నగరం భారతదేశంలోనే ఒక గొప్ప నగరం. అనేక సంవత్సరాల సుదీర్ఘమైన చరిత్ర దీనికి ఉన్నది. ఈ చరిత్ర కలిగిన హైదరాబాద్ నగర సంస్కృతి కూడా చాలా గొప్పది. ఏ మతాల వారైన, ఏ కులాల వారైన, ఏ ప్రాంతాల వారైన ఇక్కడ నివసిస్తూ, ఇది నాదే అనే నమ్మకం కలిగే విధంగా బతికే వాతావరణ పరిస్థితి ఇక్కడ ఉంది. అటువంటి మంచి సాంప్రదాయం కలిగి ఉన్న ఈ హైదరాబాద్‌లో మనం నూతనంగా తెచ్చుకున్న రాష్ట్రం ద్వారా వచ్చిన నిధులతో, అందుబాటులో ఉన్న అనేక రకాలైన వనరులతో హైదరాబాద్ ఓల్డ్ సిటీని పెద్ద ఎత్తున అభివృద్ధి చేసుకోవలసిన అవసరముందని మీద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి నేను విజ్ఞప్తి చేస్తున్నాను. ముఖ్యమంత్రి గారు అక్టోబర్ 29, 2014నాడు.....

మిస్టర్ స్పీకర్:- భట్టి గారూ, తొందరగా కన్‌క్లూడ్ చేయండి.

శ్రీ మల్లు భట్టివిక్రమార్క:- సార్, నేను ఇప్పుడే కదా మొదలుపెట్టింది!

మిస్టర్ స్పీకర్:- ఆల్‌రెడీ 20 నిమిషాలు అయింది.

శ్రీ మల్లు భట్టివిక్రమార్క (మధిర):- సార్, తోటి సభ్యులు రెండున్నర గంటలు మాట్లాడారు. పది నిమిషాలు కూడా కాలేదు. ముఖ్యమంత్రి గారు అక్టోబర్ 29, 2014 నాడు మాట్లాడుతూ, ఓల్డ్ సిటీ హైదరాబాద్‌ని ఇస్తాంబుల్ నగరంగా చేస్తాం, ఒక అద్భుతమైన నగరంగా మారుస్తాం, అవసరమైతే నగరంలోని శాసన సభ్యులే కాకుండా మిగతా ప్రజా ప్రతినిధులను కూడా ఇస్తాంబుల్ నగరానికి పంపించి, ఆ నగరం అక్కడ ఉన్న టెక్నాలజీతో ఏ రకంగా రూపాంతరం చెందిందో, ఏ విధంగా అభివృద్ధి చేశారో, అక్కడ పర్సనల్‌గా విజిట్ చేసి, స్టడీ చేసి ఇక్కడికి వచ్చి దానిని ఇక్కడ రెప్లికేట్ చేద్దామని చాలా స్పష్టంగా అనేక సందర్భాలలో చెప్పారు. హైదరాబాద్ నగరాన్ని ఇస్తాంబుల్ నగరంగా మార్చడానికి ఎవరు అడ్డుపడుతున్నారని చెప్పవలసిందిగా ఈ సందర్భంగా నేను ఈ రాష్ట్ర ప్రభుత్వాన్ని మీ ద్వారా అడుగుతున్నాను. దయచేసి నేను విజ్ఞప్తి చేస్తున్నాను. మీ మాటను నిలబెట్టుకునే విధంగా తప్పనిసరిగా ఓల్డ్ సిటీని ఇస్తాంబుల్ నగరంగా మార్చండి. ఆ విధంగా అభివృద్ధి చెందేటట్లు చూడాలని నేను ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

అలాగే హైదరాబాద్ జంట నగరాలలో ఈ ప్రాంతం అభివృద్ధి కోసం ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం మెట్రో రైల్‌ని ఇక్కడ ప్రవేశపెట్టినప్పుడు డిజైన్ చేసిన దాంట్లో ఓల్డ్ సిటీ కూడా అప్టు ఫలక్‌నామా వరకు మొదటి ఫేస్‌లోనే ఉంది. రవాణ సౌకర్యం లేకుండా రద్దీగా ఉన్న ప్రాంతాలలో ఆ రద్దీని తగ్గించడం కోసం మెట్రో రైల్ అనే విధానాన్ని మనం తెచ్చుకున్నాం. అలా తెచ్చుకోవడం వల్ల నగరాన్ని కాపాడుకోవచ్చని ఆలోచనతో తీసుకువచ్చిన మెట్రో రైల్ విపరీతమైన రద్దీగా ఉండే ఓల్డ్ సిటీకి ఈనాటి వరకు కూడా రాకపోవడం చాలా బాధాకరం. ఎవరి అవసరాల కోసం, ఎవరి కోరికలు తీర్చడం కోసం మొదటిగా డిజైన్ చేసిన మెట్రో రైల్ ఫలక్‌నామా దాక పోకుండా ఆపారనే విషయం కూడా రాష్ట్ర ప్రభుత్వం, ప్రజానీకానికి తెలియజేయవలసిన అవసరముందని ఈ సందర్భంగా మీ ద్వారా వారికి విజ్ఞప్తి చేస్తున్నాను.

మరొక విషయం ఏమిటంటే, హైదరాబాద్ ఓల్డ్ సిటీలో అనేక రకాలైన కట్టడాలతోపాటు పేద ప్రజానీకానికి ఉచితంగా వైద్య సౌకర్యాలు అందించే ఉస్మానియా ఆసుపత్రి ఒక అద్భుతమైన కట్టడం. ఆరోజుల్లో ఆ ఆసుపత్రిలో అవసరమైన అనేక వసతులున్నాయి. ఆరోజుల్లో సుగంధ ద్రవ్యాలతో, సువాసనలు వచ్చే విధంగా ఉస్మానియా ఆసుపత్రిని

మెయిన్‌టెయిన్ చేసే వాళ్లని, మేము ఆ ఆసుపత్రికి వెళ్లినప్పుడు అందులో పని చేసిన పాత మనుషులు చెబుతుండే వాళ్లు. ఈరోజు ఉస్మానియా ఆసుపత్రికి వెళదామంటే భయమవుతోంది. ఆ ఆసుపత్రిలో బెడ్ మీద పేషెంట్లు వర్షాకాలంలో వానలు పడి వరదలు వచ్చినప్పుడు ఆ డ్రైనేజీ నీళ్లలో మునిగిపోయి, అక్కడి నుండి ఎటు పోవాలో తెలియని పరిస్థితి ఉందని, మనం వార్తల్లో చూశాం. ఆ ఆసుపత్రిలో ఫస్ట్ ఫ్లోర్, సెకండ్ ఫ్లోర్‌లలో పేషెంట్లతోపాటు అక్కడే కుక్కలు, పందికొక్కులు తిరుగుతుంటాయి. అటువంటి పరిస్థితి నుంచి ఉస్మానియా ఆసుపత్రిని పక్కనే ఉన్న ఖాళీ స్థలంలో ఒక నూతన భవనం కట్టాలని ఆనాడు ఉమ్మడి ప్రభుత్వంలో రోశయ్య గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడే నిర్ణయం చేసి, నిధులను కేటాయించడం కూడా జరిగింది. కాని ఎందుకో ఈ రాష్ట్రప్రభుత్వం, తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పటి నుండి ఈనాటికి కూడా ఆ ఖాళీ స్థలంలో ఉస్మానియా ఆసుపత్రిని నిర్మించడం కోసం ఆలోచన చేయడం లేదు. వెంటనే దాన్ని చేపట్టి ఆ పరిసర ప్రాంత ప్రజలే కాకుండా, రాష్ట్ర వ్యాప్తంగా ఇక్కడికి వస్తున్న పేద ప్రజానీకానికి ఆ ఆసుపత్రి ఉపయోగపడే విధంగా చూడాలని ఈ సందర్భంగా నేను మీద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను. నేను ముగిస్తూ, కొన్ని విషయాలను చెప్పదలచుకున్నాను. మనం ఏ విధంగానైతే ఎస్సీ సోదరులకు దళితబంధు ఇస్తున్నామో, పేద ముస్లిం సోదరులు, క్రిస్టియన్ సోదరులు, సిక్కు సోదరులు, బిలో పావర్టీ లైన్‌లో ఉన్న వారందరికీ అటువంటి పథకాన్ని వర్తింపజేయాలని నేను విజ్ఞప్తి చేస్తున్నాను.

4.10
4.20
సా.

మనం కేటాయించిన నిధులు ఆరకొరగా ఉంటే వాటిని సగం వరకే విడుదల చేస్తున్నారు. ఖర్చుపేట్టేది ఇంకా తక్కువగానే ఉంది. ఫైనాన్స్ కార్పోరేషన్‌కి సంబంధించి 2014 నుంచి 2021వ సంవత్సరం వరకు లెక్కలు చూసినట్లైతే, 2014వ సంవత్సరంలో 82కోట్ల రూపాయలు బడ్జెట్ కేటాయించారు. దానిలో కేవలం 27కోట్ల రూపాయాలు వ్యయం చేసినట్లు చూపించారు. 2015-16వ సంవత్సరంలో 87 కోట్ల రూపాయలు బడ్జెట్ కెటాయిస్తే కేవలం 34 కోట్ల రూపాయలు మాత్రమే ఖర్చు చేశారు. 2016-17వ సంవత్సరంలో 136 కోట్ల రూపాయలు బడ్జెట్‌లో కేటాయిస్తే 61కోట్ల రూపాయలు మాత్రమే ఖర్చు చేశారు. 2017-18వ సంవత్సరంలో 136కోట్ల రూపాయలు కేటాయించామని బడ్జెట్‌లో చూపిస్తూ ఖర్చు చేసింది కేవలం 14 కోట్ల రూపాయలు మాత్రమే. గత ఎనిమిది సంవత్సరాలలో ఫైనాన్స్ కార్పోరేషన్ ద్వారా కేటాయించామని ప్రభుత్వం చెప్పిన రూ. 673 కోట్ల రూపాయలు బడ్జెట్‌లో కేటాయించామని చెప్పినప్పటికీ, వారు ఖర్చు పెట్టింది ఎనిమిది సంవత్సరాలలో కేవలం 155 కోట్ల రూపాయలు మాత్రమే. ఇది చాలా బాధాకరమైన సంఖ్య. బడ్జెట్ కెటాయింపులే ఆరకొరగా ఉన్నాయి, కేటాయించిన దానిని కూడా ఖర్చు పెట్టకుండా ఉండడం నిజంగా మనం తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో మైనార్టీ సోదరులకి న్యాయం చేస్తున్నావా, అన్యాయం చేస్తున్నావా ఒకసారి ఆలోచించాలని తమరి ద్వారా కోరుతున్నాను.

అలాగే మిత్రులు అక్బరుద్దీన్ గారు చెప్పినట్లు Economically Weaker Sectionsకివార్షిక ఆదాయాన్ని ఎనిమిది లక్షల వరకు పెట్టి మిగతా బలహీన వర్గాలకి వారి వార్షిక ఆదాయం లక్షా యాభైవేలు పెట్టడం అనేది సమన్యాయం కాదు కాబట్టి మిగతా వర్గాల వారికి కూడా వార్షిక ఆదాయ పరిమితిని ఎనిమిది లక్షలకు ఉంచి వారు మిగతా పథకాల లబ్ధి పొందటేట్లుగా చూడాలని తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. అలాగే మైనార్టీ కమిషన్ ఇచ్చిన రిపోర్టుని సభలో పెట్టి చర్చించండి, మైనార్టీ కమిషన్ వారు రకరకాలుగా ఎగ్జామిన్ చేసి అనేక సూచనలు చేశారు. వాటని అమలు చేయాలని కోరుతున్నాను.

అధ్యక్ష, రాంప్రసాద్ బిస్మిల్‌గారని స్వతంత్ర భారతదేశంలో ఆయన కాంగ్రెస్ పార్టీలో ఉంటునే, చౌరీ-చౌరా సంఘటన తరువాత ఆక్కడ నుంచి అలహాబాద్ వెళ్లి వారు ఒక ప్రత్యేకమైన ఆర్గనైజేషన్ పెట్టి ఒక స్లోగన్‌తో ఈ దేశం ముందుకు పోవడం కోసం కావాల్సిన పనులు చేయాలని స్పష్టంగా ఒక మాట చెప్పారు. "We must not for a moment forget that it is a birth right of every individual to receive at

least the basic education without which he cannot fully discharge his duties as a Citizen."

కనీస విద్యను మనం అందించలేకపోతే తను దేశ పౌరుడిగా బాధ్యతలు నిర్వర్తించడానికి కావాల్సిన ఆలోచనలు అందుబాటులోకి రావు కాబట్టి, ఒక సమగ్రమైన పౌరుడిగా ఈ దేశానికి మేలు చేసే విధంగా అతని ఆలోచనా విధానం ఉండాలంటే అందరికీ కూడా ఉచిత విద్య అందించి సమాన అవకాశాలు కల్పించాల్సిందిగా తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

جناب ٹی۔راجا سنگھ (JANAB T.RAJA SINGH): اسپیکر صاحب! آپ نے مجھے اس مختصر بحث میں بات کرنے کا جو موقع دیا ہے، اس کیلئے میں آپ کا شکریہ ادا کرتا ہوں۔ پرانے شہر میں لوگ جو چھوٹے موٹے کاروبار کرتے تھے اور small scale industries میں چھوٹی موٹی چیزیں بناتے تھے، کورونا وبا کی وجہ سے کئی لوگوں کا نقصان ہوا، کئی لوگوں کی نوکریاں چلی گئیں، لوگ جو چھوٹے موٹے کام کرتے تھے، وہ سب بند ہوگئے۔ میں حکومت سے یہ پوچھنا چاہوں گا کہ ایسے کتنے لوگ ہیں جو چھوٹے موٹے کاروبار کرتے تھے، جو آج بے روزگار ہوگئے۔ کیا ہم نے ان کی نشاندہی کی ہے؟

دوسری بات یہ ہے کہ کانگریس اور ایم آئی ایم وغیرہ نے پرانے شہر میں میٹرو ریل لانے کی بات کی۔ اس اسمبلی میں کئی مرتبہ اس بارے میں بات کی گئی۔ میٹرو ریل آنے میں کیوں دیر ہورہی ہے؟ آخر اس کی وجہ کیا ہے۔ ہر کوئی پرانے شہر کی ترقی چاہتا ہے۔ یہاں صرف باتیں ہورہی ہیں لیکن حقیقت میں پرانے شہر کی ترقی نہیں ہورہی ہے۔ آج اس بات پر غور کرنے کی ضرورت ہے۔ اسی ایوان میں پرانے اور نئے شہر کے infrastructure کے بارے میں کے ٹی آر صاحب نے بات کی تھی۔ ایسے ہی عثمانیہ دواخانہ کی تعمیر کا مسئلہ بھی بہت اہم ہے۔ آپ کے دوست جو ایم آئی ایم کے لوگ ہیں، ان لوگوں نے بھی کئی بار اس تعلق سے بات کی۔ عثمانیہ دواخانہ میرے حلقہ میں آتا ہے۔ مجھے یاد ہے کہ ہی ایم صاحب ایک بہت بڑا دل لے کر عثمانیہ دواخانہ کا دورہ کیا تھا اور کہا تھا کہ ہم 200، 300 کروڑ روپئے کی لاگت سے ایک ماڈل عثمانیہ دواخانہ بنائیں گے۔ یہ کام بہت ضروری ہے۔ اگر ہم پرانے شہر کی ترقی کی بات کریں تو عثمانیہ دواخانہ کی ترقی بہت ضروری ہے۔ مالدار شخص بیمار ہوجائے تو وہ کسی بھی خانگی دواخانہ جاکر اپنا علاج کرواسکتا ہے لیکن پرانے شہر کے کسی غریب شخص کو کوئی بیماری آتی ہے تو اس کے لئے عثمانیہ دواخانہ کے علاوہ کوئی اور دواخانہ نہیں ہے۔ وہاں پر بستروں کی کمی ہے اور بہت سارے مسائل ہیں۔ حال ہی میں ڈاکٹرس نے وہاں پر پیلسٹ پین کرکے علاج کیا۔ بارش میں پانی اس دواخانہ میں داخل ہوجاتا ہے۔ پہلے بہت کم آبادی تھی اور آسانی سے پانی بہہ کر چلا جاتا تھا لیکن آج آبادی بڑھ گئی اور تقریباً نالوں پر قبضے ہوگئے، اس لئے پانی اس دواخانہ میں داخل ہورہا ہے۔ میں آپ کے ذریعہ ہی ایم صاحب سے یہ کہنا چاہتا ہوں کہ کن کن پارٹیوں کے لوگوں نے عثمانیہ دواخانہ کی ترقی پر اعتراض کیا لیکن میں وہاں کا ایم ایل اے ہونے کے ناطہ یہی کہنا چاہوں گا کہ آج ہم آپ سے گزارش کرتے ہیں کہ آپ عثمانیہ دواخانہ کو ترقی دیں اور وہ ایک ماڈل عثمانیہ دواخانہ بنے۔ اگر ہی ایم صاحب اپنا وعدہ نبھائیں گے تو پرانے شہر کے بے شمار غریب لوگوں کو اس سے فائدہ ہوگا۔ آج اگر ہم پرانے شہر کی ترقی کے بارے میں سوچیں جیسے ہر تہائی ایم صاحب نے ایک بہت ہی اچھا فیصلہ لیا، لیکن یہ اسکیم پرانے شہر میں بھی بہت ضروری ہے۔ کیا ہم وہاں پر پودے نہیں لگاسکتے؟ لیکن افسوس کی بات ہے کہ وہاں پر پودے لگانے کے لئے جگہ نہیں ہے۔ اگر ہم دیکھیں تو قبضوں کا سب سے بڑا اڈہ ہمارا پرانا شہر بن چکا ہے۔ وہاں پر سرکاری زمینات پر قبضہ، انڈومنٹ زمین پر قبضہ، نالوں پر قبضہ، موسی ندی کے دونوں طرف غیر قانونی پٹے بنا کر قبضہ کیا جارہا ہے۔ میں نے ہمارے موسی ندی کے چیرمین صاحب کو بھی کچھ فوٹوز اور ویڈیوز بھیجے تھے کہ جے سی بی کی مدد سے زمین کو لیول کرکے لے آؤٹ بنا کر فروخت کیا جارہا ہے، لیکن کوئی پوچھنے والا نہیں ہے۔ آپ دیکھئے کہ اگر تھوڑی سی بارش ہوجائے تو ہمارے شہر کی حالت کیا ہوجاتی ہے۔ اگر آنے والے وقت میں زیادہ بارش ہوگی اور موسی ندی اگر چھوٹی ہوجائے گی تو اسی ندی کا پانی گھروں میں داخل ہوجائے گا اور سڑکوں پر آجائے گا، جس کی وجہ سے لوگوں کا چلنا پھرنا مشکل ہوجائے گا۔ اسی لئے میں گزارش کروں گا کہ آپ موسی ندی پر بھی خاص توجہ دیں۔

اسی طرح پرانے شہر میں تعلیم بہت ضروری ہے۔ ہی ایم صاحب کا ہر علاقہ کے لئے کے جی ٹو پی جی کا ایک خواب تھا۔ پرانے شہر کیلئے بھی اس کی بہت ضرورت ہے۔ آج ہم پرانے شہر میں کتنے ڈبل بیڈروم مکانات بنا سکے اور کتنے لوگوں کو دے چکے؟ کیا وہ کافی ہوگئے؟ آج بھی حیدرآباد حلقہ میں لاکھوں درخواستیں زیر التواء ہیں۔ میں سمجھتا ہوں کہ سرکاری زمینات بہت زیادہ ہیں جبکہ بہت ساری سرکاری زمینات پر قبضہ ہوچکا ہے۔ آپ ان زمینات کی نشاندہی کریں۔ جہاں جہاں پر ڈبل بیڈروم مکانات بنا سکتے ہیں، آپ بنوائیے۔ جن جن غریب لوگوں کے پاس گھر نہیں ہیں آپ ان کو گھر دیجئے۔ اسی طرح جیسے اوقافی جائیدادوں کے تحفظ کے بارے میں بار بار اس ایوان میں بات کی جارہی ہے تو میں آپ کے ذریعہ ہی ایم صاحب کو یاد دلانا چاہوں گا کہ میں نے ان کے چیمبر میں ان سے ملاقات کرکے چند دستاویزات سروے نمبر کے ساتھ ان کے حوالہ کی ہیں یہ بتاتے ہوئے کہ کہاں کہاں پر کتنے اکڑ اوقافی زمینات پر قبضہ ہوچکا ہے۔ اگر اس پر ایک انکوائری کمیشن بٹھادیں تو معلوم ہوگا کہ کتنی اوقافی زمینات پر قبضہ کرکے پلاٹنگ کی گئی ہے۔ وہ سارا کا سارا معاملہ سامنے آسکتا ہے۔ ایسے ہی اگر آج ہم پرانے شہر کی بات کریں تو بغیر ترقی کے ہم بات نہیں کرسکتے۔ میرے حلقہ میں ایک بھی آڈیٹوریم نہیں دیا گیا۔ پرانے شہر میں پردھان منتری اسٹریٹ وینڈرس اسکیم کے تحت سب کو دس دس ہزار روپئے قرضہ دیا گیا۔ ہم نے 38,000 افراد کی نشاندہی کی، ہم ان میں سے کتنوں کو اس اسکیم سے مستفید کرسکے؟ اسی طرح سڑکوں کی توسیع کا مسئلہ ہے۔ میرے حلقہ میں بیگم بازار سے گوشہ محل پٹرول پمپ وغیرہ علاقوں میں سڑکوں کی توسیع کے کام رکے ہوئے ہیں۔ بیگم بازار ایک تاریخی مقام ہے۔ اس کی ترقی بہت ضروری ہے۔ آج ہمیں سب سے زیادہ ریونیو اسی علاقہ سے آتا ہے لیکن مجھے پتہ نہیں کہ حکومت کیوں اس کی ترقی سے پیچھے ہٹ رہی

ہے۔ ایسے ہی ڈرینج اور نالوں کا معاملہ، دھول پیٹ میں بہت خطرناک ہے۔ میں آخر میں کہوں گا کہ اگر حکومت یہ سوچتی ہے کہ گوشہ محل میں بی جے پی کا ایم ایل اے ہے اور حکومت میرے لوگوں کو بچانے کا تخمینہ دیتی ہے تو میں میرے لوگوں کے لئے اپنے عہدہ کو چھوڑنے کے لئے تیار ہوں۔ اگر حکومت میرے لوگوں کو بچا لیتی ہے اور ایک بڑا پیکیج دے سکتی ہے تو اچھا ہوگا۔ گوشہ محل کے عوام کی بھلائی کے لئے میں سیاست میں داخل ہوا۔ دوسرا مرتبہ ایم ایل اے بننے کے بعد بھی اگر میں اپنے حلقہ کے لوگوں کے لئے کچھ نہ کرسکا تو آنے والے وقت میں میں عوام کو کیا منہ دکھاؤں گا؟ اس لئے میں حکومت سے گزارش کرنا چاہوں گا کہ آپ پارٹی کو نہ دیکھیں۔ ہی ایم صاحب کا بیکار و تلنگانہ کا ایک خواب تھا۔ وہ کب بنے گا؟ یہ اسی وقت بنے گا جب ہم سب حلقوں کو ایک نظر سے دیکھیں۔ ایک حلقہ میں ہم کروڑوں روپئے خرچ کریں اور سیاست کرتے ہوئے دوسرے حلقہ میں ہم پیسہ نہ خرچ کریں تو یہ بیکار و تلنگانہ نہیں بنے گا۔ اس لئے میں آپ کے ذریعہ حکومت سے کہنا چاہتا ہوں کہ پرانے شہر کے تئیں جو چھوٹی سی نظر ہے اس کو ہٹا کر ایک بڑی نظر سے دیکھنے کی ضرورت ہے۔ یہ میں حکومت سے کہنا چاہتا ہوں۔ شکریہ۔

4.30 సా. **MR.SPEAKER :-** Now, reply by Minister for Municipal Administration & Urban Development.

శ్రీ కె. తారక రామారావు (సిరిసిల్ల): – అధ్యక్షా, గౌరవ సభ్యులు అక్బరుద్దీన్ ఓవైసీ గారు, దానం నాగేందర్ గారు, మల్లు భట్టివిక్రమార్క గారు, రాజాసింగ్ గారు చాలా వివరంగా మాట్లాడారు. నేను కేవలం పాత నగరం యొక్క అభివృద్ధి మరియు అక్కడ జరుగుతున్న పనులకు సంబంధించి మాత్రమే పరిమితమవుతాను. మైనారిటీ సంక్షేమానికి సంబంధించి గౌరవ మంత్రివర్యులు కొప్పుల ఈశ్వర్ గారు వారి సమాధానంలో వివరిస్తారు.

ముందుగా తమరికి ధన్యవాదాలు తెలియజేస్తూనే మిత్రులు రాజాసింగ్ గారికి ఇంకా ఇతర మిత్రులు ఎవరైతే ప్రతిపక్ష సభ్యులు మాట్లాడారో వారికొక విషయాన్ని నేను స్పష్టం చేయదల్చుకున్నాను. గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్ గారు పదే పదే చెప్పే మాట ఏమిటంటే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత గడచిన ఏడు సంవత్సరాలుగా ఏ కార్యక్రమాన్ని తీసుకున్నా అది ఏ సంక్షేమ కార్యక్రమమైనా మరే అభివృద్ధి కార్యక్రమమైనా, పేదవారికి దక్కాల్సిన ఏ

ہے۔ ایسے ہی میرے حلقہ میں ایک اسٹیڈیم ہے۔ اگر ہمیں پرانے شہر کے نوجوانوں کو کھیلوں کی جانب راغب کرنا ہے تو ان کو کھیل کود سے جوڑنا ہوگا۔ میں آپ کے ذریعہ کے ٹی آر صاحب سے یہی کہنا چاہتا ہوں کہ آپ ایک بار ایل بی اسٹیڈیم کا دورہ کریں۔ آج وہ اسٹیڈیم ایک کمرشیل کامپلیکس بن چکا ہے، یہ ہمارے منسٹر صاحب دیکھیں اور کچھ فیصلہ لیں تو بہتر ہوگا۔ وہ ایک پورا پارکنگ اور کمرشیل کامپلیکس بن چکا ہے۔ ایک زمانہ میں میں وہاں پر باکسنگ کی ٹریننگ لیتا تھا۔ ہمارے کوچ سوامی صاحب ہزاروں بچوں کو لے کر وہاں پر ٹریننگ سنٹر چلاتے تھے۔ آج ہم وہاں پر جاتے ہیں تو ہمیں تکلیف ہوتی ہے۔ آج حالت یہ ہے کہ ہماری گاڑی بھی پارک کرنے وہاں پر جگہ نہیں ہے۔

میں ہمارے ایکسائز منسٹر صاحب سے کہنا چاہوں گا کہ دھول پیٹ میں 2014ء سے لے کر آج تک، ان سات سالوں سے میں اس اسمبلی میں چیخ رہا ہوں کہ آپ میرے حلقہ اور میرے دھول پیٹ کو بچائیے۔ کیوں میرے دھول پیٹ کے لوگوں کو اتنی چھوٹی نگاہ سے دیکھا جا رہا ہے؟ ایک زمانہ پہلے دھول پیٹ میں گڑ منڈی لگتا تھا۔ اس کاروبار کو بند کروایا گیا۔ ٹھیک ہے۔ ان کی بازآبادکاری کا وعدہ کیا گیا تھا لیکن یہ کام بہت کم ہوا۔ جتنے لوگوں کے لئے ہونا چاہئے تھا اتنے لوگوں کے لئے نہیں ہوا۔ میں آپ کے ذریعہ سے ہمارے ایکسائز منسٹر اور کے ٹی آر صاحب سے گزارش کرنا چاہتا ہوں کہ آج وہاں پر بہت سارے لوگوں کو گھر نہیں ہے۔ ڈبل بیڈروم کے چند مکانات بنائے گئے ہیں۔ اور بھی ہم بنا سکتے ہیں کیونکہ وہاں پر زمین موجود ہے۔ برائے مہربانی جن لوگوں کی بازآبادکاری نہیں ہوئی، ان کی بازآبادکاری کرتے ہوئے ان کے لئے مکانات فراہم کئے جائیں۔ ایسے ہی سٹ ون کے اگر چار پانچ سنٹرس قائم کردئے جائیں تو بہت سارے نوجوان بچے نہ بچے سیکھ کر اپنے پیروں پر کھڑے ہونے کی کوشش کرسکتے ہیں۔ آج محکمہ اکسائز کو کروڑوں کی آمدنی وصول ہوئی ہے، یعنی پچیس ہزار کروڑ روپئے کا انہیں فائدہ ہوا ہے۔ ان پچیس ہزار کروڑ روپئے میں سے اگر دو سو یا تین سو کروڑ روپئے دھول پیٹ کو سامنے رکھ کر وہاں کے غریب لوگ جو گڑ منڈی بناتے تھے، ان کو سامنے رکھ کر اگر ہم بازآبادکاری کا کام کریں گے تو وہ کبھی آپ کو نہیں بھولیں گے۔ آج دھول پیٹ میں گڑ منڈی بند ہوگیا، ایک غلط کام بند ہوا لیکن لوگ دوسرے غلط کاموں کے کرنے پر مجبور ہیں۔ آنے والے وقت میں بہت برا حال ہونے والا ہے۔ میں اسی دھول پیٹ میں رہتا ہوں، جہاں میں کہیں اور بنجارہ ہلز وغیرہ میں رہ سکتا ہوں۔ ان ہی کے درمیان میں کیوں رہتا ہوں؟ کیونکہ مجھے ان میں تبدیلیاں لانی ہیں۔ دھول پیٹ کو ایک ماڈل بنانا ہے۔ کل کوئی یہ نہ کہیں کہ ہم دھول پیٹ نہیں آئیں گے اس لئے کہ وہ گڑ منڈی اور گانجہ کا اڈہ ہے۔ نہیں، ایک زمانہ پہلے دھول پیٹ میں غلط کام ہوتا تھا لیکن آج دھول پیٹ اور وہاں کے عوام میں تبدیلی آگئی ہے۔ میں چاہتا ہوں کہ لوگ دھول پیٹ کو دیکھنے کے لئے آئیں۔ لوگ مجبوری میں کوئی غلط کاروبار کرتے ہیں۔ جان بوجھ کر جیل جانے کے لئے کوئی غلط کاروبار نہیں کرتا۔ آپ کو ان لوگوں کی مجبوری کو سمجھنا ہوگا اور ان کی بازآبادکاری کے لئے کام کرنا ہوگا۔ ایسے ہی آج دھول پیٹ میں دواخانہ کی کمی ہے۔ ایک چھوٹا سا دواخانہ ہے جہاں پر اگر تھوڑا کام کیا جائے تو ایک اچھا دواخانہ دھول پیٹ والوں کو مل سکتا

ఫలమైనా పూర్తి స్థాయిలో రాష్ట్రవ్యాప్తంగా ఆ నియోజకవర్గానికి ప్రతినిధి ఎవరు, వారు ఏ పార్టీకి చెందినవారు అనే వివక్షను పారపాటున కూడా ఎక్కడా చూపెట్టలేదు. దయచేసి వారికి అలాంటి అభిప్రాయాలుంటే మార్చుకోవాలని నేను విజ్ఞప్తి చేస్తున్నాను.

నేనొక చిన్న ఉదాహరణ చెబుతాను. ఇప్పుడు ములుగు శాసనసభ్యురాలు సభలో కూర్చుని ఉన్నారు. ములుగు నియోజకవర్గానికి సంబంధించి 2018 ఎన్నికలకు ముందు గౌరవ ముఖ్యమంత్రి గారు అక్కడ పర్యటించి వారి ఎన్నికల ప్రచార క్రమంలో భాగంగా మా పార్టీ అభ్యర్థిని గెలిపిస్తే ములుగును జిల్లా కేంద్రం చేస్తామని చెప్పారు. కానీ అక్కడి ప్రజలు కాంగ్రెస్ పార్టీ శాసనసభ్యురాలిని గెలిపించారు. అయినా సరే ఎన్నికల తరువాత కేవలం కొద్ది సమయంలోనే ఇచ్చిన మాట ప్రకారం ములుగును జిల్లా కేంద్రం చేసింది గౌరవ కేసీఆర్ గారేనని నేను విజ్ఞప్తి చేస్తున్నాను. ఒక మిషన్ భగీరథ పథకాన్ని తీసుకున్నా, ఒక మిషన్ కాకతీయ పథకాన్ని తీసుకున్నా లేదంటే రాష్ట్రవ్యాప్తంగా రహదారులు తీసుకున్నా సంక్షేమ కార్యక్రమంలో ఆసరా పెన్షన్లు, షాదీ ముబారక్, డబల్ బెడ్‌రూం వంటి ఏ కార్యక్రమం తీసుకున్నా వివక్ష అనే ఆలోచన గానీ వివక్ష అనే కోణం గానీ ఎన్నడూ ఈ ప్రభుత్వం చేయలేదు, భవిష్యత్తులో కూడా చేయదనే మాట నేను స్పష్టం చేస్తూ

راجا سنگھ صاحب سے میں ایک بات کہنا چاہتا ہوں کہ آپ نے کہا کہ اگر میرے حلقہ کے کچھ فائدہ ہو سکتا ہے تو میں اپنا عہدہ چھوڑنے کے لئے تیار ہوں۔ میں کہتا ہوں کہ فائدہ تو ہو رہا ہے۔ میں ایک بات آپ سے صاف کہنا چاہتا ہوں کہ ہم بدلے کی سیاست میں بھروسہ نہیں رکھتے بلکہ بدلاؤ کی سیاست میں بھروسہ کرتے ہیں۔

మార్పు తేవాలని అనుకుంటున్నాం గానీ మిమ్మల్నేదో ఆగమాగం చేసి చేయాలనే ఆలోచన మేం చేయడం లేదు. బదలావ్ అంటే రూపాంతరం చెందాలి, అభివృద్ధి చెందాలి, ముందుకుపోవాలి, వారు చెప్పినట్లుగా బంగారు తెలంగాణ కావాలని కలలు కంటున్నాము.

اگر دوسرے الفاظ میں کہا جائے تو ایسا کہا جا سکتا ہے جیسا کہ مخدوم محی الدین صاحب نے ایک وقت کہا تھا جو آپ نے بھی سنا ہوگا:

حیات لے کے چلو، کائنات لے کے چلو

چلے تو سارے زمانہ کو ساتھ لے کے چلو

ہم اس بات میں بھروسہ رکھتے ہیں۔ ہر کسی کو ساتھ لے کر چلنے میں بھروسہ رکھتے ہیں۔ ہم کسی سے کوئی الگ برتاؤ کرنے میں بھروسہ نہیں رکھتے۔ پہلی بات تو یہ ہے کہ آپ اپنے دل سے اس بات کو نکال دیں۔ دوسری بات میں یہ بھی کہنا چاہتا ہوں کہ آپ وہاں کے ایم ایل ہونے کے ناطے بھی ہمارے منسٹرس سے بھی ملاقات کر کے نمائندگی کیجئے، کوشش کیجئے، مطالبہ کیجئے اور پوچھ لیجئے کہ آپ کو کیسی ترقی چاہئے۔ اگر آپ ہمیشہ ایک ہی چیز میں لگے رہیں گے تو مشکل تو ہوگی۔ آپ یہاں ایوان میں جو گزارش کر رہے ہیں باہر بھی کیجئے۔ آپ کا جو بھی قانونی مطالبہ ہے، ہماری حکومت کی جانب سے آپ کو اس میں کوئی پریشانی نہیں ہوگی۔

అధ్యక్షా, గౌరవ శాసనసభ్యులు అక్బరుద్దీన్ ఓవైసి గారు ఒక మాట అన్నారు. గడచిన 20 సంవత్సరాలుగా నేను ఈ శాసనసభలో ఉన్నాను కానీ మొదటిసారి ఓల్డ్ సిటీ అభివృద్ధి మీద చర్చ జరుగుతున్నందుకు ప్రభుత్వానికి నేను శుభాకాంక్షలు తెలియజేస్తున్నానని అన్నారు. ఇది మా ప్రభుత్వం యొక్క చిత్తశుద్ధికి నిదర్శనం. ఎందుకంటే గడచిన ఏడు సంవత్సరాలలో మా ప్రభుత్వం పని చేసింది కాబట్టే మాకు మాట్లాడటానికి సబ్జెక్టు ఉండడంతోబాటు చేసిన పనుల ఫలితాలు క్షేత్ర స్థాయిలో కనబడుతున్నాయి కాబట్టే ఆ విషయంలో చర్చ పెట్టడానికి మాకు ధైర్యం ఉన్నది, మీ అనుమతితో ఈరోజు సభలో మాట్లాడుతున్నాను. ఒక్క మాటలో చెప్పాలంటే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత గడచిన ఏడు సంవత్సరాలుగా మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఓల్డ్ సిటీ అంటే హైదరాబాదు పార్లమెంటులోని ఏడు నియోజకవర్గాలతోబాటుగా సికింద్రాబాద్ పార్లమెంటులోని నాంపల్లి నియోజకవర్గాన్ని కూడా కలుపుకుంటే ఈరోజు ఓల్డ్ సిటీ ప్రాంతంలో గడచిన ఏడు సంవత్సరాల కాలంలో గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పోరేషన్ నుంచి 8వేలా 899 కోట్ల రూపాయలు ఖర్చు చేశాము. మెట్రో వాటర్ సప్లై అండ్ సీవరేజ్ బోర్డు నుంచి 3వేలా 794 కోట్ల రూపాయలు అంటే కేవలం మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ డిపార్టుమెంటు నుంచే 13వేలా 693కోట్ల 65

లక్షల రూపాయలు ఖర్చు పెట్టాము. ఇంకా ఇతర డిపార్టుమెంట్లను కూడా తీసుకుంటే గౌరవ టూరిజం శాఖ మంత్రివర్యులు ఇక్కడే ఉన్నారు. వారి డిపార్ట్‌మెంటు నుంచి చూస్తే ఓల్డ్ సిటీ మీద 111 కోట్లా 04 లక్షల రూపాయలు, ఎనర్జీ డిపార్ట్‌మెంటు నుంచి 372 కోట్ల రూపాయలు, స్కూల్ ఎడ్యుకేషన్ డిపార్టుమెంటు నుంచి 563 కోట్ల 31 లక్షల రూపాయలు, మెడికల్ అండ్ హెల్త్ డిపార్ట్‌మెంటు నుంచి 60 కోట్ల రూపాయలు, ఆర్ అండ్ బి డిపార్టుమెంటు నుంచి 87 కోట్ల రూపాయలు మొత్తంగా చూస్తే 1వెయ్యి 193 కోట్ల రూపాయలు ఈ అయిదు డిపార్టుమెంట్ల నుంచి ఖర్చు చేయడం జరిగింది. నేను మైనారిటీ వెల్ఫేర్‌కు సంబంధించి చెప్పడం లేదు. గౌరవ మంత్రివర్యులు సమాధానం చెబుతారు. అంటే ఇప్పుడు నేను చెప్పిన లెక్కనే 14వేల 887 కోట్ల 26 లక్షల రూపాయలు. నేను శాసనసభలో ఆన్ రికార్డ్ మాట్లాడుతున్నాను. నేను చెప్పే ప్రతీ లెక్క సాధికారంగా డిపార్ట్‌మెంటు మంత్రిగా, ప్రభుత్వంలో భాగస్వామిగా చెబుతున్నాను తప్ప ఆశామాషీగా కాకి లెక్కలు చెప్పడం లేదు.

మా సోదరుడు భట్టి విక్రమార్క గారు ఇప్పుడు సభలో లేరు. నిజంగా పెళ్లికి చావుకి ఒకటే మంత్రం చదవొద్దు. మంచి పని చేస్తే మంచి పని చేశారని చెప్పాలి, బాగ చెయ్యకపోతే బాగ చెయ్యలేదని చెప్పాలి. కానీ ప్రతీ అంశంలోనూ రంద్రాన్వేషణ, ప్రతీ అంశంలోనూ విమర్శ తప్ప ఇంకొక కోణం ఉండకూడదనుకోవడం కరెక్టు కాదు. కానీ వారు లేవనెత్తారు కాబట్టి నేను చెప్పక తప్పదు. వారు మాట్లాడుతూ మా ప్రభుత్వం కేటాయింపులు చూపెడుతున్నది గానీ బడ్జెట్ రిలీజ్ చేయడం లేదని అన్నారు. వారి విషయం చెప్పాల్సి వస్తే 2004 నుంచి 2014 వరకు కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నది. ఇప్పుడు నేను చెప్పిన ఓల్డ్ సిటీ డెవలప్‌మెంటుకు టీఆర్ఎస్ ప్రభుత్వం 14వేలా 887 కోట్ల రూపాయలు ఖర్చు పెడితే ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం 2004 నుంచి 2014 వరకు మొత్తం ఖర్చు పెట్టింది 3వేలా 934 కోట్ల రూపాయలు. అంటే వారు ఖర్చు పెట్టిన దాంతో పోలిస్తే దాదాపు నాలుగు రెట్లు ఎక్కువ టీఆర్ఎస్ ప్రభుత్వం ఖర్చు పెట్టిందనే మాట వారికి గుర్తు చేస్తున్నాను. నేను విడుదల చేసిన డబ్బుల గురించి మాత్రమే చెబుతున్నాను తప్ప కేటాయింపుల గురించి చెప్పడం లేదు. ఈ వివరాలన్నింటిని మిత్రులు భట్టి గారికి పంపిస్తాను, వారు వెరిఫై చేసుకోవాలని కోరుతున్నాను.

ఓల్డ్ సిటీ డెవలప్‌మెంటులో ఎన్నో రకాల కార్యక్రమాలను చేస్తున్నాము. గౌరవ సభ్యులు అక్బరుద్దీన్ ఓవైసీ గారు మాట్లాడుతూ ఒక మాట అన్నారు.

حقیقی اور اصلی حیدرآباد ہمارا پرانا شہر ہے۔ یہ سچ بھی ہے کیونکہ یہ حقیقت ہے۔

ఈ నగరానికి ముగ్గు పోసిందే చార్మినార్ దగ్గర అని తెలియజేస్తున్నాను. కానీ భౌగోళికంగా నగరం పెరుగుతూ, పెరుగుతూ ఈరోజు 675 స్క్వేర్ కిలోమీటర్లకు పెరిగిపోయింది. అందులో మనం ఓల్డ్ సిటీగా ఏదైతే చెప్పుకుంటున్నామో ఆ ఏరియా చూస్తే ఈరోజు 102 స్క్వేర్ కిలోమీటర్లకు పరిమితమైంది. అంటే 15.21 శాతం హైదరాబాదులో ప్రస్తుతం ఓల్డ్ సిటీగా ఉన్నది. ఇక్కడ ఎన్నో రకాల కట్టడాలు ఒరిజినల్ హైదరాబాదు హకీకీ హైదరాబాదు అని దేనినైతే అంటున్నామో దానికి చిహ్నంగా చెప్పుకునే అద్భుతమైన హైదరాబాదు అనగానే గుర్తుకొచ్చే చార్మినార్, మక్కామజీద్, హైకోర్టు, సాలార్‌జంగ్ మ్యూజియం వంటివన్నీ అదే ప్రాంతంలో ఉన్నాయి. గౌరవ ముఖ్యమంత్రి గారి ఆలోచన ఏమిటంటే మొన్న హరితహారం గురించి చర్చ జరిగిన సందర్భంలో కూడా వారు చెప్పిన విధంగా

